పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 34 | సోమవారం 4-5-2026 | పేజీలు 12 | వెల 5/-

# బకాయిలపై ఏం చేద్దాం?

## విద్యుత్తు శాఖకు రూ.55 వేల కోట్ల బకాయిలు

**హైదరాబాద్, మే 3**

రాష్ట్రంలో విద్యుత్ శాఖకు వివిధ ప్రభుత్వ సంస్థల నుంచి పెద్దమొత్తంలో బకాయిలు ఉన్న విషయాన్ని సర్కారు తీవ్రంగా పరిగణిస్తోంది. ఇరిగేషన్ శాఖ నుంచి పలు ఎత్తిపోతల పథకాలకు సంబంధించి రూ.26 వేల కోట్లు, మిషన్ భగీరథ రూ.5వేల కోట్లు, పంచాయతీరాజ్, మునిసిపాలిటీలు కలిపి రూ.6 వేల కోట్లతోపాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు కలిపి మొత్తం సుమారు రూ.55 వేల కోట్లకు పైగా విద్యుత్ శాఖకు చెల్లించాల్సి ఉంది. ఇటీవల నిర్వహించిన పలు సమీక్షల్లో అధికారులు ఈ బకాయిల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. మరోవైపు విద్యుత్ శాఖ కూడా సింగరేణి సంస్థకు రూ.వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీంతో ఏవైనా అవసరాల నిమిత్తం ప్రభుత్వం రుణాల కోసం బ్యాంకులు, ఇతర సంస్థల వద్దకు వెళ్లినప్పుడు.. ఈ బకాయిల అంశం తెరపైకి వస్తోంది. రుణాలను తిరిగి చెల్లించేందుకు ఉన్న అవకాశాలు, ప్రస్తుతం శాఖ పరిస్థితిని పరిశీలించి ఆయా బ్యాంకులు, సంస్థలు రుణాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నాయన్న విషయాన్ని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఈ నేపథ్యంలో సోమవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న మంత్రివర్గ సమావేశంలో బకాయిల అంశంపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఏయే సంస్థలు ఎంత మేర బకాయిలు ఉన్నాయి, చెల్లింపులకు ఉన్న అవకాశాలేంటన్న దానిపై చర్చించి, వాయిదాల పద్ధతిలో విద్యుత్ శాఖకు చెల్లించేలా నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. దీంతోపాటు పలు కీలక అంశాలపై క్యాబినెట్ భేటీలో చర్చించనున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ మినహా మిగిలిన తొమ్మిది ఉమ్మడి జిల్లాల పరిధిలో జిల్లాకు రెండు చొప్పున సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. అంతర్జాతీయంగా నెలకొంటున్న యుద్ధ వాతావరణం, రోజురోజుకూ పెరుగుతున్న గ్యాస్ ధరల నేపథ్యంలో సర్కారు ఈ దిశగా ఆలోచిస్తోంది. ప్రతి జిల్లాలోని ఒక నియోజకవర్గంలో ఒక గ్రామాన్ని పైలట్‌గా ఎంపిక చేసి, పూర్తి సోలార్ పవర్‌ను సరఫరా చేయాలని భావిస్తోంది. అంతేకాకుండా ఆ గ్రామాల్లో గ్యాస్ స్టవ్‌లు వాడకుండా పూర్తి సోలార్ స్టవ్‌లను అందించేందుకు ఉన్న అవకాశాలనూ పరిశీలిస్తోంది. ఈ విషయంపైనా మంత్రివర్గంలో చర్చించి ఒక నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. ఇక రాష్ట్ర ఖజానాకు వనరుల సమీకరణపై దృష్టి సారించిన ప్రభుత్వం.. అందుకు ఉన్న అవకాశాలను గుర్తిస్తోంది. ఇప్పటికే పలు సంస్థల పరిధిలోని ఆస్తులను వేలం వేస్తూ ఆదాయం రాబడుతోంది. తాజాగా వనరుల సమీకరణ కోసం ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ.. ఇటీవల వరుసగా వివిధ ప్రభుత్వ శాఖలతో భేటీ అవుతోంది. ఆ భేటీల్లో వనరుల సమీకరణకు ఉన్న మార్గాలను గుర్తించి ఒక నివేదికను రూపొందించినట్టు తెలిసింది. ఆ నివేదిక ను క్యాబినెట్ ముందుంచి దానిపై చర్చించనున్నారు. అనంతరం వనరుల సమీకరణకు తీసుకోవాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకోనున్నారు. ఆర్టీసీ కార్మికులతో చర్చల సందర్భంగా ఆ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్ పట్ల ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేసింది. ఆ కారణంగానే కార్మికులు సమ్మెను విరమించినట్టు ప్రకటించారు. ఈ క్రమంలోనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంపై క్యాబినెట్‌లో చర్చించనున్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 5న ఆందోళన చేపడతామని ఉద్యోగ సంఘాల జేఏసీ ఇచ్చిన ప్రకటన నేపథ్యంలో ప్రభుత్వం వారితోనూ సమావేశమై చర్చలు జరిపింది. వారి సమస్యల్లో కీలకమైన ఆర్థిక అంశాలను పరిష్కరిస్తామని చెప్పింది. ఇందులో భాగంగా రానున్న వంద రోజుల్లో రూ.6వేల కోట్లను చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఈ



దృష్ట్యా అందుకు ఉన్న అవకాశాలపైనా చర్చించి, చెల్లింపులపై ప్రకటన చేయనున్నట్లు సమాచారం. పీఆర్సీ, డీఏల వ్యవహారంపైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిసింది. తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించి, ఎల్లంపల్లికి నీటిని తరలించే మార్గాలపై క్యాబినెట్‌లో లోతుగా చర్చించనున్నారు. దీంతోపాటు కొత్త రేషన్‌కార్డులు, ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపైనా చర్చించనున్నారు. ఉద్యమకారుల సంక్షేమ సంఘం విధివిధానాల ఖరారుపై చర్చించనున్నారు.

# కళ్లల్లో విషం నింపుకొన్న ప్రతిపక్షాలు

**అభివృద్ధిని చూడలేక సర్కారుపై తప్పుడు ప్రచారం**

**రైతులకు బీఆర్ఎస్ సంకెళ్లు వేస్తే.. మేం రాజుల్ని చేశాం**

**5,6,7 తేదీల్లో వరంగల్‌లో రాయితీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ**

**రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్, మే 3**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాలను చూడలేక.. ప్రతిపక్షాలు కళ్లల్లో విషం నింపుకొని తమపై అసత్య ప్రచారం చేస్తున్నాయని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మద్దతు ధర లు కోరిన రైతులకు ఖమ్మంలో బేడీలు వేసి అవమానించిన చరిత్ర బీఆర్ఎ?సది అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక రైతును రాజును చేశామన్నారు. కాగా ఈనెల 5, 6, 7 తేదీల్లో వరంగల్‌లో నిర్వహించే రైతు వారోత్సవాల్లో రైతులకు సబ్సిడీపై ఆధునిక వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆదివారం ఖమ్మం జిల్లా కూసుమంచి ఉన్నతపాఠశాల ప్రాంగణంలో, అలాగే తిరుమలాయపాలెం మండలం బచ్చోడులో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్తో కలిసి మంత్రి ప్రజాదర్బార్‌లలో పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో పొంగులేటి మాట్లాడుతూ.. రైతు డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధీ చెప్పినట్లుగా రూ.2 లక్షల రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. రైతు సంక్షేమంలో కేసీఆర్ ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, తాము చేతల్లో చూపిస్తున్నామన్నారు. వడ్లు, మొక్కజొన్న పంటలను మద్దతు ధరలకు కొనుగోలు చేయడం, సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందించడం, వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం.. రైతు పక్షపాత చర్యలకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతు కమిషన్ ఏర్పాటుచేయడం గొప్ప నిర్ణయమని మంత్రి అన్నారు. కాగా ప్రజాదర్బార్‌లో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని మంత్రి తెలిపారు. ఈ నెలాఖరుకు లేదా వచ్చేనెల రెండో విడతలో అర్హులందరికీ మంజూరు చేస్తామన్నారు. కాగా బచ్చోడులో ప్రజాదర్బార్ నిర్వహిస్తుండగా ఒక్కసారిగా వర్షం కురవడంతో సభా ప్రాంగణమంతా తడిసిపోయింది. దీంతో పొం గులేటి సుమారు గంట సేపు పాఠశాల గదినే వేదికగా చేసుకున్నారు. కరెంట్ పోవడంతో.. టార్చ్‌లైటు వెలుగులో ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరించారు.

# ఈసారి సులువుగా నీట్..!

**జీవశాస్త్రంలో అత్యధిక మార్కులు వచ్చే అవకాశం..**

**రసాయన శాస్త్రంలో ఐదారు ప్రశ్నలే కఠినం**

**మధ్యస్తంగా భౌతిక శాస్త్రం ప్రశ్నలు**

**రాష్ట్రంలో ప్రశాంతంగా ముగిసిన పరీక్ష**



**హైదరాబాద్, మే 3**

దేశంలోని వైద్యకళాశాల్లో ఎంబీబీఎస్, డెంటిస్ట్రీ తదితర కోర్సుల్లో చేరేందుకు ఉద్దేశించిన ప్రవేశ పరీక్ష నీట్ యూజీ-2026 ప్రశ్నపత్రం మోడరేట్‌గా ఉందనే అభిప్రాయం వ్యక్తమైంది. సాపేక్షంగా బయాలజీ సులువుగా ఉంది. చాలావరకు ప్రశ్నలు ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల నుంచి అడిగారు. ఎక్కువ ప్రశ్నలు స్టేట్‌మెంట్ ఆధారంగా ఇవ్వడంతో బయాలజీలో సమాధానాలు గుర్తించేందుకు గంటసేపు పట్టింది. రసాయన శాస్త్రంలో అడిగిన ప్రశ్నల నిడివి ఎక్కువ కాగా వాటి స్థాయి ప్రామాణికంగా ఉంది. ఆర్గానిక్, ఇనార్గానిక్, ఫిజికల్ కెమిస్ట్రీల మధ్య సమతుల్యత పాటించారు. ఫిజిక్స్ మోడరేట్ నుంచి కష్టంగా ఉంది. స్టేట్‌మెంట్‌లు, డయాగ్రమ్‌ల ఆధారంగా ప్రశ్నలు ఉన్నాయి. కాలిక్యులేషన్స్ ఎక్కువ. కాగా, రాష్ట్రంలో నీట్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. తెలంగాణ నుంచి మొత్తం 73,024 మంది రిజిస్టర్ చేసుకోగా.. 71,304మంది (97.64శాతం) పరీక్షకు హాజరయ్యారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,720 మంది గైర్హాజరయ్యారు. నిమిషం ఆలస్యం నిబంధనను అమలు చేయడంతో పలువురు విద్యార్థులు పరీక్ష రాయలేకపోయారు. కన్నీరు పెట్టుకుంటూ నిరాశగా వెనుదిరిగారు. కాగా, విద్యార్థుల అంచనాలను తలకిందులు చేస్తూ ప్రశ్నపత్రం ఈసారి చాలా సులువుగా ఇచ్చారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్‌లోని ప్రశ్నలనే ఎక్కువగా ఇచ్చారని చెబుతున్నారు. గతేడాది భౌతిక శాస్త్రం ప్రశ్నలు విద్యార్థులను బెంబేలెత్తించాయి. 12-15 ప్రశ్నలకు జవాబులు ఇవ్వడమే విద్యార్థులకు కష్టమైంది.

# 9 మంది సజీవ దహనం !

## ఢిల్లీలో ఏసీ అవుట్‌డోర్ యూనిట్ పేలి నివాస భవనంలో మంటలు

న్యూఢిల్లీ, మే 3 : దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆదివారం తెల్లవారుజామున ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ఓ నివాస భవనంలో రేగిన మంటల్లో చిక్కుకొని.. ఏడాదిన్నర చిన్నారి సహా తొమ్మిది మంది సజీవ దహనం అయ్యారు. మరో 20 మందిని అగ్నిమాపక సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రక్షించాయి. వీరిలో పలువురు స్వల్ప గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. న్యూఢిల్లీలోని వివేక్ విహార్ ప్రాంతంలో ఉన్న ఓ నాలుగంతస్తుల నివాస భవనంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. భవనం రెండో అంతస్తులోని ఏసీ అవుట్ డోర్ యూనిట్‌లో జరిగిన పేలుడే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా తేల్చారు. ఈ పేలుడు వల్ల షార్ట్ సర్క్యూట్ జరగ్గా.. భవనంలోని కొన్ని ఇళ్ల ప్రధాన ద్వారాలకు అమర్చి ఉన్న స్మార్ట్‌లాక్‌లు జామ్ అయ్యాయి. దీంతో తలుపులు తెరుచుకోక ఇళ్లల్లో చిక్కుకొని పలువురు అగ్నికి ఆహుతి అయ్యారు. ఈ భయానక ఘటనకు సంబంధించి స్థానికులు, అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వివేక్ విహార్ ప్రాంతంలోని ఓ నాలుగంతస్తుల భవనంలో ఒక్కో అంతస్తులో రెండేసి ఇళ్లు ఉండగా.. ఎనిమిది కుటుంబాలు నివాసముంటున్నాయి. భవనం అంతటికి ఒక లిఫ్ట్, ఒకేఒక్క మెట్ల మార్గంఉంది.

అయితే, ఆదివారం తెల్లవారుజామున 3:40 గంటల సమయంలో రెండో అంతస్తులోని ఓ ఏసీ అవుట్ డోర్ యూనిట్ నుంచి మంటలు రావడాన్ని ఓ డెలివరీ బాయ్ గుర్తించాడు. ఆ యూనిట్‌లో తొలుత పేలుడు సంభవించి షార్ట్ సర్క్యూట్ జరిగి భవనమంతా మంటలు వ్యాపించాయి. భవనంలోని ఇళ్లలో చెక్కతో చేసిన అలంకరణ సామగ్రి వల్ల మంటలు మరింత చెలరేగాయి. భవనమంతా పొగ కమ్మేయగా.. అగ్నికీలలు ఎగసిపడ్డాయి. లోపల ఇరుక్కున్న వారు సాయం కోసం ఆర్తనాదాలు పెట్టినా ఫలితం లేకపోయింది. అగ్నిప్రమాదంపై ఉదయం నాలుగు గంటల సమయంలో సమాచా రం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది




హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. 10 అగ్నిమాపక యంత్రాల సాయంతో ఐదు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. భవనంలోని ఇంటి బాల్కనీలకు ఏర్పాటు చేసుకున్న ఇనుప గ్రిల్స్, పక్షులు ఇళ్లలోకి రాకుండా ఏర్పాటు చేసుకున్న వలలు సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగించాయి. మంటలు అదుపులోకి వచ్చిన తర్వాత మొదటి అంతస్తులో ఒకటి, రెండో అంతస్తులో ఐదు, మెట్ల మార్గంలో మూడు మృతదేహాలను సహాయక బృందాలు గుర్తించాయి. షార్ట్ సర్క్యూట్ వల్ల రెండో అంతస్తులోని ఓ ఇంటికి ఉన్న స్మార్ట్ లాక్ జామ్ అయ్యింది. దీంతో ఆ ఇంట్లోని అరవింద్ జైన్(60), ఆయన భార్య అనిత జైన్ (58), వారి కుమారుడు నిషాంత్ జైన్(35) నిషాంత్ భార్య ఆంచల్ జైన్(33), అరవింద్ జైన్ మనమడు ఆకాశ్ జైన్ (ఏడాదిన్నర) అనే చిన్నారి లోపలి ఇరుక్కుపోయి మంటల్లో కాలిపోయారు. అలాగే, మొదటి అంతస్తులో శిఖా జైన్(45) అనే మహిళ మరణించగా ఆమె భర్త నవీన్ జైన్ (48) గాయాలతో బయటపడ్డారు. స్మార్ట్ లాక్ జామ్ అవ్వడం వల్లే వీరు కూడా ఇంట్లో నుంచి బయటకు రాలేకపోయినట్టు చెబుతున్నారు. ఇక, మూడో అంతస్తులోని మెట్ల మార్గంలో నితిన్ జైన్(50), షైలీ జైన్(48), కుమారుడు సామ్యక్ జైన్(25) సజీవ దహనమయ్యారు. మేడ మీదకు వెళ్లే గేటుకు తాళం వేసి ఉండగా.. పైకి వెళ్లలేకపోయిన వీరు పొగ వల్ల స్పృహ కోల్పోయారు. ఆపై, మంటల్లో దహనమయ్యారు. కాగా, ఈ ప్రమాదంపై లెఫ్టినెంట్ గవర్నర్ తరన్‌జీత్ సింగ్ సంధూ, సీఎం రేఖా గుప్తా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఫోరెన్సిక్‌తో నేరాలకు బ్రేక్!

## అమరావతిలో అంతర్జాతీయ స్థాయి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ రెడీ

**అమరావతి**



నేర పరిశోధనలో ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)లు కీలక పాత్ర పోషిస్తాయి. నేరం జరిగిన ప్రదేశం నుంచి చిన్న ఆధారాలను సైతం శాస్త్రీయంగా విశ్లేషించి నిందితులను త్వరగా గుర్తించేందుకు, కోర్టుల్లో నేరం నిరూపించేందుకు సహాయపడతాయి. ప్రత్యక్ష సాక్షులు లేని కేసుల్లో.. ఈ ఫోరెన్సిక్ నివేదికలే నిజమైన నేరస్థుడిని పట్టుకోవడానికి ఉపయోగపడతాయి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన అధునాతన ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్.. రాష్ట్ర రాజధాని అమరావతిలో సిద్ధమైంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిధులతో తుళ్లూరులోని ఎన్-14, ఈ-5 జంక్షన్‌లో ఐదెకరాల స్థలంలో అంతర్జాతీయ స్థాయిలో నిర్మించిన ఐదు భవనాల సముదాయం పూర్తయింది. ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి చంద్రబాబు దీన్ని ప్రారంభించనున్నారు. ఎఫ్ఎస్ఎల్ ఇచ్చే కచ్చితమైన నివేదికలు నేరస్తులకు శిక్ష పడేలా చేస్తాయని సంబంధిత అధికారులు చెబుతున్నారు. సీఆర్‌డీఏ భవనం తర్వాత రాజధానిలో ప్రారంభంకానున్న భవన సముదాయం ఇదేనని తెలిపారు. దేశంలోని ఎనిమిది అత్యాధునిక ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ల్లో ఇదొకటని పేర్కొన్నారు. త్వరితగతిన విచారణ...: ఒకప్పుడు నేరాలు జరిగితే.. ఘటనా స్థలంలో నిపుణులు సేకరించే వేలి ముద్రలు, తల వెంట్రుకలు, రక్తం.. వంటివి కేసు పరిష్కారంలో కీలక పాత్ర పోషించేవి. వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి తే ఆరు నెలలకో, ఏడాదికో నివేదిక వచ్చేది. ఈ ప్రక్రియలో జాప్యం వల్ల కేసులు ఎక్కువగా నిలబడేవి కావు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా నేరస్థులు కూడా పాత పద్ధతులు, దర్యాప్తు విధానాలను పసిగట్టి జాగ్రత్త పడుతున్నారు. ఆనవాళ్లు దొరక్కుండా నేరాలు చేసి తప్పించుకొంటున్నారు. అటువంటి వారి ఆట కట్టించేందుకు దర్యా ప్తు సంస్థలు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పాటిస్తున్నాయి. దీనికోసం కోట్లాది రూపాయల విలువైన సైబర్ ఫోరెన్సిక్, డిజిటల్ ఫోరెన్సిక్, కెమి స్ట్రీ, బయాలజీ వంటి ల్యాబ్‌లు ఏర్పాటు చేసుకుని నేరగాళ్లను కచ్చితంగా గుర్తిస్తున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ఫోరెన్సిక్ విభాగాన్ని బలోపేతం చేస్తున్న పోలీసుశాఖ అమరావతిలో అంతర్జాతీయ స్థాయి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నిర్మాణాన్ని పూర్తి చేసింది. మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రాంతీయ ల్యాబ్‌లు నెలకొకటి చొప్పున ప్రారంభిస్తూ దర్యాప్తు వ్యస్థను బలోపేతం చేసుకుంటోంది.

# 6న రైతు సంగ్రామ సభను జయప్రద్రం చేయండి

**ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వై ఫల్యాన్ని ఎండగట్టండి**

**బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు**

**ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో కేటీఆర్, హరీశ్‌రావుతో భేటీ**

**గజ్వేల్/మర్కుక్, మే 3**



వరంగల్ పట్టణంలో ఈనెల 6న నిర్వహించనున్న రైతు సంగ్రామ సభను జయప్రదం చేసి.. కాంగ్రెస్ సర్కారు రైతు వ్యతిరేక విధానాలను ఎండగ ట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతు సంగ్రామ సభకు సంబంధించిన ఏర్పాట్లు, జన సమీకరణ, ఇతరత్రా అంశాల పై కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. ధాన్యం కొనుగోళ్లలో సర్కారు నిర్లక్ష్యం, కాంగ్రెస్ వరంగల్ రైతు డిక్లరేషన్‌పై నిలదీయాలని సూచించినట్లు సమాచారం. 'రైతుల పంటలను కొనుగోలు చేయడంలో సర్కారు విఫలమవ్వడం, యాసంగి రైతు భరోసా ఇప్పటికీ పూర్తిగా అందించకపోవడం, రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకపోవడం, యూరియా యాప్‌తో రైతులు పడుతున్న ఇబ్బందులు, యాసంగి పంటలు చివరిదశలో ఉన్న నేపథ్యంలో కరెంట్ కోతలపై సర్కారును సభావేదిక సాక్షిగా నిలదీయాలి. అలాగే మోటార్లకు మీటర్లు పెట్టే అంశంపై ప్రభుత్వ వైఖరిని రైతు సభలో ఎండగట్టాలి' అని నిర్ణయించినట్లు తెలిసింది. ధాన్యం కొనుగోళ్ల విషయంలో సర్కారు నిర్లక్ష్యంపై కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేపట్టే అంశాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. కాగా.. ఈ సభకు కేసీఆర్ వె ళ్లడం లేదని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో కేటీఆర్ హాజరవుతారని తెలిసింది.

# కలికాలం ఆస్తి వివాదం

**ఆస్తిపై ఉన్న మమకారం...! చనిపోయిన వారిపై జాలి లేకపోవడం శోచనీయం**

**మృతురాలిని ఇంట్లోనే పూడ్చిపెడతామంటున్న కుటుంబీకులు**

**సభ్య సమాజం తలదించుకునే అమానుష ఘటన**



**జగిత్యాల మీడియా టుడే మే 3**

జగిత్యాల పట్టణంలో ని వంజరి వాడలో అమానుష మైన ఘటన చోటుచేసుకుంది.. మాధురి అనే వివాహిత మహిళ మృతి చెందింది.. అయితే ఆమెకు ఒక కుమారుడు ఉన్నాడు.. ఆ బాలునికి ఎలాంటి ఆస్తి ఇవ్వను అని తన కూతుర్లకు ఆస్తి ఇస్తా అని మాదిరి అత్త తేల్చి చెప్పడంతో వివాదం మొదలైంది.. మృతురాలి కుమారునికి ఆస్తి ఇవ్వని పక్షంలో మాధురి మృతదేహాన్ని ఇంట్లోనే పూర్తి పెడతామని కుల సభ్యులు నిర్ణయానికి వచ్చారు.. .. వివరాల్లోకి వెళితే ఆ కుటుంబంలో మొదటి నుండి కలహాల కాపురం .. ఈ క్రమంలోగత మూడు సంవత్సరాల క్రితం బాలుని యొక్క తండ్రి రాజు మరణించగా ఈరోజు ఆ బాలుని తల్లి అయినా మాధురి అనారోగ్యం పాలై మృతి చెందింది.. ఇదిలా ఉండగా తల్లిదండ్రిని కోల్పోయి అనాధ అయిన ఆ బాలునికి ఆస్తి ఇవ్వాలని కుల సంఘ సభ్యులు బాలుని నానమ్మ ను ఒప్పించే ప్రయత్నం చేయగా అందుకు ఆమె ససేమిరా అంటుంది.. ఆస్తిలో చిల్లిగవ్వ కూడా బాలునికి ఇచ్చేది లేదంటూ ఆడ బిడ్డలకు ఇస్తానని తెల్చి చెప్పింది.. దీంతో కుల సంఘ సభ్యులంతా ఏకమై బాబుకు న్యాయం చేయాలని లేనియెడల బాలుని తల్లి మృతదేహం ఇంట్లోనే పూడ్చి పెడతామని భీష్మించు కూర్చున్నారు.. అందుకు సంబంధించి ఇంట్లో గొయ్యి కూడా తవ్వారు.. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పి కార్యక్రమాన్ని కొనసాగించారు..

## ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం వేళ ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఘన ప్రతిధ్వని

**ప్రజల హక్కులకు కంచుకోటగా... నిజానికి నాంది పలికే వేదికగా.**

**- చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైన ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా**

**మీడియా ఐక్యతకు చిరస్మరణీయ దృశ్యం -- మిత్రులకు ఘన సన్మానం**

**డైరీలు, మెమెంటోలతో గౌరవ వర్షం -- జర్నలిజం విలువలకు మరింత వెలుగు**



**ఉప్పల్, మే 3 (మీడియా టుడే ప్రతినిధి):**

ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని చిలకనగర్‌లో ఉన్న నోవా ఫంక్షన్ హాల్ వేదికగా ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజు ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో మీడియా ప్రతినిధులకు ఘన సన్మానం నిర్వహించారు. ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం, ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మార్గదర్శకత్వంలో విశేషంగా జరిగింది. తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, చిలకనగర్ డివిజన్ స్థానికులు నేర్ధం భాస్కర్ గౌడ్ మరియు జెల్లి మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మీడియా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పత్రిక స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి ప్రాణాధారం అని, నిజాయితీతో పనిచేసే జర్నలిస్టులు సమాజానికి దిశానిర్దేశం చేస్తారని స్పష్టం చేశారు. మీడియా అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ మాట్లాడుతూ మీడియా సమాజానికి అద్దంలా నిలుస్తుందని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులకు డైరీలు, మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమం మొత్తం మీడియా ఐక్యతను ప్రతిబింబిస్తూ, భవిష్యత్తులో మరింత బలంగా ముందుకు సాగే సంకేతాలను ఇచ్చింది.

## దొంగతనాలు అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు

**సీఐ చరమందరాజ సరికొత్త ప్రయోగం - పొలాలకు సోలార్ నిఘా**

**- పంట పొలాల్లో సోలార్ నిఘా - దొంగతనాలకు ఇకపై సైరన్ దెబ్బ**



**మీడియా టుడే గరిడేపల్లి మే3:**

పంట పొలాల్లో దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు హుజూర్నగర్ సీఐ చరమందరాజు తెలిపారు. ఆదివారం మండలంలోని అప్పన్నపేట గ్రామంలో కీతవారిగూడెం శివారులో ఉన్న బృందావన్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఇటీవల కీతవారిగూడెం అప్పన్నపేట గ్రామంలో శివారులో పంట పొలాల్లో రైతులకు సంబంధించిన మోటర్లు, కేబుల్ వైర్లు దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టే భాగంలో ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాత్రి వేళ పంట పొలాల్లో యంత్ర పరికరాలు, మోటార్లు, స్టార్టర్ల దొంగతనాలతో బెంబేలెత్తిపోతున్న అన్నదాతలకు సాంకేతికత అండగా నిలిచింది. వరుస దొంగతనాలను అరికట్టేందుకు నేతృత్వంలో పోలీసులు సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. వ్యవసాయ క్షేత్రాల్లో సొంత ఖర్చులతో ప్రత్యేక సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి రైతులకు భరోసా కల్పించారు. వ్యవసాయ క్షేత్రాల్లో ఈ వ్యవస్థ పనితీరును సీఐ స్వయంగా రైతులకు వివరించారు. దొంగతనాల భయంతో రాత్రంతా పొలాల వద్దే జాగారం చేయాల్సిన అవసరం ఇకపై ఉండదని ఆయన పేర్కొన్నారు. పోలీసుల చొరవతో ఏర్పాటు చేసిన ఈ సాంకేతిక నిఘాపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇతర ప్రాంతాల్లోని రైతులు కూడా తమ పొలాల్లో ఇలాంటి వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆస్తి నష్టాన్ని నివారించుకోవచ్చని ఈ సీసీ కెమెరాలు సోలార్ ద్వారా పనిచేసే విధంగా ఏర్పాటు చేసినట్లు సీఐ రైతులకు వివరించారు. వ్యవసాయానికి సంబంధించిన మోటర్లు, కేబుల్ వైర్, ట్రాక్టర్ వీల్స్, ట్రాక్టర్ కు సంబంధించిన గొర్రు, కల్టివేటర్లు లాంటి వస్తువులకు భద్రత కల్పించేందుకుగాను ఈ సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని ఆయన వివరించారు. స్థానికుల సహకారంతో దొంగతనాలను అరికట్టేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్,, పోలీస్ సిబ్బంది, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మే 4,నుండి ప్రతి సోమవారం అలంపూర్ చౌరస్తాలో

## ఆర్డీఓ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 3)**

జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ చౌరస్తా వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో ప్రతి సోమవారం ఆర్డీఓ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి ఉంటుందని,అన్ని శాఖలకు చెందిన డివిజన్ స్థాయి అధికారు లందరూ అందుబాటులో ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమం సజావుగా నిర్వహణ కోసం అలంపూర్ డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్ రెడ్డి ఉండవెల్లి డిప్యూటీ తహసీల్దార్ జి. వెంకట రమణలను పర్యవేక్షణ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. ప్రజల ఫిర్యాదులను సిజిజి ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి,అంగీకార పత్రం ఇవ్వడం సంబంధిత శాఖలకు పంపించే ప్రక్రియను వీరు పర్య వేక్షిస్తారని తెలిపారు సంబంధిత డిప్యూటీ తహసీల్దార్లు తమ మండలాల నుంచి కంప్యూటర్ ఆపరేటర్లను నియమించి వివరాలు వెంటనే తెలియజేయాలని సూచించారు. అలంపూర్, ఉండవెల్లి తహసీల్దార్లు కార్యక్రమం కోసం కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇంటర్నెట్, స్టేషనరీతో పాటు ప్రజలకు నీడ, కూర్చునే సౌకర్యం తాగునీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ విభాగాలకు చెందిన డివిజన్ స్థాయి అధికారులను తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరు చేయాలని,వారు ప్రజల ఫిర్యాదులను స్వీకరించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై చర్యల నివేదికలు, మధ్యంతర సమాధానాలు తుది నివేదికలను గరిష్టంగా 30 రోజుల లోపు పోర్టల్‌లో నమోదు చేయడం తప్పనిసరి అని ఆదేశించారు.

## నీట్ పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత

**- గద్వాల్‌లో ఎస్పీ టి. శ్రీనివాసరావు ప్రత్యక్ష పరిశీలన**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 3)**

నీట్ పరీక్షల సందర్భంగా గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని అక్కడి భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీసు భద్రతను కల్పించినట్లు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్.ఎస్. (దీచీూ) సెక్షన్ 163 అమలులో ఉంటుందన్నారు. పరీక్షా సామాగ్రి ప్రశ్నాపత్రాల తరలింపులో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు ముందస్తుగా ప్రత్యేక ట్రాఫిక్ చర్యలు తీసుకుని అదనపు సిబ్బందిని నియమించినట్లు చెప్పారు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పోలీసులు అన్ని చర్యలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అదనపు ఎస్పీ కె. శంకర్ గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య ఇతర పోలీస్ అధికారులు పరీక్ష నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

## కట్టవారిగూడెంలో మేడే ఉత్సవాలు



**మీడియా టుడే గరిడేపల్లి మే3:**

గరిడేపల్లి మండల పరిధిలోని కట్ట వారి గూడెం గ్రామంలో మేడే ఉత్సవాలు ఘనంగా చేయడం జరిగింది. అందులో భాగంగా మండల కార్యదర్శి యాకోబు మరియు గ్రామ కార్యదర్శి గూడూరు లక్ష్మయ్య మండల పార్టీ సభ్యులు రాయిరాల శ్రీనివాసు మీసాల మట్టయ్య కట్టవారిగూడెం గ్రామం మాజీ కార్యదర్శి మీసాల సైదులు వార్డ్ మెంబర్ మీసాల నాగమ్మ మాజీ సర్పంచ్ రాయినిగూడెం దోసపాటి భిక్షం, దోసపాటి సుధాకర్ మహిళా సంఘం కార్యదర్శి కీత ధనలక్ష్మి కట్ట వారి గూడెం గ్రామ కమిటీ సభ్యులు మీసాల శ్రీను,పెద్దమట్టయ్య మీసాల మైసయ్య,సంపంగి రామయ్య ,మీసాల శ్రీను ముఖ్య కార్యకర్తలు,ప్రత్యేక ఆహ్వానితులు రిటైర్డ్ ఎస్సై రాయిరాల సుందరయ్య పార్టీ సభ్యుడు జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది కట్ట వారి గూడ గ్రామ సర్పంచ్ కీత వెంకటేశ్వర్లు గ్రామ అధ్యక్షుడు కీత వెంకటేశ్వర్లు ఊటుకూరి నాగరాజు వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వెల్కమ్ వరల్డ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**మిర్యాలగూడ, మే 3 (మీడియా టుడే):**



వెల్కమ్ వరల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం దామరచర్ల మండలం బొత్తలపాలెంలో న్యూ యశస్వి కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పేద ప్రజలకు కళ్ళ అద్దాల పంపిణీ, ఉచితంగా కంటి పరీక్షలు చేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ భూపతి వేణు, రచ్చ కృష్ణప్రసాద్, దొడ్డి గోవింద, వైద్యులు డా.జి నాగజ్యోతి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## నీట్-యూజీ 2026 పరీక్ష కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

**మీడియా టుడే ఖమ్మం ఆర్సీ**



ఖమ్మం : వైద్య, విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో నిర్వహించే నీట్-యూజీ 2026 పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట పోలీస్ బందోబస్త్, భద్రతను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించి, పరిశీలించారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ఎస్ (బి ఎన్ ఎస్ ఎస్) సెక్షన్ 163 అంక్షాలు అమలులో ఉంటుందన్నారు. శాంతి నగర్ కాలేజ్, కేంద్రీయ విద్యాలయం సందర్శించిన పోలీస్ కమిషనర్ టౌన్ ఏసీపీ రమణమూర్తి కి పలు సూచనలు చేశారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య విషాదంలో కుటుంబం

**మీడియా టుడే గరిడేపల్లి మే3:**



మానసిక స్థితి సరిగా లేక ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య, గరిడేపల్లి ూ× చలిగంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం చిన్న గరకుంట తండాకు చెందిన మలోతు శ్రీను నాయక్ (59 సం.) కు భార్య ఇద్దరు కుమారులు, గత కాలంగా మృతుడు మిర్యాలగూడ పట్టణంలో భార్య భద్రమ్మతో కలిసి అక్కడే ఉంటూ అప్పుడప్పుడు తండాకు వచ్చి వెళ్లేవాడు. గత 5 సం. రాలుగా మృతుడు తనను ఎవరో పిలుస్తున్నారు, నేను వెళ్తున్నాను అంటూ పిచ్చి పిచ్చిగా చేస్తుండగా కుటుంబ సభ్యులు హాస్పిటల్ రమ్మని కోరిన వెళ్లకుండా అదేవిధంగా చేస్తూ, నిన్న సాయంత్రం మిర్యాలగూడ నుండి గారకుంట తండాకు వచ్చి ఈ రోజు ఉదయం 5.30. గంటలపూడి తన పొలంలోని చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయాడని, మృతుని మరణంపై ఎలాంటి అనుమానం లేదని మృతుని చిన్న కుమారుడు మాలోతు రాజేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మెగా రక్తదాన శిబిరం

**మహబూబ్నగర్ ఎంపీ డికె. అరుణమ్మ జన్మదిన సందర్భంగా**

**రక్తదాన శిబిరం ఏర్పాటు**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి (మే 3)**

సోమవారం ఉదయం గద్వాల పట్టణంలోని డికె.బంగ్లా లో 8:00గంటలకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు తెలిపారుఈ రక్తదాన శిబిరాన్ని జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి ప్రారంభిస్తారనారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మండల నాయకులు పట్టణ నాయకులు కౌన్సిలర్లు వార్డు ఇంచార్జి లు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రక్తదాన శిబిరం విజయవంతం చేయాలని కోరారు

## కోదాడలో జర్నలిస్టుల క్రికెట్ మ్యాచ్



**కోదాడ,మే 03 (మీడియా టుడే)-:**

ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా కోదాడ జర్నలిస్టులు క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. విత్యం వార్తా విధుల్లో నిమగ్నమయ్యే పాత్రికేయులు విరామం తీసుకుని క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందారు. ఇలాంటి కార్యక్రమాలు జర్నలిస్టుల మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి పట్టణ సిఐ కె శివశంకర్



**కోదాడ, మే 03 (మీడియా టుడే)-:** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి అలవాటులను అలవర్చుకోవాలని పట్టణ సీఐ కె శివశంకర్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణ బాలల ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి ఉచిత వాలిబాల్ శిక్షణ కేంద్రాన్ని ఆయన పరిశీలించి యువకులతో క్రీడాకారులతో మాట్లాడారు. గ్రౌండ్ ని నమ్ముకున్న వారు ఎప్పుడు చెడిపోరని మంచి అలవాటుకు దగ్గరగా ఉంటారని మీరందరూ ప్రతిరోజు క్రీడ కోసం సాధన చేయటం అభినందనీయమని అన్నారు అదేవిధంగా ప్రతిరోజు క్రీడాకారులకుపౌష్టిక ఆహారాన్ని అందిస్తున్న మాజీ వైస్ ఎంపీపీ సీనియర్ సిపిఐ నాయకులు భద్రం భద్రారెడ్డిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచులు సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు వాకర్ సభ్యులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ ప్రభుత్వ లక్ష్యం




**అంబర్ పేట మే 03(మీడియా టుడే):** శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు నూతనంగా డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్. లక్ష్మణ్ యాదవ్, పుల్ల నారాయణస్వామి, తోలుపునూరి కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛ ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ,జర్నలిస్టుల భద్రతను కాపాడాలి

### మీడియా స్వేచ్ఛను గౌరవించాలి


### -సీఎం రేవంత్ రెడ్డి




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 03:** ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా పాత్రికేయ సోదర, సోదరీమణులకు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛ, సత్యాన్వేషణ, సమాజహితానికి పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని ఒక సందేశంలో పేర్కొన్నారు.నిబద్ధత, ధైర్యం, బాధ్యతతో పనిచేసే పాత్రికేయులు సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని అన్నారు. ప్రజల గొంతుకగా నిలిచి, సమాజ పురోగతికి తోడ్పడుతున్న పత్రికా రంగానికి ముఖ్యమంత్రి గారు అభినందనలు తెలియజేశారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుడితో భేటీ అయిన బీఆర్ఎస్ నేత పిల్లుట్ల రఘు

### పార్టీలోకి రావాలని ఆహ్వానం - మంచి స్థానం కల్పిస్తామని హామీ



**మీడియా టుడే గరిడేపల్లి మే3:** హుజూర్‌నగర్ నియోజకవర్గ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మండలంలోని కొండయ్య గూడెం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బూస్ పెళ్లి లచ్చిరెడ్డి నివాసానికి ఆదివారం బీఆర్ఎస్ నాయకుడు పిల్లుట్ల రఘు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. గత కొంతకాలంగా అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న లచ్చిరెడ్డితో రాజకీయ పరిస్థితులపై చర్చించారుఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ, యువ నాయకత్వానికి బీఆర్ఎస్ పార్టీలో మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పనిచేసే నాయకులకు పార్టీలో గౌరవప్రదమైన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో మాట్లాడించి పార్టీలోకి ఆహ్వానిస్తామని తెలిపారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలోపేతానికి యువ నాయకులు ముందుకు రావడం శుభపరిణామమని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. రానున్న రోజుల్లో మరిన్ని రాజకీయ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

## కుల్కచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా గోపాల్ నాయక్ నియామకం



**కుల్కచర్ల, మే 03(మీడియా టుడే):** కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా గోపాల్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేసింది. గత కొంతకాలంగా పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ, కార్యకర్తలను సమన్వయం చేయడంలో ఆయన కనబరిచిన చొరవను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.ఈ సందర్భంగా ఆయన నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మండలంలో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తాను మండలంలోని గ్రామ గ్రామాన పార్టీ జెండాను ఎగురవేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# శ్రామికుల శ్రమహక్కుల రక్షణ కై పోరాడుదాం



**మీడియా టుడే గరిడేపల్లి మే3:** మంగాపురం గ్రామంలో మేడే కార్యక్రమాల్లో భాగంగా సిపిఐ యంయల్ డెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బత్తిని సీతారాములు జెండాను విష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ శ్రామిక వర్గం తమ హక్కుల కోసం ఎనిమిది గంటల పని దినం కోసం నినదించిన రోజు ఈ మేడే అని తెలియజేశారు. మేడే అమరవీరుల పోరాట స్ఫూర్తితో దేశంలో రాష్ట్రంలో పాలకవర్గ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. మోడీ ప్రభుత్వం పబ్లిక్ రంగాన్ని సంపన్న వర్గాలకు కట్టబెడుతూ బహుళ జాతి కంపెనీలకు మేలు చేసే విధంగా కార్మికులు కర్షకులు పోరాడి సాధించుకున్న అనేక హక్కులను సవరణ పేరుతో మార్చి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రజలు చేస్తున్న ఉపాధి హామీ లాంటి పనులను కూడా ఎత్తివేసే కుట్రలు చేస్తున్నారని అన్నారు. ట్రంపు ముందు తలవంచిన మోడీ ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్యం పేరుతో దిగుమతి సుంకాలను ఎత్తివేసి దేశీయ ఉత్పత్తులకు నష్టం కలిగించే పని మొదలు పెట్టారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని అన్నారు. దోపిడి,పీడన,అసమానతలు ఉన్నంతకాలం తిరుగుబాటు ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా మేడే అమరవీరుల త్యాగ నిరతిని కొనియాడుతూ విప్లవ జోహార్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి ఉదయగిరి, అరుణోదయ జిల్లా నాయకులు గండు నాగేష్, రైతు కూలి సంఘం డివిజన్ నాయకులు కోడి సైదులు,గండు వెంకన్న,కోడి వెంకటేశ్వర్లు, బత్తిని సైదులు, బత్తిని శ్రీకాంత్,గండు సోవమ్మ,కోడి సైదమ్మ చనగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శోభ శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భారీ విరాళం

**మీడియా టుడే గరిడేపల్లి మే3:** మండల పరిధిలోని తాళ్ల మల్కాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు ఆదివారం భారీ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామ భక్తి భావానికి ప్రతీకగా నిలుస్తున్న ఈ ఆలయ పనుల కోసం తమ వంతు బాధ్యతగా దాతలు విరాళాలను ఆలయ కమిటీకి సమర్పించారు.??వట్టికూటి యశ్వంత్ తల్లి రాధా, వట్టికూటి రాంబాబు ధర్మపత్ని సరిత, వట్టికూటి అంజయ్య (లాయర్), ధర్మపత్ని శ్రీలత కలిసి రూ. 1,10,116/- నగదును కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే, వట్టికూటి శేషయ్య ధర్మపత్ని సరోజనమ్మ, వారి కుమారుడు నాగరాజు ధర్మపత్ని స్వరూప,వంశీ కలిసి ూ. 30,116/- విరాళంగా ఇచ్చారు. గౌడ?కులస్తుల ఐకమత్యం అభినందనీయం?ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ గ్రామంలో గౌడ కులస్తులందరూ ఐకమత్యంతో శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించుకోవడం చాలా సంతోషకరమని కొనియాడారు. భక్తులు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందించాలని వారు పిలుపునిచ్చారు. అందరి కృషితో ఆలయం త్వరగా పూర్తి కావాలని వారు ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో




ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారీ విరాళం అందజేసిన వారి కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ ప్రత్యేకంగా అభినందించి, కృతజ్ఞతలు తెలియజేసింది.

# మంత్రి మనసు వెన్న స్పందన మెరుపు తీగ!

**-ఎడమ కాలు లేని ఓ మహిళకు 'పొంగులేటి' అభయం.. 120 నిమిషాల్లోనే అందిన వీల్ చైర్!**

**-ప్రజా దర్బార్‌లో బాధితురాలికి అండగా నిలిచిన మంత్రి.- క్షేత్రస్థాయిలో సత్వర పరిష్కారం!**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి** అధికారం అంటే ఆజ్ఞాపించడం కాదు. ఆపదలో ఉన్నవారి కన్నీరు తుడవడమేనని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరోసారి నిరూపించారు. సామాన్యుల సమస్యలను నేరుగా వినేందుకు ఆయన నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' ఒక నిరుపేద మహిళ జీవితంలో కొత్త వెలుగులు నింపింది. ఎడమ కాలు లేక, కనీసం అడుగు తీసి అడుగు వేయలేని స్థితిలో ఉన్న ఓ బాధితురాలి ఆవేదన చూసి చలించిన మంత్రి.. కేవలం రెండు గంటల వ్యవధిలోనే ఆమెకు ఊతమిచ్చారు.

**కదిలించిన దీనగాథ**

మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన షేక్ షకీనా అనే మహిళకు ఎడమ కాలు లేదు. నడవలేక, తన పనులు తాను చేసుకోలేక నిత్యం నరకయాతన పడుతున్న ఆమె, ఆశగా ప్రజా దర్బార్‌కు చేరుకుంది. తన దీనస్థితిని మంత్రి పొంగులేటికి వివరిస్తూ.. "అయ్యా.. నా కాలు లేక బతుకు భారమైంది.. ఒక చక్రాల కుర్చీ ఉంటే ఎవరి మీద ఆధారపడకుండా నా పనులు నేను చేసుకుంటాను" అని వేడుకుంది. ఆ మహిళ ఆర్తిని చూసిన మంత్రి మనసు వెన్నలా కరిగిపోయింది. "అమ్మా.. దిగులు పడకు, నేనున్నాను" అని భరోసా ఇచ్చారు.

**-మెరుపు వేగంతో భరోసా**

మంత్రి ఆదేశం మెరుపు తీగలా పనిచేసింది. విన్నపం అందిన కేవలం 120 నిమిషాల్లోనే అధికారులు కొత్త వీల్ చైర్‌ను సిద్ధం చేశారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో మంత్రి పొంగులేటి స్వయంగా ఆమె పక్కన నిలబడి, ఆత్మీయంగా పలకరిస్తూ వీల్ చైర్‌ను అందజేశారు. సమస్య చెప్పిన కొద్దిసేపటికే పరిష్కారం లభించడంతో ఆ మహిళ కళ్లలో మెరిసిన ఆనంద బాష్పాలే పొంగులేటి ప్రజా పాలనకు నిదర్శనంగా నిలిచాయి.

**-సర్వత్రా హర్షం**

తక్షణమే స్పందించి తనకు అండగా నిలిచిన మంత్రికి షకీనా మనసారా కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా ప్రజా దర్బార్‌లు నిర్వహిస్తూ, ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్తున్న మంత్రి పొంగులేటి తీరుపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున హర్షం వ్యక్తమవుతోంది.

## భక్త రామదాసు కళాక్షేత్రంలో ఎస్ఐఓ జిల్లాస్థాయి కాన్ఫరెన్స్




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి** విద్యతోనే తమ లక్ష్యాన్ని సాధించి దేశానికి, కని పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలిభారతదేశం మంచి దేశంగా మార్చాల్సిన బాధ్యత యువకులు పైనే ఉంది ఎస్ ఐ ఓ జాతీయ అధ్యక్షులు అబ్దుల్ హాఫీజ్,నేటి యువత విద్యతోనే తమ లక్ష్యాన్ని సాధించి దేశానికి, కని పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజషన్ ఆఫ్ ఇండియా ఎస్ ఐ ఓ జాతీయ అధ్యక్షులు అబ్దుల్ హాఫీజ్ అన్నారు. స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రం లో ఎస్ ఐ ఓ జిల్లాస్థాయి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందుగా అతిథిగా పాల్గొన్న జమాతే ఇస్లామీ హింద్ జాతీయ కార్యదర్శి హమీద్ మహమ్మద్ ఖాన్ మాట్లాడుతు లౌకిక విద్యకే పరిమితం కాకుండా, ఉన్నతమైన ధార్మిక విలువలను అలవరుచుకోవాలని అల్లాహ్ మరియు ప్రవక్త చూపిన మార్గాన్ని అనుసరించడమే నిజమైన విజయమని ఆయన పేర్కొన్నారు.ఇష్టానుసారం కాకుండా, దైవం కోరుకున్న విధంగా జీవి తాన్ని గడపాలని సూచించారు. ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో యువత బ్రాండెడ్ మొబైళ్ళు, బట్టలు, కార్ల వెంట పడుతూ వాటినే హోదాగా భావిస్తున్నారని, ఈ రంగుల ప్రపంచంలో పడి అసలైన జీవిత లక్ష్యాన్ని మరచిపోవద్దని హెచ్చరించారు అనంతరం తెలంగాణ జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాదిఖ్ అహ్మద్ మాట్లాడుతు నేటి యువత మద్యం జూదం బెట్టింగ్ మొబైల్ గేమ్ లాంటి చెడు మార్గాలను వదిలి, నవ సమాజ నిర్మాణానికి తోడ్పాటు అందించాలని దానికి కావాల్సిన వనరులను సమకూర్చుకోవాలని అన్నారు, ఎస్ ఐ ఓ తెలంగాణ అధ్యక్షులు ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతు యువత మనసులో శాంతి, ఆలోచనలో స్పష్టత కావాలంటే దైవ మార్గమే శరణ్యమని, యువత వ్యక్తిగత వికాసం మరియు సమాజ నిర్మాణం కోసం ఎస్ ఐ ఓ తో కలిసి నడవాలని కోరారు అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ ఐ ఓ జాతీయ అధ్యక్షులు అబ్దుల్ హాఫీజ్ మాట్లాడుతు యువకులు న్యాయం కోసం నిలబడానికి ముందుండాలని మరియు మంచి చేసే వారికి పూర్తి సహకారం అందించాలని అన్నారు ఇవాళ భారతదేశం మంచి దేశంగా మార్చాల్సిన బాధ్యత యువకులు పైనే ఉందని అన్నారు అది యువకులలో దైవము ఉంటేనే సాధ్యమవుతుందని అన్నారు ప్రస్తుత కాలంలో యువత అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. విద్యలో వెనుకబడటం, జీవితంలో స్పష్టమైన లక్ష్యం లేకపోవడం, నిరుద్యోగ భయం, సోషల్ మీడియా దుర్వినియోగం, మరియు నైతిక విలువల నుండి దూరమవడం, ప్రతిభ ఉన్నప్పటికీ, సరైన మార్గదర్శకత్వం లేక చాలామంది యువత దారి తప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా యువతకు దిశానిర్దేశం చేస్తూ, విద్య, లక్ష్య సాధన, నైతిక విలువలు మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించి వారిలో మనోధైర్యాన్ని నింపారు.చివరిగా ఇంటర్మీడియట్ నందు మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోస్ మరియు సర్టిఫికెట్ ద్వారా సత్కరించడం జరిగింది. కార్యక్రమానికి ముందు ఎస్.ఐ.ఓ కార్యకర్తలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని జాతీయ అధ్యక్షుడిని ఓపెన్ టాప్ జీపులో జడ్ పి సెంటెర్ నుండి సభా ప్రాంగణం వరకు భారీ బైక్ ర్యాలీ ద్వారా ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఓ ఆర్గనైజర్ సెక్రటరీ అష్ఫాక్ అహ్మద అసిస్టెంట్ దావా సెక్రటరీ అమెర్ ఉసామా, జమాఅతె ఇస్లామి హింద్ నగర అధ్యక్షులు జైనుల్ పాషా,సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్,సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్, ఎస్ ఐ ఓ పట్టణ అధ్యక్షులు మతీన్ ,జిల్లా మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్ ,ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం, ఐట రీజనల్ సెక్రెటరీ అబ్దుల్ ముజీబ్, ఎస్ ఐ ఓ సభ్యులు తౌసిఫ్ అహ్మద్ ఖాన్, మునీర్ అహ్మద్ ఖాన్, నాజిమ్ ,అసిల్, హంజా,అనస్, రయాన్ అబ్దుల్ రెహమాన్, అమాన్, హుజెఫా, అర్షాద్, ఖాజా జైద్, ఎజాజ్,అష్ఫాక్ మరియ పట్టణ నలువైపుల నుండి యువత విద్యార్థులు వారి తల్లిదండ్రులు అత్యధిక సంఖ్యలో హాజరైనారు.

## ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం (మే 3) సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కే. కోటేశ్వరరావు, AWJA జాతీయ అధ్యక్షులు

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 03:** మీడియా టుడే జాతీయ పత్రిక ఇంగ్లీష్ డైలీ న్యూస్ పత్రిక,మీడియా టుడే టీవీ,చీ24 న్యూస్ సంస్థల చైర్మన్ మేనజింగ్ డైరెక్టర్,ాూఆఔజీూ అల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే. కోటేశ్వరరావు (ఎెెతీ) ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం (మే 3) సందర్భంగా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా నిలిచి, నిజాయితీతో వార్తలను అందిస్తూ,సమాజ పురోగతికి తోడ్పడుతున్న పాత్రికేయులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సత్యాన్వేషణ ,భావప్రకటన స్వేచ్ఛను కాపాడుతూ,సమాజహితం కోసం నిబద్ధతతో పనిచేసే జర్నలిస్టులందరికీ




అభినందనలు తెలియచేశారు.స్వేచ్ఛగా ఉన్నప్పుడే కలం అత్యంత శక్తివంతమవుతుంది.ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం నాడు,నిజాన్ని వెలికితీయడం కోసం బెదిరింపులు, జైలు శిక్షలు,హింసను ఎదుర్కొనే విలేకరులు, సంపాదకులు మరియు ఫోటో జర్నలిస్టులను గౌరవించడానికి ప్రపంచం ఒక్క క్షణం ఆగుతుంది-ఎందుకంటే,ఎంత మూల్యం చెల్లించాల్సి వచ్చినా ఆ కథ చెప్పబడాలి.సంఘర్షణ ప్రాంతాల నుండి న్యాయస్థానాల వరకు, ప్రజలకు మరియు చీకటికి మధ్య పత్రికారంగమే చివరి రక్షణ కవచంగా నిలుస్తుంది అని అన్నారు.

# ఘనంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము

**21 వ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు రామాపురం గ్రామంలో**

**అంబరాన్నంటిన కళ్యాణ మహోత్సవ సంబరాలు- కళ్యాణ నిర్వాహకులు చైర్మన్ నిగిడాల వీరయ్య**



**చిలుకూరు ,మే 03 (మీడియా టుడే )**

చిలుకూరు మండల పరిధిలోని రామాపురం (కట్టకమ్మగూడెం ) గ్రామంలో స్వస్తి శ్రీ చాంద్రమానేనా శ్రీ పరా బావ నామ సంవత్సర వైశాఖ శుద్ధ భవనం రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు జరుపుతున్నారు.తిరుమల తిరుపతి దేవస్థానాన్ని తలపించే విధంగా వెంకటేశ్వర స్వామి వివాహ మహోత్సవము జరిపిస్తారు లోకకళ్యాణార్థం జరుగు వివాహము కన్నుల పండుగగా చూసి తరించుటకు వేలాది భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు ఇట్టి కార్యక్రమానికి 5 గ్రామాల ప్రజలు విచ్చేసి పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందుకుంటారు ఆ గ్రామంలోని భక్తులు సుప్రభాత సేవ,ద్రవిడ పారాయణం, విఘ్నేశ్వర స్వామి అభిషేకం, అంకురారోపణ పుష్పాలంకరణ మహా నైవేద్యం ఆరగింపు సేవ, మంగళసూత్ర ధారణ తలంబ్రాలు వేస్తూ విశేష పూజలు నిర్వహించి స్వామివార్లకు పట్టు వస్త్రాలు అలంకరించి అలా ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకుంటారు అనంతరం మహా అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు ఆ తదుపరి కోలాట బృందాలతో స్వామివారిని ఊరేగిస్తారు.ప్రతి సంవత్సరం ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు స్వామివారిని దర్శించుకొనుట కొరకు భక్త మహాశయులు అధిక సంఖ్యలో విచ్చేస్తారు ఈ కార్యక్రమాలను దేవాలయ కమిటీ చైర్మన్ నిగిడాల వీరయ్య, దేవాలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు, రామాచార్యులు, దేవాలయ కమిటీ సభ్యులు వేమూరి కృష్ణయ్య, సాదే.నాగేశ్వరరావు, వేమూరి వెంకటేశ్వర్లు మరియు రామాపురం గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్ ఉప సర్పంచ్ పాయిలి చంద్రకళ నరసింహారావు, పాలకవర్గం వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ ఏమూరి నాగేశ్వరరావు మాజీ వైస్ ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు పెద్దలు యువకులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష విజయవంతంగా పూర్తి

**అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి - జిల్లాలో 12 కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్ష నిర్వహణ**

**ఉప్పల్ కేంద్రీయ విద్యాలయం-1లో సమీక్ష**

**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి(మే 3):**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో నిర్వహించిన నీట్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. జిల్లాలో మొత్తం 12 పరీక్షా కేంద్రాల్లో పరీక్ష ఎలాంటి అంతరాయాలు లేకుండా సజావుగా నిర్వహించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలిపారు. ఉప్పల్‌లోని కేంద్రీయ విద్యాలయం--1 పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యాన్ని అడిగి పరీక్ష నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. అభ్యర్థులకు తాగునీరు, నిరంతరాయ విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా కల్పించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మెడికల్ కిట్లు, అవసరమైన వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. మొత్తం పరీక్షా ప్రక్రియను ప్రశాంతంగా, క్రమబద్ధంగా నిర్వహిం చడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేశాయని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్ష విజయవంతంగా పూర్తికావడం సంతోష కరమని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.ఈ పర్యటనలో మేడిపల్లి ఎమ్మార్వో నరసింహారెడ్డి ,కళాశాల యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వదరాజ్ స్వామి రథోత్సవం



**మర్కుక్ మే 3 (మీడియా టుడే)**

మర్కుక్ మండలంలోని వరదరాజపురం గ్రామంలో వరదరాజు స్వామి రథోత్సవం కనుల పండుగ సాగింది. ఈ రథోత్సవం గత 450 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో జరుగుతుంది. వరదరాజస్వామి దేవాలయం రెండవ కంచిగా పిలువబడుతుంది. ఇక్కడ భక్తులు కోరిన కోరికలు నెరవేర్చే స్వామిగా వెలసిల్లుతున్నాడు ఈ రథోత్సవ కార్యక్రమానికి పలు గ్రామాల నుంచి అనేక మంది హనుమాన్ మాలధారణ భక్తులు తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈనాటి రథోత్సవ కార్యక్రమానికి పలువురు ముఖ్యనాయకులు హాజరయ్యారు టిఆర్ఎస్ ముఖ్య నాయకులు మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మడమైన కిష్టయ్య ఉపసర్పంచ్ కొంతం సరిత కిషన్ మాజీ సర్పంచులు లక్కాకుల నరేష్ ప్రవీణ్ ముఖ్య నాయకులు అంతని నర్సింలు అంతని చంద్రం మాజీ ఉపసర్పంచ్ మహేష్ మరియు మర్కుక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కనకయ్య గౌడ్ మల్లేశం మరియు ముఖ్య నాయకులు అంతని ప్రభాకర్ ,వెంకటేష్ పాల్గొన్నారు. ముఖ్యంగా ఇంత పెద్ద కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మర్కుక్ ఎస్ఐ దామోదర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్సై పోలీసు కానిస్టేబుల్స్ ని సస్పెండ్ చేయాలి–HRF

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే03:**

నల్గొండ జిల్లా,శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలోని గిరగాని సురేష్ పై శాలిగౌరారం ఎస్సై మరియు కానిస్టేబుల్స్ కలిసి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన విషయాన్ని మానవ హక్కుల వేదిక ఉమ్మడినల్గొండ జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి వీరస్వామి, రాష్ట్ర నాయకులు జి మోహన్ మరియు జిల్లా నాయకులు జి వెంకటరమణ సంయుక్తంగా ఖండిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపినారు.ఈ విషయమై వారు సురేష్ కుటుంబ సభ్యులను వివరణ అడగగా మే ఒకటవ తారీఖు నాడు జరిగిన గొడవ విషయంలో నిందితులను ఏకపక్షంగా శాలిగౌరారం పోలీస్ కానిస్టేబుల్స్ ఆరోజు రాత్రి సద్దుమణిగిన గొడవను ఎక్కువ చేస్తూ నిందితులను కొట్టుచు మహిళా అని కూడా చూడకుండా దుర్భాషలాడుతూ భౌతిక దాడికి దిగి తిరిగి మరునాడు ఉదయం ప్రధాన నిందితుడైన గిరగాని సురేష్ ను స్టేషన్కు తీసుకువచ్చి థర్డ్ డిగ్రీ ప్రయోగించినారని నిందితుడి భార్య ఎస్సై కాళ్ళ మీద పడినను సురేష్ ను వదలకుండా లాకప్ లోకి తీసుకెళ్లి ఇద్దరు కానిస్టేబుల్ ఎస్ఐ గారు నిందితుడిని విపరీతంగా కొట్టడం వలన నిందితుడి కర్ణ బేరి పూర్తిగా డ్యామేజ్ అయింది.నిందితుడి తల్లిదండ్రులను,నిందితుడిని అదే రోజు నకిరేకల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు రిమాండ్ చేయగా వారు స్టేషన్ బెయిల్ ఇచ్చే కేసులను నోటీసు ఇవ్వకుండా రిమాండ్కు తీసుకురావడం కరెక్ట్ కాదని రిమాండ్ రిటన్ చేసినారని తెలిపినారు.జడ్జిగారు ముందు నిందితుడు పోలీసు వారు కొట్టిన దెబ్బల గురించి చెప్పినచో బెయిల్ తొందరగా రాదని గాయాల గురించి చెప్పకుండా నిందితుడి నోరు మూయించినారని తెలిపినారు.ఫ్రెండ్లీ పోలీస్ అంటూ ప్రభుత్వము ఎన్ని కార్యక్రమాలు చేసినను పోలీసు అధికారులు మాత్రం చట్టాన్ని తమ చేతిలోకి తీసుకుంటూ సామాన్యులపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ వాళ్ళ హక్కులకు భంగం కలిగిస్తున్నారని ఈ ఘటనకు కారణమైనటువంటి శాలిగౌరారం ఎస్సై మరియు కానిస్టేబుల్స్ పై పోలీసు ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులైన వారిని సస్పెండ్ చేస్తూ వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి గాయపడిన సురేష్ కు ప్రభుత్వమే వైద్యం చేయించాలని,ఉమ్మడి నల్గొండ జిల్లా మానవ హక్కుల వేదిక డిమాండ్ చేస్తుంది.



# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన నీట్ పరీక్ష

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే03 ( మీడియా టుడే)**

జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంత వాతా వరణంలో సజావుగా సాగిం దని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జనకపూర్ లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరిగిన నీట్ పరీక్షకు 316 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 313. మంది హాజరయ్యారని తెలిపారు. అభ్యర్థులను అడ్మిట్ కార్డుతో పాటు నిబంధనల ప్రకారం ప్రభుత్వ గుర్తింపు గల ఒరిజినల్ ఐడి కార్డ్ తో అనుమతించడం జరిగిందని తెలిపారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రంలోకి చేతి రుమాలు, మొబైల్ ఫోన్, చేతి గడియారం, బెల్టు, ఉంగరం, గొలుసు, చెవిపోగులు మొదలైన ఆభరణాలు, ఎలక్ట్రానిక్, కమ్యూనికేషన్ ఎరికరాలు, పెన్ను, పెన్సిల్, ఎరేజర్, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్ వంటివి అనుమతించలేదని తెలిపారు. పరీక్ష ప్రారంభం నుండి చివరి వరకు మొత్తం విడియో రికార్డ్ చేయడం జరిగిందని, పరిక్షా కేంద్రంలో 22 సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 28 మంది ఇన్విజిలేటర్లు, ఒక పరిశీలకుడు, ఇద్దరు చీఫ్ సూపరింటెండ్స్ విధులు నిర్వహించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే మహిళల సమస్యల పరిష్కారం

**తెలంగాణ రాష్ట్ర బిజెపి ఇన్చార్జ్ అభయ పాటిల్**

**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, మే 3 :**

పటాన్ చెరు నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజి రెడ్డి నివాసంలో నియోజకవర్గ మహిళలు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ అభయ పాటిల్, పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి లను కలిశారు. ఈ సందర్భంగా మహిళలు తమ సమస్యలను నేతలకు వివరించారు. ఈ అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు రావడం లేదన్నారు. పింఛన్లు సైతం అందడం లేదన్నారు. మహిళా సవరణ బిల్లు పాస్ కాకపోవడం బాధాకరమైన విషయమన్నారు. మహిళా రిజర్వేషన్ కై తమ వంతు పోరాటం చేస్తామన్నారు. మహిళల సమస్యలు పరిష్కారం కోసం బిజెపి కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొలుకూరి రాజశేఖర్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ బిజెపి నాయకులు రఘునాథ్ రెడ్డి, రామచంద్రపురం మహిళా అధ్యక్షురాలు బసమ్మ, సంతోషి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మంద మకరందు



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే03 ( మీడియా టుడే )**

సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ–ఉట్నూర్ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మంద మకరందం ఆదివారం జిల్లా కలెక్టర్ కె.హరిత ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనం చేసుకున్న పటాన్ చెరు మాజీ జెడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్, ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 3 :**



పటాన్ చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, పటాన్ చెరు మాజీ జడ్పిటిసి గడిలా శ్రీకాంత్ గౌడ్ లు శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, ఇస్నాపూర్ ప్రాంత అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం, సంతోషం కోసం స్వామివారి ఆశీర్వాదాలు కోరారు. ఈ పవిత్ర యాత్రలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్లు కూడా భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని, తమ తమ వార్డుల అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం గడిల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, శ్రీశైలం వంటి పవిత్రక్షేత్రాలలో దర్శనం చేయడం మనకు ఆధ్యాత్మిక శాంతిని కలిగిస్తుందని, ప్రజాసేవలో ఉన్న నాయకులు ఇటువంటి దర్శనాల ద్వారా మరింత ఉత్తేజం పొందుతారని తెలిపారు. ఇస్నాపూర్ ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం వారు ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తామని , ప్రజల ఆశీర్వాదం, దేవుడి కృపతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మొట శ్రీకాంత్ , మున్సిపల్ కౌన్సిలర్లు, బి.గాయత్రి పాండు , తలారి ఆంజనేయులు, బేగరి వెంకటేష్, మచ్చ కిషోర్ రెడ్డి, బూరిగారి నరేందర్ రెడ్డి, వడ్డే గడ్డ రాజు, కో ఆప్షన్ సభ్యులు వీర రెడ్డి గారి విష్ణువర్ధన్ రెడ్డి, గొంగుల నవీన్ రెడ్డి, పెలిమెల వెంకటేష్, కొమిరిశెట్టి అరుణ్, పాల్గొన్నారు.

## ఆదివాసీల ఆత్మబంధువులు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు

**సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మంద మకరందు**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి**

**మే03 (మీడియా టుడే )// జైనూర్**

ఆదివాసీల ఆత్మబంధువులు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ జెట్టి ఎలిజిబెత్ దంపతులు అని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మంద మకరందు అన్నారు. ఆదివారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ పరిధిలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామాన్ని సందర్శించి ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్, బెట్టి ఎలిజబెత్, ఆదివాసి పోరాటయోధుడు కొమురం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి డార్ఫ్ మ్యూజియం, రీడింగ్ లైబ్రరీ, కాటేజ్, పద్మశ్రీ గుసాడి శిక్షణ కేంద్రం, గొండ్వాన పంచాయతీ రాజ్ సెంటర్ దర్బార్ స్థలం, 1941లో డార్ఫ్ దంపతులు నివసించిన ప్రదేశం, ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలుర పాఠశాల పరిసర ప్రాంతాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. మొదటిసారి మార్లవాయి గ్రామానికి విచ్చేసిన ప్రాజెక్టు అధికారికి గ్రామస్థులు ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాల డప్పు వైద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఆదివాసుల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుల స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమని, వారు చూపిన మార్గంలో ఆదివాసీలు ముందుకు సాగడం గొప్ప విషయమని అన్నారు. మార్లవాయి చారిత్రక ప్రాంతమని, ఆదివాసి గిరిజనుల కొరకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, వాటిని ముందు తరాలకు అందించవలసిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం రంగాలలో ప్రత్యేక చర్యలు తీసుకొని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పని చేస్తామని తెలిపారు. పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని, డ్రాప్‌ఔట్ లేకుండా ప్రతి విద్యార్థి పాఠశాలలో కొనసాగేందుకు తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి గిరిజనుడికి అందే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ పథకాలను అర్హత గల ప్రతి గిరిజనుడికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామస్థులు డార్ఫ్ దంపతుల చిత్రపటం, డార్ఫ్ నివేదిక పుస్తకాన్ని అందించి ప్రాజెక్టు అధికారికి ఆత్మీయ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో అసిఫాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జైనూర్ ఏటీడీఓ శ్రీనివాస్, సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు పటేల్ ఆత్రం మాణిక్ రావు, దేవరీ కనక గణపత్, ఉపసర్పంచ్ ఆత్రం రాజేశ్వర్, జైనూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండాడి లింగు, వార్డు సభ్యులు భరత్, పుల్లాబాయి, పార్వతి గణపత్, దర్యావంతి గోవిందరావు, సీత, పిసా మొబిలైజర్ యాదవ్, వి ఓ అధ్యక్షులు కనక రూపాయి, ఆశ వర్కర్ చంద్రకళ, వి ఓ ఏ సీత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుకీ సహకరించిన చిలుకూరు యూత్ కాంగ్రెస్ నాయకులు

**చిలుకూరు :-ఏప్రిల్ 3 (మీడియా టుడే )**



చిలుకూరు మండలం కట్టకమ్మ గూడెంలో రైతులు ఆరబోసిన వడ్ల పై పట్టాలు కప్పి మానవత్వం చాటుకున్న యూత్ కాంగ్రెస్ చిలుకూరు మండల అధ్యక్షుడు మరియు సభ్యులు చిలుకూరు మండలం కట్టకమ్మ గూడెం లో ఒక కార్యక్రమానికి హాజరయ్యి తిరుగు ప్రయాణంలో వస్తూ ఉండగా ఊరు బయట కోదాడ రోడ్డులో బద్దం బాల్ రెడ్డి వెంచర్లో ఒక రైతు ఆరబోసిన వడ్లను ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి తడవటం చూసి చలించి పోయి మానవతా హృదయంతో తన సహచరులతో ఆ వడ్లపై పట్టాలు కప్పి రైతుకు నష్టం జరగకుండా వ్యవహరించారు ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు. మానవత్వం చాటుకున్న యూత్ కాంగ్రెస్ సహాయానికి హర్షించిన రైతు ఆనందానికి అవధులు లేవు. లక్ష్మి నారాయణ, ఎలుగురి నరేష్,కొండ నరేష్,మణికంఠ సహకరించారు.

# గాంధీ చౌక్ ఈద్గా, పురాతన జాగిర్ధర్ కబరస్తాన్ నందు అసాంఘిక కార్యక్రమాలు

## - వెంటనే అరికట్టాలి విజ్ఞప్తి



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం నడిబొడ్డున ఉన్న గాంధీ చౌక్ ఈద్గా మరియు పురాతన జాగిర్ధర్ కబరస్తాన్ నందు గల అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నవి ధూమపానము మరియు మద్యపానము మరియు ఇతర ఇతర కార్యక్రమాలు అలాంటి పవిత్రమైన ఈద్గా ప్రాంతంలో జరగటం చాలా బాధాకరం అందులో భాగంగానే చుట్టుపక్కల ఉన్న ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ కూడా పెద్ద పెద్ద లారీలు టాటా ఏసీలు ఆ యొక్క ఈద్గాలో పార్కింగ్ చేసి డ్రైవర్లు మరియు అటు నుండి వెళ్లే కొంతమంది పాదాచార్యులు కూడా మూత్ర విసర్జన చేయటం చాలా బాధాకరం అందుకోసమే ఈ యొక్క ఐదు అడుగుల పోల్స్ పాతి అక్కడ ఉన్న ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచటం లో భాగంగా ఈ యొక్క కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మసీద్ కమిటీ సదరులు కమిటీ మెంబర్లు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రతి మసీద్ కమిటీ వారందరూ సకాలంలో చేరుకొని ఈ కార్యక్రమంలో మనమందరం భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాం ఇట్లు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ మరియు ట్రాఫిక్ పోలీస్ ఆఫీసర్స్ కి కూడా విన్నపము ఇక్కడ జరుగుతున్నటువంటి అన్యాయం మీద దృష్టి పెట్టవలసిందిగా విజ్ఞప్తి.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మహబూబ్‌నగర్, మే03(మీడియా టుడే):-**

మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలోని అశిరెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సుశీలమ్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని అన్నారు. వరి ధాన్యానికి క్వింటాలుకు 2389 రూపాయల మద్దతు ధరతో పాటు, సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు అదనంగా 500 రూపాయలు బోనసును ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు



చేయాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు గ్రామ సర్పంచ్ సూచించారు. ఐకెపి సిబ్బంది రైతులకు విక్రయ కేంద్రాలలో అవకతవకలు లేకుండా సామరస్యంగా రైతులకు సమన్వయంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో భగవంతురెడ్డి, రాంచంద్రయ్య, చెవుల రాములు, కృష్ణయ్య, చిన్న కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా స్నాతకోత్సవ (గ్రాడ్యుయేషన్ డే )వేడుక



**కోదాడ, మే 03 (మీడియా టుడే)-:** స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో స్నాతకోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ పాల్గొని, పట్టభద్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, మానవ విలువలతో కూడిన విద్యను, అత్యాధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని, భవిష్యత్తును రూపొందించే ఆవిష్కరణలను చేపట్టాలని పట్టభద్రులకు సూచించారు, అలాగే గ్రామీణ స్థాయి నుంచి ఇంజనీరింగ్లో పట్టబద్రులు కావడం ఎంతో గర్వకారణమని, ఇదే స్ఫూర్తితో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని పట్టభద్రులకు సూచించారు.అదేవిధంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నత ప్రమాణాలతో సాంకేతిక విద్యను విద్యార్థినులకు అందించాలని ఉద్దేశంతో కళాశాలను స్థాపించినట్లు వివరించడం జరిగింది.అలాగే పట్టభద్రులకు స్నాతకోత్సవ పట్టాలను కళాశాల చైర్మన్ అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, శివాజీ, లక్ష్మణ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, తల్లితండ్రులు పాల్గొన్నారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

# కార్మిక రాజ్యాధికారమే కమ్యునిజం లక్ష్యం

**-బాలకిషన్ సిపిఐ జిల్లా కార్యదర్శి.**

**-కార్మిక సమగ్ర విధానం ప్రకటించాలి. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేష్.**

**మహబూబ్‌నగర్. మే03(మీడియా టుడే):-**

దోపిడి లేని సమాజ నిర్మాణం కావాలంటే బలమైన కార్మిక వర్గ పోరాటాలతో కార్మిక వర్గం రాజ్యాధికారం చేపట్టడమే కమ్యూనిజం లక్ష్యమని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ అన్నారు. ఏఐటియుసి అనుబంధ కార్మిక విభాగాల 2026 సంవత్సర పార్టీ శాఖ సభ్యత్వాల జాబితాలను, సభ్యత్వ రుసుములను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సురేష్ నేతృత్వంలో ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్ కి అందజేశారు. అనంతరం ఎఐటియుసి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకిషన్ మాట్లాడుతూ:- కార్మిక వర్గ దృక్పథం,కార్మిక రాజ్య స్థాపన సిద్ధాంతంతో ప్రపంచవ్యాప్తంగా ఏకైక రాజకీయ నేపథ్యం కలిగిన ఒకే ఒక్క పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. దేశ సంపద ఉత్పత్తికి సాధనాలు కార్మిక శక్తి అని కార్మికుల లేకపోతే దేశ అభివృద్ధి లేదని అన్నారు. ఇలాంటి ప్రాముఖ్యత కలిగిన కార్మిక శక్తి పాలకుల ద్వంద రాజకీయ విధానం ఫలితంగా శ్రమ దోపిడికి గురవుతుందని అన్నారు. కార్మికుల ప్రాతినిథ్యం లేని ఏ పోరాటం కూడా విజయం సాధించలేదని గుర్తు చేశారు. దేశంలో 1920లో మొట్టమొదటి కార్మిక సంఘంగా ఏఐటీయూసీ ఆవిర్భవించిందని ఆనాటి నుండి నేటి వరకు సమరశీల కార్మిక పోరాటాలకు సమర శంఖం పూరించి అనేక కార్మిక చట్టాలను సాధించిందని అన్నారు. కార్మిక పోరాటాలకు సిపిఐ ఎల్లప్పుడు వెన్ను దన్నుగా ఉంటుందని కార్మిక వ్యతిరేక విధానాలపై తిరుగుబాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిసురేష్ మాట్లాడుతూ:- కార్మికులను రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు కేవలం ఓటు బ్యాంకు




రాజకీయాలకు మాత్రమే ఉపయోగి ంచుకొని అధికార గద్దెనెక్కిన తర్వాత కార్మికులకు అన్యాయం చేసే శాసనాలకు రూపకల్పన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ఆధునిక కాలంలో కార్మికులకు కనీస వేతనాలు,కూలి రేట్లు పెరగక తీవ్రమైన ఇబ్బందులతో దుర్భరమైన జీవితం గడుపుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం కార్మిక సమగ్ర విధానం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సురేష్, ఏఐటీయూసీ అనుబంధ వివిధ కార్మిక రంగాల కార్మిక జిల్లా నాయకులు రంగన్న,రాములు, నరసింహ, బాల వెంకటయ్య,యుగేందర్ రెడ్డి, ఆంజనేయులు, రాఘవేందర్, రామలింగం,ఏ.యాదయ్య,లోకేశ్వర్, నవీన్, తిరుపతి రెడ్డి, భూషణ్, ఎం.డి.గఫార్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజలింగం పదవీ విరమణకు సత్కారం

**ఉప్పల్, ఏప్రిల్ 27 (మీడియా టుడే ప్రతినిధి)**

:హైదరాబాద్ సహకార సంఘం కార్యదర్శి ఐ రాజలింగం పదవీ విరమణ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో వీడ్కోలు సభ నిర్వహించారు. జాతీయ బీమా సంస్థలో పరిపాలనాధికారిగా దాదాపు 40 సంవత్సరాల సేవల అనంతరం ఈ నెల 30న ఆయన పదవీ విరమణ చేయనున్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిస్రా మాట్లాడుతూ, రాజలింగ సేవలను కొనియాడారు. ప్రభుత్వ రంగ సేవల



ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ సభలో కెవిఎస్ఎన్ రాజు, వై సుబ్బారావు, ప్రకాష్ రావు, విజయ భాస్కర్ రెడ్డి, శీలం రాజు, ఎన్ఎస్ శైలజ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పూలమాలలు, సాలువాలతో రాజలింగాన్ని సత్కరించారు.చివరగా రాజలింగం కృతజ్ఞతలు తెలిపారు. సభ సాయంత్రం ముగిసింది.

# ప్రశాంత వాతావరణంలో నీట్ పరీక్షలు



**మెదక్ జిల్లా (మీడియా టుడే) 03 మే,**

నీట్ పరీక్ష రాయాల్సిన అభ్యర్థులు 479465 పరీక్షలకు హాజరు, 14 మంది గైర్హాజరు.పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి.జిల్లాలో నిర్వహించిన నీట్ పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ , మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారుఆదివారం జిల్లాలో నీట్ పరీక్ష జరుగుతున్న మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, నీట్ పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు,ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు బయోమెట్రిక్ వినియోగించిన విధానాన్ని పరిశీలించి...అలాగే పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరు అయ్యారు ,గైర్హాజరు శాతం వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారుఈ పరీక్షకు మొత్తం 479 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 465 హాజరయ్యారని, 14 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు విద్యార్థులకు ఎటువంటి అంతరాయం, సమస్యలు ఉత్పన్నం కలుగకుండా ఇన్విజిలేటర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని తెలిపారు . పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల నిఘాతోపాటు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.పరీక్ష పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు తెలిపారునిబంధనలకు విరుద్ధంగా ఇతరులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు.మెదక్ ఆర్డీవో రమాదేవి నీట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు .ఆర్డీవో వెంట తాసిల్దార్ లక్ష్మణ్ బాబు నీట్ పరీక్ష కేంద్ర నిర్వాహకులు ఇతర పోలీసు అధికారులు, నీట్ , ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలో మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ద్రోహద పడతాయి

## కోదాడలో జర్నలిస్టుల క్రికెట్ మ్యాచ్



**కోదాడ,మే 03 : (మీడియా టుడే)-:** క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ఎంతో ద్రోహదపడతాయని పలువురు తెలిపారు. ఆదివారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా కోదాడ జర్నలిస్టులు స్థానిక కటకొమ్మ గూడెం రోడ్డు బైపాస్ గ్రౌండ్ లో క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్యం వార్తా విధుల్లో నిమగ్నమయి వారి ఆరోగ్యాలను కూడా లెక్కచేయకుండా ఉంటారు. అలాంటి వారికి క్రీడా పోటీలు ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహించినట్లయితే ఈ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందుతారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు జర్నలిస్టుల మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాతంగి సురేష్, జూలూరి బసవయ్య, శ్రీకాంత్, శ్రీహరి, చరణ్, శ్రీనివాస్, మణికంఠ, కృష్ణ, వాసు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**జనగామ జిల్లా మీడియా టుడే మే 03:**





కొడకండ్ల కేజీబీవీలో 6-8 తరగతులు, ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ జ్యోతి తెలిపారు విద్యార్థినులకు ఉచిత విద్యతో పాటు వసతి, భోజనం ,పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు అందు బాటులో ఉంటా యని చెప్పారు.ఎన్ఎస్ఎస్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటి యాక్టివిటీస్ ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

# కొక్కిరేణి గ్రామంలో మే 9న"నిర్వహించే మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోండి

**మాజీ జెడ్పిటిసి, ఎంపీపీ, ములకలపల్లి రాములు**

**మునగాల మే 03**



మునగాల:మండలపరిధిలోనికొక్కిరేణి గామంలో ముల కలపల్లి కుమారి, ప్రధమవర్ధంతి సందర్భంగా (ఎం.కె.ఆర్. ) ఫౌండేషన్ మరియు లైన్స్ క్లబ్ వారిఆధ్వర్యంలో మే 9వ తేదీన కొక్కిరేణి గ్రామంలో యశోద హాస్పిటల్, మలక్ పేట హైదరాబాద్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మునగాల మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు హెల్త్ కాప్ లో మునగాల మండల ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలని వారు తెలిపారు అనుభవజ్ఞులైన డాక్టర్లచే గుండె కంటి ఆర్తో స్త్రీల వైద్య నిపుణులు ప్రముఖ డాక్టర్లచే క్యాంపు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ క్యాంపులో బీపీ షుగర్ ఈసీజీ 2డికో కొలెస్ట్రాల్ పరీక్షలతోపాటు కంటి ఆర్తో స్త్రీల ఆరోగ్యం పై ప్రత్యేక వైద్య బృందాలు పాల్గొంటున్నాయని వారు తెలిపారు,ఈఅవకాశం ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు ఎం.కె.ఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ మెడికల్ క్యాంపులో ప్రజలు,అధికసంఖ్యలో పాల్గొని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

# ప్రశాంతంగా నీట్ - 2026 పరీక్ష

## పరీక్ష కేంద్రాలలో బందొబస్త ఏర్పాట్లు పర్యవేక్షించిన పోలీస్ కమీషనర్ సాయి చైతన్య,

**నిజామాబాదు, మే 03 (మీడియా టుడే ప్రతినిధి):**




నిజామాబాద్ జిల్లా లో నిర్వహించబడుతున్న నీట్ 2026 పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజీ ( ఆటోనోమస్ ) హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్ బ్లాక్ లోని పరీక్ష కేంద్రాని క్షుణ్ణంగా పర్యవేక్షణ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు విస్తృతమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్ష రాయడానికి వచ్చే విద్యార్థులు , వారి తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులను సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. అలాగే పరీక్షల నిబంధనలు కచ్చితంగా అమలు కావాలనే దృష్ట్యా, సెక్యూరిటీ చెక్‌లను కఠినంగా నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని కమిషనర్ తెలిపారు. నగర ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించి పరీక్షల నిర్వహణ విజయవంతం కావడానికి తోడ్పడాలని కోరారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామ్ మోహన్ రెడ్డి, అబ్జర్వర్స్ డాక్టర్ మహేందర్ , డాక్టర్ ఘంటా చంద్రశేఖర్, నిజామాబాదు టౌన్ సి. ఐ శ్రీనివాస్ రాజ్ , 3 టౌన్ :ఎస్.ఐ హరి బాబు తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

**ఆదిలాబాద్ మే 03**



జిల్లా కేంద్రంలోని (వి ఎన్ అర్) గార్డెన్స్ లో అధివారం జరిగిన సంహిత ప్రణీత్ ల వివాహానికి, మావల లో జరిగిన లావణ్య - వెంకట్ ల వివాహానికి ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, బోరంచు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అయాన వెంట స్వప్నిల్, షోవన్ కద్నే ,విజయ్ కద్నే, నవీన్ రెడ్డి , నాగరాజు, కొత్తపెల్లి అడెల్లు,అలీమ్ తదితరులు ఉన్నారు

# రాయపోల్ గ్రామం లో వడదెబ్బతో రైతు మృతి

**ఇబ్రహీంపట్నం,మే 3(మీడియా టుడే)**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద వడదెబ్బతో రైతు మృతి చెందిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో రాపోలు మంగలి గౌరయ్య (63) రాయపోల్ వరి కొనుగోలు కేంద్రం వద్ద వడ్లు నేర్పుతున్న సమయంలో ఆకస్మాతుగా వడదెబ్బ తగిలి మృతి చెందారు. దింతో రాయపోల్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మరణించిన గౌరయ్యకు భార్య వెంకటమ్మ ఇద్దరు కొడుకులు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# మందమర్రిలో అకాల వడగండ్ల వర్షం

### తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టణ ప్రజలు

**మందమర్రి / మీడియా టుడే,మే 03 2026:**



మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో వడ్ల కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యం తడిసి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరో రెండు రోజులలో కోసే మామిడి పంట ఈదురు గాలులతో కురిసిన వర్షం వల్ల చేతికొచ్చిన పంట నేలరాలిపోయిందని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆకాల వర్షంతో.నష్ట పోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.ఈదురు గాలులతో చెట్లు,విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.




# సన్మానం

**రాయికల్-మీడియా టుడే -మే 3:**

రాయికల్ పట్టణానికి చెందిన ఆదిముల్క సంధ్య...ఉస్మానియ టెక్నాలజీ పార్మసీ విభాగంలో పీహెచ్ డీ చేసిన సందర్భంగా మాదిగ యువజన సంఘం సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుత్న అత్యంత కష్టతరమైన పార్మసీ విభాగంలో కిష్టమైన అంశంపై పి హెచ్ డి చేయడం కోసం ఆమె పడ్డ కష్టానికి భర్త న్యాయవాది లింగంపెల్లి సురేష్..కుటుంబ సభ్యుల ప్రోత్సాహం తోడు అయిందని అన్నారు. డాక్టర్ సంధ్య మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలలో మహిళలు ఉన్నత విద్యా సాధ్యపాడడం లేదని...నా కుటుంబలు వెన్నుదన్నుగా ఉండి నన్ను డాక్టర్ రేట్ వరకు నడిపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు లింగంపల్లి సుభాష్, ఉపాధ్యక్షులు మారంపల్లి లక్ష్మీనర్సయ్య, దొనకంటి రాజేందర్, లింగంపల్లి రాజేష్, అగ్గిమల్ల హన్మండ్లు, లింగంపల్లి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డికి అభినందనల వెల్లువ




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 03**

ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి బాద్యాతలు చెపట్టిన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి అభినందనలు వెల్లివెత్తుతున్నాయి.అధివారం మావల లోని అయాన నివాసంలో ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ దంపతులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ , డిసిసి ప్రధాన కార్యదర్శి బానోత్ ప్రణీత మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు .జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు. సైతం శుభాకాంక్షలు తెలిపారు.

# సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకొని సబ్సిడీ పొందాలి

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్

**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే మే 03**



సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పొందాలని భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఘనపురం మండల కేంద్రంలో మొట్టమొదటిసారి ఎస్ 2 ఎం గ్రీన్ ఎనర్జీ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ఒల్లాల రాజు గౌడ్ నివాసంలో సోలార్ త్రీ కిలో వాట్స్ అప్ ఇన్స్టాలేషన్ చేయగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 3 కిలో వాట్స్ నుండి 10 కిలో వాట్స్ వరకు 78 వేల సబ్సిడీ ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సందర్భంగా సోలార్ మేనేజింగ్ డైరెక్టర్ తడక శ్రీధర్ గౌడ్ డైరెక్టర్ దాశరధి ఒల్లాల సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం దొడ్డ నరసయ్య భవన్ వద్ద ఏఐ వైఎఫ్

# 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు



**చిలుకూరు మే 3 (మీడియా టుడే)–:**

చిలుకూరు మండల కేంద్రంలో ఆదివారం దొడ్డ నరసయ్య భవనంలో ఏఐవైఎఫ్ సంఘం పతాకాన్ని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు 1959 మే 3న స్థాపించబడిన ఏఐ వైఎఫ్, నాటి నుండి నేటి వరకు యువత పక్షాన నిలబడి పోరాడుతోందని గుర్తు చేశారు. నేడు దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తాండవిస్తోందని, చదువుకున్న యువతకు ఉపాధి చూపడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని మండిపడ్డారు. నోటిఫికేషన్ల పేరుతో కాలయాపన చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న పాలకులకు రాబోయే రోజుల్లో యువత తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. “అందరికీ పని – అందరికీ విద్య” అనే లక్ష్యం నెరవేరే వరకు ఏఐవైఎఫ్ విశ్రమించదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా లభిస్తుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి లేక నిరాశలో ఉన్న యువతను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ మాఫియా పంజా విసురుతోందని, దీనిని అరికట్టడంలో ప్రభుత్వం మరియు యంత్రాంగం విఫలమయ్యాయని విమర్శించారు. యువత మత్తు కోరల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, సామాజిక చైతన్యంతో పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. “ఏఐవైఎఫ్ వర్ధిల్లాలి.. నిరుద్యోగ నిర్మూలన సాధ్యం కావాలి” అంటూ నినాదాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనంతుల రాము, కడారు మధు, గ్రామ శాఖ అధ్యక్షుడు బాలెబోయిన మహేష్, కస్తూరి వెంకటి, జిల్లా శ్రీను, వినకల్లు అశోక్, ముక్క నవీన్, మాదారపు చిన్న వెంకటేశ్వర్లు, బోల్లెద్దు చందు కుమార్, చేపూరి వెంకటేష్, అజయ్, షేక్ నాసిర్, కార్తీక్, రఫీ, ఆ దొడ్డ ఆదయ్య, కొడారు శ్రీకాంత్, వడ్డేపల్లి రామకృష్ణ, జిలాని పాషా తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలు అన్ని మర్చిపోయారు

**నిజామాబాదు, మే 03 (మీడియా టుడే ప్రతినిధి):**

తెలంగాణ లోని నిజామాబాద్ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి బిజెపి కార్యాలయంలో ఎంపీ అరవింద్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఎంపీ అరవింద్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలు ఆయన అన్ని మర్చిపోయారు .రైతులకు బోనస్ లేదు,మహిళలకు పావుల వడ్డీ, రుణమాఫీ, తులం బంగారం, 4000 పింఛను అన్ని కూడా ఆయన మర్చిపోయారు ఈరోజు సన్న బియ్యం ఇస్తుందంటే అది కేంద్రం లో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాత్రమే సాధ్యమైంది తెలియజేశాడు ఈనెల 10వ తేదీన హైదరాబాదులో పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారని ప్రజలు అధిక సంఖ్యలు తరలిరావాలని పిలుపునిచ్చారు తెలంగాణ లోని నిజామాబాద్ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో



రాబోయే రోజుల్లోనే బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుంది నిజామాబాద్ జిల్లా ప్రజలు బిజెపికి అత్యధిక మెజార్టీ ఇవ్వడం ఎంతో సంతోషదాయకం తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి గెలిచి మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర కి రావడం 10 తేదీన హైదరాబాదులో జరగబోయే సభకు అత్యధికంగా ప్రజలు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ బీజేపీ పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ధాన్యం తూకంలో పారదర్శకత పాటించాలి

### ఎమ్మెల్యే జీఎస్సార్ -ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పార దర్శకత పాటించాలని

### భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి / టేకుమట్ల మీడియా టుడే మే 03**

టేకుమట్ల మండలంలో రాఘవరెడ్డిపేట,వెల్లంపల్లి టేకుమట్ల గ్రామాల్లో పి.ఎ.సి.ఎస్ ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ద్వారానే లభిస్తుందన్నారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని, తేమ శాతం వచ్చిన తర్వాత మార్కెట్‌కు తరలించి మద్దతు ధర పొందాలన్నారు.తూకం విషయంలో ఎలాంటి లోపాలు జరగకుండా ప్రతీ ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి, రైతులకు న్యాయం చేయాలని కోరారు.230 లక్షల రూపాయల నిధులతో పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్.టేకుమట్ల మండలములో బోర్నపల్లి గ్రామంలో 50 లక్షల రూపాయలతో గట్టుమల్లన్న దేవాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.రామకృష్ణాపూర్ (వి) గ్రామంలో 20 లక్షల రూపాయలతో ఎస్సీ కాలనీ నుండి గర్మిళ్లపల్లి బీటీ రోడ్డు వరకు రైతుల వ్యవసాయ భూములకు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 60 లక్షల రూపాయలతో వెలిశాల (కిష్టయ్య పల్లి) నుండి రామకృష్టాపూర్ (వి) వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు 80 లక్షల రూపాయలతో వెలిశాల గ్రామము నుండి రాఘవపూర్ గుట్ట వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు– పెద్దంపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో రైతుల వ్యవసాయ భూములకు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సంబంధితశాఖ అధికారులు,మండలంలోని స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రత్న కుమార్

**కొత్తగూడెం మే 3( మీడియా టుడే):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం నందు జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ రిజిస్ట్రేషన్ నెంబర్ దీఖ ×ం 11/2025 ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాల పైన చర్చించి తీర్మానం చేయడమైనది. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ల సంక్షేమం, మరియు ఇతర సమస్యలపై కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రత్నకుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా మే 3 వ తేదీన “అంతర్జాతీయ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని” జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చింది. 1991 లో యునెస్కో సర్వసభ్య సమావేశం చేసిన తీర్మానం మేరకు ఈ దినోత్సవాన్ని మే 3 న ప్రతి ఏటా నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1993 లో తీర్మానం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా మే 3 న పత్రికా స్వేచ్ఛ దినోత్సవం గా నిర్వహించాలని పిలుపు ఇచ్చింది. పత్రికా స్వేచ్ఛకు, భావ ప్రకటనా స్వేచ్ఛ కు నేడు ఎదురవుతున్న సవాళ్లు, ప్రమాదాల గురించి పౌర సమాజానికి, ప్రభుత్వాలకు గుర్తు చేయడం, స్వేచ్ఛా పరిరక్షణకు పోరాడటం, మీడియా సంస్థల పై, సిబ్బంది పై పెరిగి పోతున్న నిర్బంధాలు, దాడులు, హత్యలు, గురించి సమాజం దృష్టిలో పెట్టడం, జర్నలిస్టుల భద్రత పై ప్రత్యేక చట్టం కోసం ఒత్తిడి తేవడం, వృత్తిలో ఆదర్శ ప్రాయ మైన కృషి చేసిన మహనీయులను గౌరవించుకోవడం, విధి నిర్వహణ లో అసువులు బాసిన పాత్రీకేయులను స్మరించుకోవడం వంటివి ఈనాటి దినోత్సవం లోని ముఖ్య అంశాలు. వివిధ దేశాలలో పత్రికా స్వేచ్ఛ స్థితి గతుల గురించి ఒక ఇండెక్స్ ను కూడా విడుదల చేస్తారు. మే 3 కోసం ప్రతి ఏటా యునెస్కో ఒక థీమ్ ను ప్రకటిస్తుంది.ఈ దినోత్సవానికి సంబంధించిన అంతర్జాతీయ స్థాయి కార్యక్రమం మే1 నుండి 3 వరకూ ఇథియోపియా రాజధాని అడిస్ అబాబా లో



జరుగుతోంది. జర్నలిజం లో విశేష కృషి చేసిన వ్యక్తికి గాని, సంస్థకు గానీ అవార్డ్ ను యునెస్కో అంద చేస్తుంది. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ను స్థాపించిన నవంబర్ 16 ను జాతీయ పత్రికా దినోత్సవంగా మన దేశం లో ప్రెస్ కౌన్సిల్ పిలుపు మేరకు నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో పాదమైన పాత్రికేయం స్వేచ్ఛ గా సమాజ శ్రేయస్సు పరిరక్షణలో గౌరవంగా ముందుకు సాగాలని కోరుకుంటూ మిత్రులు అందరికీ “అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ”దినోత్సవ శుభాకాంక్షలు సందర్భంగా పాత్రికేయ మిత్రులకు శుభాకాంక్షలు తెలిపిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు రత్నకుమార్, జిల్లా కార్యదర్శి సతీష్ ట్రెజరర్ గోపి, జిల్లా కమిటీ సభ్యులు బరిగెల భూపేష్, సతీష్, నాగయ్య, పోలయ్య కౌశిక్ సందీప్ రాజేశ్వరి రంజిత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవ్ పూర్ లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కోట రాజబాబుగౌడ్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే3:**

జిల్లాలోని మహాదేవ్ పూర్ మండల కేంద్రంలోనీ పిఎసి ఎస్ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కోట రాజబాబు గౌడ్ ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సర్పంచ్ హాసీనా భాను అక్బర్ ఖాన్, ఏఎంసి చైర్మెన్ పంతకాని తిరుమల సమ్మయ్య,డైరెక్టర్లు పోత రామకృష్ణ, ఈర్షద్, ఉప సర్పంచ్ శ్రీజ, వార్డు సభ్యులు, మాజీ సింగిల్ విండో చైర్మన్లు సల్ల తిరుపతి రెడ్డి, ఎనమంద్ర వామన రావు, జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శిలు,కుంభం స్వప్న,ఆకుతోట సుధాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# క్వారీ తవ్వకాలకు అనుమతులు ఉన్నా అడ్డుకుంటున్నారు

**బిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చినా,**

**బిఆర్ఎస్ నాయకులే అడ్డుకుంటున్నారు.**

**బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రామిరెడ్డి దౌర్జన్యం**

**యంత్రాలు ధ్వంసం, చంపేందుకు కుట్ర**

**దళితుడిని అనే నాపై కుట్ర చేస్తున్నారు.**

**క్వారీ యజమాని నల్లమారి మొగిలి ఆవేదన**



**జనగామ జిల్లా, పాలకుర్తి, మే 03, మీడియా టుడే న్యూస్:-**


క్వారీకి అనుమతులు ఉన్నా బిఆర్ఎస్ పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని క్వారీ యజమాని నల్లమారి మొగిలి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పాలకుర్తిలో నల్లమారి రమేష్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్వారీ నిర్వహణకు ప్రభుత్వం అనుమతి ప్రతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మొగిలి, రమేష్ లు మాట్లాడుతూ జనగామ జిల్లా దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామ రెవెన్యూ శివారులో గల 37 సర్వే నంబర్ లోగల 85 ఎకరాల భూమిలో రోహిత్ పాల్ మినరల్స్ క్వారీ తవ్వకాల కోసం 12 ఎకరాల భూమిని 2022 అక్టోబర్ 7న అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంతో పనులు ప్రారంభించామని తెలిపారు. 2022 అక్టోబర్ 19న క్వారీ పనులను అడ్డుకున్నారని వివరించారు. క్వారీ పనులను అడ్డుకోవడంతో పునరుద్ధరించేందుకు కోర్టును ఆశ్రయించడంతో 20 సంవత్సరాల వరకు అడ్డుకో రాదని కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో పనులను ప్రారంభించామని అన్నారు. క్వారీ పనులు ప్రారంభించడంతో ఈనెల 2 న దేవరపుల మండలానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రామిరెడ్డి 50 మంది అనుచరులతో క్వారీపై దాడి చేసి క్వారీకి ఉపయోగించే యంత్రాలను ధ్వంసం చేశారని, క్వారీలో పనిచేసే వ్యక్తులను చంపేందుకు కుట్రలు చేశారని, అందుబాటులో ఉంటే తనను చంపడానికి సిద్ధపడ్డారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చినప్పటికీ బిఆర్ఎస్ నాయకులే అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడికి ప్రభుత్వం క్వారీ పనులకు అనుమతులు ఇచ్చిందని అక్కసుతో అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీ పనులకు ఉపయోగించే 240 సామర్థ్యం గల ఇటాచిని, సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని వివరించారు. అన్ని రకాల అనుమతులు ఉన్నా క్వారీ పనులను అడ్డుకోవడంతో కోట్ల రూపాయలు నష్టపోయామని, అద్దెకు తీసుకువచ్చిన యంత్రాలకు అద్దే డబ్బులు చెల్లించాల్సి వస్తుందని అన్నారు. క్వారీ పనులను అడ్డుకోకుండా సజావుగా సాగేందుకు సహకరించాలని సూచించారు. క్వారీ పనులు ప్రారంభించకుండా అడ్డుకుంటే న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

### అదిలాబాద్ లో ఘనంగా

# హనుమాన్ శోభయాత్ర

### పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దంపతులు

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 03**



అదిలాబాద్ పట్టణంలోని రైతు బజార్ వెనకాల గల హనుమాన్ ఆలయం నుండి పట్టణ పురవీధుల గుండా హనుమాన్ భక్తుల శోభయాత్ర కార్యక్రమం ఘనంగా నిర్వాహించారు. అదిలాబాద్ పట్టణంలోని గోపాలకృష్ణ మట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ యోగానంద సరస్వతి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని ద్వారకా నగర్ ,భుక్తాపూర్ ,శివాజీ చౌక్ ,కూలిపుర , అశోక్ రోడ్ గుండా పట్టణంలోని రైతుబజార్ వెనకాల గల హనుమాన్ ఆలయం వరకు శోభయాత్ర నిర్వాహించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ పిఠాధిపతి, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ , మాట్లాడుతూ పట్టణంలోని హనుమాన్ ఆలయాల గుండా ఈ నగర సంకీర్తన చేయడం ద్వారా రామనామ సంకీర్తన చేస్తూ హనుమాన్ భక్తులు పట్టణంలో పాదయాత్ర చేస్తూ సంకీర్తనలు చేయడం జరిగింది అన్నారు . మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష రాముని ,హనుమంతుని యొక్క ఆశీర్వాదాలు అదిలాబాద్ పట్టణ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. అదిలాబాద్ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని , వర్షాలు సకాలంలో కురవాలని , పాడిపంటలు బాగా పండాలని ఆ భగవంతున్ని అమె వేడుకున్నారు.

# హనుమాన్ దేవాలయ పునః నిర్మాణానికి అంకురార్పణ

### స్వామివారికి పంచామృత అభిషేకం, హోమం

### శాస్త్రోక్తంగా క్రతువులు నిర్వహించిన వేద పండితులు



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే మే 03**

గణప సముద్రం సరస్సు కట్టపై కొలువైన శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ పునః నిర్మాణ పనులకు ఆదివారం అంకురార్పణ జరిగింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా అందులో భాగంగా స్వామివారి మూలవిరాట్ తరలింపుకు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలచార్యులు, గోవర్ధన లక్ష్మణ చారి, నమిలిగొండ రామకృష్ణ చారి, సముద్రాల శ్రీధరా చారి రాఘవాచారి ల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం ఆలయ ప్రాంగణంలో హోమం, న్యాసము, భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్టూరి రాధిక శ్రీనివాస్, రంగు విశ్వేశ్వర్ శైలజ దంపతులు ఉప సర్పంచ్ ఒరుగంటి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# WHO ప్రమాణాలకు అనుగుణంగా లేని ఆహార ఉత్పత్తులపై "ORS" దుర్వినియోగాన్ని నిషేధించడానికి 8 సంవత్సరాల పాటు పోరాటం చేస్తున్న హైదరాబాద్ డాక్టర్

**FSSAI ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ, బ్రాండింగ్‌లో/లేబుల్‌పై ఇప్పటికీ ORSను ఉపయోగిస్తున్నారు**

**-డాక్టర్ శివరంజని సంతోష్ - ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) సిఫార్సు చేసిన ఫార్ములాకు**

**అనుగుణంగా లేని పానీయాల లేబుళ్లపై, బ్రాండింగ్‌లో మరియు మార్కెటింగ్‌లో "ORS" అనే మందును ఇప్పటికీ ఉపయోగిస్తున్నారు.**







**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, మే 03:**

మీలో ప్రతి ఒక్కరూ మీ కుటుంబ సభ్యులతో c.org/4wzT58న4న్ ఈ పిటిషన్‌పై సంతకం చేయించి, మీ స్నేహితులను కూడా అలాగే చేయమని కోరుతూ పంచు కుంటే, ORS పేరుతో ఏ కంపెనీ కూడా తల్లిదండ్రులను మరోసారి మోసం చేయకుండా చూసే ఈ గొప్ప ఉద్యమంలో మీరు భాగం కావచ్చు. కనీసం ఆ అమాయక తల్లిదండ్రుల గురించి అయినా ఆలోచించండి! దయచేసి! దీని కోసం మీ సమయం నుండి 5 నిమిషాలు కేటాయించండి. దీనివల్ల మీరు ఏమీ కోల్పోరు,కానీ ఒక చిన్నారి ప్రాణాన్ని కాపాడవచ్చు. ప్రియమైన వారందరికీ,నేను ,డాక్టర్ శివరంజని సంతోష్,మీకు ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నాను. కెన్‌వ్యూ మరియు జేడజే జారీ చేసిన నోటీసును ఖండించడానికి, వారి నుండి ఏదైనా న్యాయపరమైన మద్దతు మొదలైనవి ఆశించి నేను ఐఏపీని సంప్రదించలేదు. ఆ కంపెనీలను నేను ఒంటరిగా ఎదుర్కోగలనంత బలంగా ఉన్నాను. గత రెండు దశాబ్దాలుగా తల్లిదండ్రులు ఓఆర్ఎస్ అని నమ్ముతున్న ఓఆర్ఎస్ఎల్ తో ఏమాత్రం పోలిక లేకుండా కొత్త ఉత్పత్తికి రీబ్రాండింగ్ చేయమని,కొత్త ఉత్పత్తి/ఈఆర్జెడ్ఎల్ మార్కెటిం గ్‌లో ఓఆర్ఎస్ఎల్ ను ఉపయోగించవద్దని,మరియు వీటిలో దేనినీ,ముఖ్యంగా సుక్రలోజ్ వంటి ఎన్ఎస్ఎస్ కలిగిన వాటిని,పిల్లల కోసం రోజువారీ హైడ్రేషన్ పానీయాలుగా ప్రచారం చేయవద్దని కెన్‌వ్యూను ఐఏపీ కోరాలని నేను కోరుకుంటున్నాను. ఐఏపీ కనీసం ఇప్పుడైనా ఇది చేయకపోతే,దాని పరువు కూడా మిగలదు. ఇది కంపెనీల నుండి నిధులు మరియు ఉచితాల కోసం ఈ దేశ పిల్లలకు వెన్నుపోటు పొడవడం లాంటిది! ఇది దూషణపూరిత సందేశమా అని మీ అందరినీ అడుగుతున్నాను?! నేను దూషించే వ్యక్తిని అని,నేను అవమానకరమైన భాషను ఉపయోగిస్తానని ×ూౠా అధ్యక్షురాలు IAP వర్గాలలో ఆ సందేశాన్ని వ్యాప్తి చేయడానికి చాలా కష్టపడుతున్నారు. క్షేత్రస్థాయిలోని చాలా మంది IAP సభ్యులు ఈ ఉద్యమానికి,నాకు మద్దతు ఇస్తున్నారు,కానీ నేను చేస్తున్న పనిలో నాకు వాణిజ్య ప్రయోజనాలు ఉన్నాయని,నేను సోషల్ మీడియా నుండి డబ్బు సంపాదిస్తున్నానని,మరియు ప్రజాదరణ కోసమే ఇదంతా చేస్తున్నానని ఇతంÁ IAP సభ్యులను తప్పుదోవ పట్టించడానికి అధ్యక్షురాలు మరియు ఆమె అనుచరులు కంకణం కట్టుకున్నారు. డబ్బు సంపాదించడం కోసం/ప్రజాదరణ పొందడం కోసం ఎవరూ బహుళజాతి కంపెనీలతో, ప్రభుత్వంతో,మరియు వారి సొంత వృత్తిపరమైన సంస్థతో సంవత్సరాల తరబడి పోరాడరనేది ప్రాథమిక ఇంగితజ్ఞానం. అలాగే,ఆ ??ఛానెల్ ఒక సోషల్ ఛానెల్ అయితే మరియు/లేదా ఎండార్స్‌మెంట్లు చేయకపోతే,సోషల్ మీడియా ద్వారా డబ్బు సంపాదించలేరనేది కూడా ప్రాథమిక ఇంగితజ్ఞానమే. మీరందరూ చూశారు 1. జాన్సన్‌డజాన్సన్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు కెన్‌వ్యూ నాకు జారీ చేసిన నోటీసును ఖండించడానికి ఐఏపీ అధ్యక్షురాలు మరియు ఆమె బృందం ఎలా నిరాకరించారో. 2. తమ ఓఆర్ఎస్ఎల్ పానీయాలు శాస్త్రీయమైనవని మరియు వాటిని పెడికాన్ లో ప్రదర్శించారని కెన్‌వ్యూ ఇచ్చిన పబ్లిక్ నోటీసును ఖండించడానికి ఐఏపీ అధ్యక్షురాలు ఎలా నిరాకరించారో. 3. ఇతర కృత్రిమ స్వీటెనర్ల గురించి ప్రస్తావించకుండా మరియు సుక్రలోజ్‌ను రోజూ వాడటం వల్ల కలిగే ప్రమాదాల గురించి తల్లిదండ్రులను హెచ్చరించకుండా, కేవలం సుక్రలోజ్ భద్రతపై మాత్రమే నొక్కిచెబుతూ ఓఆర్ఎస్ మరియు ఎలక్ట్రోలైట్లపై ఐఏపీ ఇచ్చిన వైఖరి ప్రకటన. 4. ఐఏపీ సమావేశాలకు కెన్‌వ్యూ నిధులు సమకూరుతూనే ఉందని, మరియు నేను పదేపదే మెయిల్స్ పంపినప్పటికీ జాన్సన్‌డజాన్సన్/కెన్‌వ్యూ వారి అధిక చక్కెర పానీయాల బ్రాండింగ్ నుండి ఓఆర్ఎస్ ను తొలగించమని ఐఏపీ వారిని ఎన్నడూ అడగలేదని కూడా మీకు తెలుసు. 5. ఇప్పుడు, ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆదేశం తర్వాత, క్షేత్రస్థాయి వాస్తవాలు తెలియకుండా, దేనిపైనైనా ఓఆర్ఎస్ అని ఉంటే అది ఓఆర్ఎస్ అనే వీడియోలను ఐఏపీ అధ్యక్షురాలు పంచుకుంటున్నారు. లేదు. అది నిజం కాదు. ఖీూూూ× ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ, బ్రాండింగ్‌లో/లేబుల్‌పై ఇప్పటికీ ORSφ ఉపయోగిస్తున్న రెండు బ్రాండ్‌ల ఫోటోలను పంచుకుంటున్నాను. వస్తాను ఇప్పటికీ ూ=ూూ యొక్క కొత్త రూపంగా మార్కెటింగ్ చేస్తున్నారు, ఇది కూడా FSSAI ఉత్తర్వులను ఉల్లంఘించడమే. ఔనూ సిఫార్సు చేసిన ఫార్ములా ORS అయితే తప్ప,ఏ పానీయాల లేదా ప్యాక్‌ల లేబుళ్లపై »ORSµను ఉపయోగించకూడదని తన నిబద్ధతకు కట్టుబడి ఉన్న ఏకైక శిశువైద్యురాలిని అణగదొక్కడానికి, మరియు ఆ కంపెనీని కాపాడటానికి IAP అధ్యక్షుడు ఎందుకంత తీవ్రంగా ప్రయత్నిస్తున్నారో నాకు ఆశ్చర్యంగా ఉంది. పిల్లలకు, వృద్ధులకు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు, మరియు అందరికీ అది ఎంత ముఖ్యమో మీ అందరికీ తెలుసు కదా!

# సంగారెడ్డిలో కార్మికులకు ఈఎస్ఐ డిస్పెన్సరీ త్వరలో ప్రారంభం



**సంగారెడ్డి,మీడియా టుడే, మే 2:**

సంగారెడ్డి పట్టణం మరియు పరిసర ప్రాంతాల పరిశ్రమల కార్మికులకు త్వరలోనే ఈఎస్ఐ డిస్పెన్సరీ సేవలు అందుబాటులోకి రానున్నాయి. టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి వినతి మేరకు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి ఈ డిస్పెన్సరీని మంజూరు చేశారు.

**ఆర్‌డబీ క్వార్టర్స్‌లో ఏర్పాటు**

డిస్పెన్సరీ ఏర్పాటుకు బైపాస్ రోడ్‌లో ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న వినియోగంలో లేని ఆర్‌డబీ క్వార్టర్స్‌ను కేటాయించారు. గత కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

**స్వంత నిధులతో మరమ్మతులు**

డిస్పెన్సరీ ఏర్పాటు కోసం అవసరమైన మరమ్మత్తుల పనులకు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి రూ.8 లక్షల స్వంత నిధులను కేటాయించారు. ప్రస్తుతం భవన మరమ్మత్తులు వేగంగా కొనసాగుతున్నాయి.

**10 బెడ్స్, 20 మంది సిబ్బంది**

ఈ డిస్పెన్సరీలో 10 బెడ్స్, సుమారు 20 మంది సిబ్బంది ఉండనున్నారు. అవసరమైన ల్యాబ్ సదుపాయాలు, మందులు అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జగ్గారెడ్డి అధికారులకు సూచించారు.

**త్వరలో ప్రారంభం**

మరమ్మత్తు పనులు పూర్తయ్యిన వెంటనే కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. సంగారెడ్డి పరిసర ప్రాంతాల్లోని వేలాది కార్మికులకు ఈ సేవలు ఉపయోగపడనున్నాయని పేర్కొన్నారు. ఇతరులు పాల్గొన్నారుకార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ నాయకులు జార్జ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం సాగుకు సిద్ధం

### విత్తనాలు, ఎరువుల లభ్యతపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 03**


ఆదిలాబాద్ జిల్లాలోని రైతాంగానికి 2026 వానాకాలం సీజన్‌కు సంబంధించి విత్తనాలు, ఎరువుల లభ్యతపై ఎటువంటి ఆందోళన అవసరం లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. మే 2, 2026 నాటికి జిల్లాలోని వివిధ విత్తన డీలర్ల వద్ద 1,24,700 పత్తి విత్తన ప్యాకెట్లు, 900 క్వింటాళ్ల సోయాబీన్ విత్తనాలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లా అవసరాలకు మించి పత్తి, సోయాబీన్ విత్తనాలను సరఫరా చేసేందుకు విత్తన కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని, వచ్చే వారం రోజుల్లో అన్ని విత్తన దుకాణాలకు పూర్తిస్థాయిలో నిల్వలు చేరుకుంటాయని వివరించారు. ఎరువుల విషయంలో జిల్లా యంత్రాంగం పక్కా ప్రణాళికతో ఉందని, ప్రస్తుతం జిల్లాలోని ప్రైవేట్ దుకాణాలు, మార్కెట్ యార్డుల్లో కలిపి మొత్తం 6,565 మెట్రిక్ టన్నుల యూరియా, 381 మెట్రిక్ టన్నుల డి.ఏ.పి, 13,759 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సాగు సమయానికి ఎరువుల కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. ఇదే క్రమంలో రైతులు విత్తనాల కొనుగోలు విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, కేవలం గుర్తింపు పొందిన అధికృత డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేసి తప్పనిసరిగా రశీదు పొంది పంట కాలం ముగిసే వరకు దానిని భద్రపరుచుకోవాలని కోరారు. రాత్రి సమయాల్లో గ్రామాల్లోకి వచ్చి విక్రయించే లూజ్ విత్తనాలను కొని మోసపోవద్దని, ఎవరైనా అక్రమ విక్రయాలకు పాల్పడితే వెంటనే వ్యవసాయ లేదా పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా నిషేధిత బీటీ-3 విత్తనాలు, గ్లైఫోసేట్ వంటి గడ్డి మందుల వాడకం, విక్రయం చట్టరీత్యా నేరమని కలెక్టర్ హెచ్చరించారు. రైతులు తమ ప్యాకెట్లపై ఉన్న వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైతే జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నంబర్ 8977742854 ను సంప్రదించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# సినీగేయ రచయిత చంద్రబోస్ అన్న గుండెపోటుతో మృతి

### చల్లగరిగలో విషాదఛాయలు

**భూపాలపల్లి / చిట్యాల మీడియా టుడే మే 03**

ప్రముఖ సినీగేయ రచయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత కనుకుంట్ల చంద్రబోస్ సోదరుడు కనుకుంట్ల రాజేందర్(60) ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతితో జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చల్లగరిగ గ్రామానికి చెందిన కనుకుంట్ల నరసయ్య మధునమ్మ దంపతులకు రాజేందర్, కోటి, చంద్రబోస్ అను ముగ్గురు కుమారులు ఉండగా, పెద్ద కుమారుడు రాజేందర్ గతంలో కండక్టర్ గా పనిచేశారు. అదేవిధంగా గత ప్రజారాజ్యం పార్టీలో కొద్ది రోజులు పని చేశారు. అనంతరం రాజకీయాలకు దూరంగా ఉంటున్న రాజేందర్ బిజినెస్ పనులు చూసుకుంటున్నాడు. ఈ క్రమంలో రాజేందర్ మరణం ఆయన కుటుంబ సభ్యులను, సన్నిహితులను దిగ్భ్రాంతికి గురిచేసింది. అన్నమయ్య జిల్లా కలికిరి మండల కేంద్రంలో ఉన్న తన స్నేహితుడిని కలిసేందుకు రాజేందర్ శనివారం అక్కడికి చేరుకున్నారు. రాత్రి తన స్నేహితుడి ఇంట్లోనే బస చేసిన ఆయన, ఆదివారం ఉదయం ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గుండెలో నొప్పిగా ఉందని చెప్పడంతో స్నేహితులు తక్షణమే స్పందించి ఆయనను స్థానిక ప్రైవేటు




ఆసుపత్రికి తరలించారు.

ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న సమయంలోనే రాజేందర్ పరిస్థితి విషమించింది. వైద్యులు శ్రమించినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆయన తుదిశ్వాస విడిచినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న చంద్రబోస్ కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. రాజేందర్ మృతి పట్ల సినీ ప్రముఖులు, చంద్రబోస్ అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. రాజేందర్ మృతితో స్వగ్రామమైన చల్లగరిగలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్డ్ అవార్డు గ్రహీత అయిన చంద్రబోస్ పెద్ద సోదరుడు రాజేందర్ మృతితో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆస్కార్ అవార్డు పొందిన చంద్రబోస్ కు స్వగ్రామమైన చల్లగరిగలో ఇటీవలే గ్రామస్తులు ఘనంగా సన్మానించిన విషయం తెలిసిందే. కాగా ఆ వేడుకల్లో రాజేందర్ ముందు వరుసలో ఉండి స్థానికంగా ఏర్పాట్లను పరిశీలించి కార్యక్రమాన్ని సక్సెస్ చేశారు. చంద్రబోస్ కు సంబంధించిన అన్ని విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకునే సోదరుడు ఆకస్మికంగా మృతి చెందడం ఆ కుటుంబం కన్నీటిసంద్రంలో మునిగింది. సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

మీడియా టుడే
సోమవారం, మే 04, 2026

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీశాసనసభ్యులుగండ్ర దంపతులు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే మే3:**
జిల్లాలోనిచిట్యాల మండలం పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి గారి సోదరుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శ్రావ్య వివాహ వేడుకల్లో పాల్గొన్ని నూతన వధూ వరులను ఆశీర్వదించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి.మాదారపు సుగుణ నర్సింగ రావు మనుమరాలి వివాహ వేడుకలో, కాడపాక మొగిళి - సునీత కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

# నైన్ వాట్స్ బ్యాటరీ పేలి బాలుడి చేతి వేళ్ళు తెగిపడ్డాయి




**మెదక్ జిల్లా (మీడియా టుడే) మే 3**
మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది .శివతేజ అనే 10 సంవత్సరాల చిన్నారి బాలుడు ఆడుకుంటుండగా నైన్ ఓల్స్ హెచ్ డబ్ల్యు బ్యాటరీ పేలి చేతివేళ్లు తెగిపడ్డాయి. బర్త్డే ఫంక్షన్ లో ఉపయోగించే ఫైర్ కోసం వాడే పరికరం పేలడంతో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనతో ఒక్కసారి ఆ కుటుంబీకులు ఆందోళన చెందారు వెంటనే బాలునికి హైదరాబాదులోని ఆసుపత్రికి తరలించారు శివంపేట మండల కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది ఘటనతో ఒక్కసారిగా కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అమ్ముకున్నాయి. 10 సంవత్సరాల చిన్నారి శివతేజ ఆడుకుంటుండగా ఈ బ్యాటరీ పేలినట్లు స్థానికులు తెలిపారు. ఘటనతో ఒక్కసారిగా చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం అయింది సమ్మర్ హాలిడేస్ సందర్భంగా పిల్లలు బయట ఆడుకుంటున్న సమయంలో చేతిలోని బ్యాటరీ పేలినట్లు స్థానికులు తెలిపారు తనతో మండల వ్యాప్తంగా తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సశీఘటన తో చిన్నారి శివతేజ చేతి వేళ్ళు తెగిపడి భయానక పరిస్థితులు ఏర్పడ్డాయి.

# సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ కరీం కుటుంబాన్ని పరామర్శించిన. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క




**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ మే 03**
సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ కరీం సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం పట్ల టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఆమె ఉట్నూర్ మండల కేంద్రంలోని సయ్యద్ కరీం నివాసానికి శనివారము వెళ్లి ఆయనను మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సుగుణక్క కుటుంభ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నేడు కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం

### ఇన్చార్జ్ సబ్ కలెక్టర్ హరికృష్ణ

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే**
మే3:4వ తేదీ సోమవారం నుండి కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ సబ్ కలెక్టర్ హరికృష్ణ తెలిపారు.ప్రభుత్వం కలెక్టరేట్ తో పాటు రెవెన్యూ డివిజనల్ స్థాయిలోప్రజావాణినిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో కాటారం డివిజన్ లో ప్రజావాణి నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు వారి యొక్క సమస్యలకు సంబంధించిన అంశంపై లిఖిత పూర్వక దరఖాస్తు ఇవ్వాలని ఆయన తెలిపారు.

# రేగోడ్, పెద్ద శంకరంపేటలో అక్రమ మద్యం రాజ్యం

**గల్లీ గల్లీ బెల్ట్ షాపుల జాలం! - కోడి కూయకముందే తెరుచుకుంటున్నబెల్ట్ దుకాణాలు**

**- అధికారుల మౌనం వెనుక మామూలు మత్తు?**

**ఆప్కారి శాఖ అధికారులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుంది వ్యవహారం**



**రేగోడ్ :** రేగోడ్, పెద్ద శంకరంపేట మండలాల్లో అక్రమ మద్యం వ్యాపారం అదుపుతప్పుతోంది. గ్రామాలు, తాండాలలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా విస్తరించి, మద్యం ఏరులై పారుతోంది. ఎక్కడ చూసినా ఇళ్లలోనే బార్ల తరహాలో మద్యం అందుబాటులో ఉండటం ఆందోళన కలిగిస్తోంది.నిబంధనల ప్రకారం వైన్ షాపులు, బార్లు సమయపాలన పాటించాల్సి ఉండగా, బెల్ట్ షాపులు మాత్రం 24 గంటలూ తెరుచుకుని అక్రమ విక్రయాలు జరుపుతున్నాయి. కోడి కూయకముందే ప్రారంభమయ్యే ఈ దుకాణాలు అర్ధరాత్రి దాకా నిరభ్యంతరంగా కొనసాగుతున్నాయి.గ్రామాల్లోనే కొద్దిపాటి అదనపు ధర చెల్లిస్తే ఏ బ్రాండ్ మద్యం అయినా సులభంగా లభిస్తోందని స్థానికులు చెబుతున్నారు. క్వార్టర్పై రూ.10 నుంచి రూ.20 వరకు అదనంగా వసూలు చేస్తూ అక్రమంగా దోపిడీ జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి.ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటే... బెల్ట్ షాపుల్లోనే సిట్టింగులు ఏర్పాటు చేసి, బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లెట్ వంటి ఆహార పదార్థాలు అందిస్తున్నారు. దీంతో యువత మద్యం వైపు మరింతగా ఆకర్షితమవుతున్నారు.వైన్ షాపుల నుంచే ఆటోలు, ద్విచక్ర వాహనాలపై కాటన్ల కొద్దీ మద్యం బెల్ట్ షాపులకు తరలిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్సైజ్ శాఖ పూర్తిగా నిద్రావస్థలో ఉందని ప్రజలు మండిపడు తున్నారు.ఇంకా, కర్ణాటక నుంచి కల్తీ మద్యం తెచ్చి విక్రయిస్తున్నారన్న ప్రచారం స్థానికుల్లో భయాందోళనలకు దారితీస్తోంది. ఇలాంటి మద్యం వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడే ప్రమాదం ఉన్నప్పటికీ అధి కారులు చర్యలు తీసు కోవడం లేదని ఆరోపణలు వినిపి స్తున్నాయి.ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించినా పోలీసు, ఎక్సైజ్ అధికారులు ఫోన్లు కూడా లిఫ్ట్ చేయరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామూళ్ల పేరుతో అక్రమాలకు అండగా నిలుస్తున్నారన్న అనుమానాలు బలపడుతున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని బెల్ట్ షాపుల దందాను అరికట్టాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు లో కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, మే 3 :** ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో భాగంగా నియోజకవర్గం వ్యాప్తంగా నూతన దేవాలయాల నిరా ్మణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని పంచముఖి హనుమాన్ దేవాలయం ఎదురుగా నూతనంగా నిర్మించ తలపెట్టిన కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో 220 కి పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

# ఉప్పల్ పరిధిలో భారీ అభివృద్ధి వేగం

**చిల్కానగర్--బీరప్పగడ్డలో రూ.1.12 కోట్ల సిసి రోడ్ల పనులకు శ్రీకారం**

**ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు లక్ష్యం**

**రేపు ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**




ఉప్పల్, మే 3 (మీడియా టుడే ప్రతినిధి):
ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతున్నాయి. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో చిల్కానగర్ మరియు బీరప్పగడ్డ డివిజన్‌లలో రూ.1 కోటి 12 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు రేపు (మే 4) ఉదయం శంకుస్థాపన మరియు ప్రారంభ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మా రెడ్డి, చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హాజరుకానున్నారు.కార్యక్రమం ఉదయం 8 గంటలకు పిస్తా హౌస్ వద్ద ప్రారంభమై, అనంతరం బీరప్పగడ్డలో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. మసీదు ఎదురుగల్లీ నుండి రామాలయం వెనుక మెట్ల వరకు రూ.20 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనుండగా, బస్తీ దవాఖాన నుండి అక్రమ ఇంటి వరకు రూ.21 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభించనున్నారు.అలాగే బీరప్పగడ్డ రామాలయం నుండి బీరప్ప ఆలయం వరకు, ఏఆర్కే రెసిడెన్సీ నుండి సత్యనారాయణ ఇంటి వరకు రూ.40 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించనున్నారు.ఇదే కార్యక్రమంలో భాగంగా చిల్కానగర్‌లో సకినాల ప్రసాద్ ఇంటి నుండి చౌరస్తా వరకు రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు కూడా ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కోరారు.

# వ్యవసాయ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**రేపటినుండి డివిజన్ స్థాయిలలో ప్రజావాణి నిర్వహణపై సమగ్ర ప్రణాళిక ద్వారా చర్యలు**

**జిల్లాలో పటిష్టంగా జన గణన చేపట్టాలి - మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**



**మీది జిల్లా ( మీడియా టుడే ) ప్రతినిధి మే 3**
వ్యవసాయ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని లిప్రజల సమస్యల సత్వర పరిష్కారమే దిశగా రేపటి నుండి డివిజన్ స్థాయి ప్రజావాణి నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నట్టు, జనగణన సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వ్యవసాయ వారోత్సవం, డివిజన్ సాయి ప్రజావాణి ప్రజావాణి, జనగణన నిర్వహణ ఈ అంశాలపై అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులు, వ్యవసాయ అధికారులు, ఆర్డీవోలతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జనగణన సమర్థవంతంగా నిర్వహించాలని రేపటినుండి నిర్వహించే వ్యవసాయ వారోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.. ప్రతిరోజు షెడ్యూల్ వారీగా వ్యవసాయ అధికారులు సమగ్ర కార్యాచరణ ద్వారా ముందుకు పోవాలన్నారు. జన గణనకు సంబంధించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు. డివిజనల్ స్థాయి ప్రజావాణిపై ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ప్రజావాణి" కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే రేపటినుండి డివిజన్ స్థాయి ప్రజావాణిలి ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడమైనదని అని అన్నారు.ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రతి సోమవారం జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజావాణి నిర్వహించడం జరుగు తుందన్నది అందరికీ తెలిసిన విషయమైనప్పటికి రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్డీవో కార్యాలయాలలో కూడా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు జిల్లా స్థాయిలో. డివిజన్ స్థాయి అధికారులు డివిజన్ స్థాయిలో జరిగే ప్రజావాణికి తప్పనిసరిగా హాజరై, ప్రజల వినతులను స్వీకరించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజల ఫిర్యాదులను ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి, ప్రతి వినతికి ప్రత్యేక ధృవీకరణ నంబర్ కేటాయించ బడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అందిన ఫిర్యాదులను 30 రోజులలోపు పరిష్కరించి, తీసుకున్న చర్యల నివేదికలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.ప్రజలు తమ ఫిర్యాదుల స్థితిని ఆన్‌లైన్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు.జిల్లా కలెక్టరేట్ మరియు రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో డివిజన్ స్థాయిలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని, అధికారులు ప్రజల పట్ల నిబద్ధత తో వ్యవహరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**రాయికల్-మీడియా టుడే-మే 3:**
అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన ధ్యానవేణి భీమక్క ఎర్రయ్య, మోత్కురి ప్రమీల- కీ.శే లక్ష్మణ్ దంపతుల ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు ఆదివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. అనంతరం చీర కానుకగా అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, సర్పంచ్ బెజ్జంకి మోహన్, నాయకులు రవీందర్ రావు, సుర విజయ్, ముఖీద్, రాజేష్, భీతి మోహన్ రెడ్డి, గుజ్జుల మోహన్ రెడ్డి, దొంగ గంగారెడ్డి, సత్తయ్య, నారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సమరీతిలో లేని ఇచ్చిపుచ్చుకోవడాలు!



అమెరికా, భారత్‌ల మధ్య వాణిజ్య చర్చలు ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చాయి. ఉభయ దేశాల ప్రభుత్వాలు 2026 ఫిబ్రవరి 6న ఒక సంయుక్త ప్రకటన జారీ చేశాయి. 'అది ఏమిటి?'. ఇది ఆ సంయుక్త ప్రకటనకు యోగ్యమైన ప్రశ్న. ఆ సంయుక్త ప్రకటన అంతులేని ఊహాగానాలను పురిగొల్పింది. దానిపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భారత ప్రభుత్వం వాణిజ్య ఒప్పందం వివరాలను విపులంగా వెల్లడించకపోవడం వల్ల ఆ అనుమానాలు పెరిగాయేగానీ తొలగిపోలేదు, తగ్గలేదు. ఉభయ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఎలా ఉండాలనే విషయాన్ని ప్రభావదాయకంగా నిర్ణయించిందీ, నిర్దేశించిందీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నది నిరాకరించలేని వాస్తవం. కనుక ఆ సంయుక్త ప్రకటనలోని అంశాలు అమెరికాకు ఆందోళన కలిగించక పోవచ్చు గానీ భారత్‌కు తప్పకుండా కలవరం కలిగిస్తున్నాయి. ఉభయ దేశాల మధ్య వాణిజ్య చర్చలలో పాల్గొన్న భారత్ ప్రతినిధులు గత ఏడాది తాము అమెరికాతో ఒక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే విషయమై సంప్రదింపులు జరుపుతున్నామని పదే పదే ప్రకటించారు. సమీప భవిష్యత్తులోనే అమెరికాతో ఒక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదరనున్నదని భారత వాణిజ్య మంత్రి స్వయంగా అనేక మార్లు చెప్పారు. 2025 సంవత్సరాంతంలోగానే ఇండో--అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తప్పక ఖరారు అవుతుందని కూడా ఆయన ప్రకటించారు. తీరా కొద్దిరోజుల క్రితం సంయుక్త ప్రకటన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కాదు. అది ఒక మధ్యంతర ఒప్పందం కూడా కాదు; అది ఒక మధ్యంతర ఒప్పందానికి ఒక చట్రం మాత్రమే. కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నాం సుమా! సంయుక్త ప్రకటన జారీ అయిన తరువాత అమెరికా --భారత్ వాణిజ్య ఒప్పందం పరస్పర ప్రయోజనకరమని ఇరు పక్షాలూ ప్రకటించాయి. ఈ వాదన పాఠకుని ఇంగితాన్ని అవమానపరచడమే. సంయుక్త ప్రకటనను పైపైన పరిశీలించినా సదరు ఒప్పందం పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికన లేనే లేదని స్పష్టమవుతుంది. ఇప్పుడు ఆ సంయుక్త ప్రకటనను నిశితంగా చూద్దాం: అమెరికా పారిశ్రామిక సరుకులు, ఆహార, వ్యవసాయ ఉత్పత్తులలో చాలా వాటిపై భారత్ సుంకాలను పూర్తిగా తొలగిస్తుంది లేదా గణనీయంగా తగ్గిస్తుంది. ఇందుకు అనుగుణంగా భారత్ ఎగుమతులపై విధించే సుంకాలను అమెరికా (2025 ఏప్రిల్ 2న విధించిన 25 శాతం నుంచి) 18 శాతానికి తగ్గిస్తుంది. జౌళి ఉత్పత్తులు, వస్త్రోత్పత్తులు, చర్మ ఉత్పత్తులు, పాదరక్షలు, ప్లాస్టిక్స్, రబ్బర్, సేంద్రియ రసాయనాలు, గృహాలంకరణ సామగ్రి, చేతి వృత్తుల ఉత్పత్తులు, నిర్దిష్ట యంత్రాలు మొదలైన భారతీయ సరుకులపై అమెరికా సుంకాలు 18 శాతానికి తగ్గనున్నాయి. మధ్యంతర ఒప్పందాన్ని విజయవంతంగా అమలుపరచిన తరువాత జెనరిక్ ఫార్మాస్యూటికల్స్, ముత్యాలు, వజ్రాలు, విమానాల విడిభాగాలు మొదలైన వాటిపై సుంకాలను అమెరికా తొలగిస్తుంది. భారత్ సుంకాలు పూర్తిగా తొలగించవలసి ఉండగా అమెరికా 18 శాతం సుంకాలు విధిస్తుంది-- ఇందులో సుంకాలు పరస్పర ప్రయోజనకరంగా ఉండేందుకు దోహదం చేసేది ఏమైనా ఉన్నదా?! అమెరికా వైద్య పరికరాల వాణిజ్యంలోను, అమెరికా ఐసీటీ సరుకుల విషయంలో పరిమితులతో కూడిన లైసెన్సింగ్ విధానం రద్దు చేసేందుకు సుదీర్ఘకాలంగా ఉన్న అవరోధాలను తొలగించేందుకు భారత్ అంగీకరించింది. అమెరికా ఆహార, వ్యవసాయోత్పత్తుల ఎగుమతులపై సుంకాలేతర అవరోధాలను తొలగించేందుకు కూడా భారత్ అంగీకరించింది. అయితే ఇందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవల్సిన బాధ్యత అమెరికాకు లేదు. సుంకాలేతర అవరోధాలను తొలగించడం భారత్ తప్పనిసరి బాధ్యత కాగా అటువంటి బాధ్యత అమెరికాకు లేదు! ఇది ఎలా పరస్పర ప్రయోజనానికి తోడ్పడుతుంది?; రాబోయే అయిదు సంవత్సరాలలో భారత్ 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ఇంధన ఉత్పత్తులు, విమానాలు, విమాన విడిభాగాలు, విలువైన లోహాలు, టెక్నాలజీ ఉత్పత్తులు, కోకింగ్ కోల్ (ఉక్కు తయారీలో ఉపయోగించే బొగ్గు)ను కొనుగోలు చేస్తుంది. గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు, డేటా సెంటర్స్‌లో ఉపయోగించే ఇతర ఉపకరణాలు మొదలైన టెక్నాలజీ ఉత్పత్తుల వాణిజ్యాన్ని ఉభయ దేశాలు గణనీయంగా పెంపొందించుకున్నాయి. ప్రస్తావిత సరుకులు అన్నీ అమెరికా ఎగుమతులేకానీ, అమెరికా కొనదలుచుకున్న భారత్ ఉత్పత్తులు కావు. ఇటువంటి ఏకపక్ష వాణిజ్యం పరస్పర లబ్ధినిస్తుందా? సంయుక్త ప్రకటనతో పాటు జారీ చేసిన ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో భారత్ చేపట్టనున్న 'ప్రధాన చర్యల' గురించి అమెరికా అధ్యక్షుడు ప్రస్తావించారు. రష్యా నుంచి చమురు ప్రత్యక్ష, పరోక్ష కొనుగోళ్లను నిలిపివేసేందుకు, అమెరికా ఇంధన ఉత్పత్తుల కొనుగోళ్లకు, అమెరికాతో మధ్యంతర ఒప్పంద చట్రాన్ని రక్షణ రంగంలో సహకారానికి కూడా విస్తరింపజేసేందుకు భారత్ కట్టుబడి ఉన్నది. ఈ కారణంగా 2025 ఆగస్టు 6న భారత్ తనపై విధించిన 25శాతం అదనపు సుంకాన్ని ఉపసంహరించుకునేందుకు అమెరికా అధ్యక్షుడు నిర్ణయం తీసుకున్నారు. మూడు కీలక అంశాలలో భారత్ నుంచి హామీ పొంది, అందుకు ప్రత్యుపకారంగా అమెరికా ఎటువంటి సానుకూల నిర్ణయాలు తీసుకోపోవడం పరస్పర ప్రయోజనకర సూత్రానికి అనుగుణంగా ఉన్నదా? రష్యా నుంచి చమురు ప్రత్యక్ష లేదా పరోక్ష కొనుగోలును భారత్ పునఃప్రారంభిస్తే భారతీయ సరుకులపై 25శాతం దండనాత్మక సుంకం విధింపుతో సహా అదనపు కఠిన చర్యలు చేపట్టే విషయాన్ని అమెరికా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది: ఇది బెదిరింపు కాదా? 2026 ఫిబ్రవరి 6న ఉభయదేశాలు అంగీకరించిన వాణిజ్య ఒప్పందం రష్యా చమురు అనే నిర్దిష్ట అంశంపై ఆధారపడి ఉన్నది. భారత్ ఎట్టి పరిస్థితులలోను రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకూడదు. అని అమెరికా నిర్దేశించింది. దాన్ని భారత్ అంగీకరించింది. అమెరికా బెదిరింపు, భారత్ విధేయత మధ్య పరస్పర ప్రయోజనాలకు తోడ్పడేది ఏమైనా ఉన్నదా? 2025 ఏప్రిల్ 2న భారతీయ సరుకులపై అమెరికా సుంకాలు 3శాతంగా మాత్రమే ఉన్నాయి. భారత్‌కు ద్వైపాక్షిక వాణిజ్య మిగులు సమకూరుతున్నందున డోనాల్డ్ ట్రంప్ తన ఎమర్జెన్సీ అధికారాలను ఉపయోగించి భారత్ ఎగుమతులపై సుంకాలను 25శాతానికి పెంచారు. ఇప్పుడు వాటిని 18శాతానికి తగ్గించారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత భారత్ సహా వివిధ దేశాలపై విధించిన ప్రతీకార సుంకాల చట్టబద్ధత అంశం ఇప్పుడు అమెరికా సుప్రీంకోర్టు విచారణలో ఉన్నది. సుంకాల పెంపుదల రాజ్యాంగ విరుద్ధమని అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే భారత్‌కు ఎనలేని మేలు జరుగుతుంది. సుంకాల విషయంలో పూర్వ స్థితిని ఉభయ దేశాలు పునరుద్ధరించవలసి ఉంటుంది. భారత్‌కు ఎటువంటి ప్రయోజనకర రాయితీలు ఇవ్వకుండానే అమెరికా మన నుంచి అనేక రాయితీలను సాధించుకున్నది. ఇదేమి ఇచ్చిపుచ్చుకోవడం? ఆదాన ప్రదానాలు అసమ రీతిలో ఉండడం న్యాయబద్ధమేనా? ఉక్కు, అల్యూమినియంలపై సుంకాలు 50శాతం నిలిచిపోతాయి, ఆటోమొబైల్స్ విడిభాగాలపై సుంకాలు 25శాతంగా ఉండిపోతాయి. అయితే అమెరికా పారిశ్రామిక వస్తువులు, వ్యవసాయ ఉత్పత్తులు, ఎర్ర జొన్నలు, సోయాబీన్ ఆయిల్, వైన్స్, ఇంకా ఆటోమొబైల్స్, ఎర్ర జొన్నలు, హై--ఎండ్ మోటార్ సైకిల్స్ మొదలైన వాటిపై ఆ దేశం బాగా ప్రయోజనకరమైన రాయితీలను ఇస్తుందని అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాల నిపుణుడు అజయ్ శ్రీవాస్తవ ఎత్తి చూపడం గమనార్హం. రాబోయే అయిదేళ్ల కాలంలో భారత్ 500 బిలియన్ డాలర్లు వెచ్చించి అమెరికా నుంచి కొనుగోలు చేసేది ఏమిటి? ఇదొక పెద్ద ప్రశ్న. అంతేకాదు, చిక్కు ప్రశ్న కూడా, సందేహం లేదు. ఈ 500 బిలియన్ డాలర్ల కొనుగోళ్లతో ప్రస్తుతం అమెరికాతో భారత్‌కు సమకూరుతున్న స్వల్ప వాణిజ్య మిగులు సైతం హరించుకుపోగలదు. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఆసరా అయ్యే అమెరికన్ సరుకులు తక్కువే కనుక అమెరికా నుంచి మనం పెద్ద ఎత్తున విమానాలు, సైనిక సామగ్రి, అమెరికా చమురు మొదలైనవాటిని హైయర్ ల్యాండెడ్ కాస్ట్ (ఒక వస్తువు తయారైన ప్రదేశం నుంచి మీ వినియోగానికి వచ్చే దాకా అయ్యే మొత్తం ఖర్చు ఎక్కువగా ఉండడం. ఈ కారణంగా ఆ వస్తువు ధర సాధారణంగా అత్యధికంగా ఉంటుంది)తో కొనుగోలు చేయడం మనకు అనివార్యమవుతుంది. కొన్న తరువాత వాటిని ఏమి చేయాలో ఎవరైనా చెప్పగలరా?!

## 'విద్యా హక్కు' ఇకనైనా అమలవుతుందా?




'విద్యా హక్కు' ఇకనైనా సుప్రీంకోర్టు ఇటీవల ఒక చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. 'ఒక ఆటో డ్రైవర్ లేదా వీధి వ్యాపారి బిడ్డ, ధనవంతుల బిడ్డతో కలిసి పాఠశాలలో ఒకే బెంచీపై కూర్చోవడం అనేది సహజమైన, నిర్మాణాత్మకమైన ప్రక్రియగా మారాలి. ఇది కేవలం ఒక సంక్షేమ పథకం కాదు. ఆర్టికల్ 21ఏ, 39(ఎఫ్) కింద దేశం చిన్నారులకు ఇచ్చిన హక్కు' అని కోర్టు పేర్కొంది. కులం, తరగతి లేదా ఆర్థిక స్థితిగతుల ఆధారంగా ఉండే 'అనుమానాస్పద గుర్తింపులను' పక్కన పెట్టి, విద్యార్థులు ఒకరితో ఒకరు మమేకంగా ఉండటానికి సెక్షన్ 12 దోహదపడుతుందని ధర్మాసనం వివరించింది. ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలు ఒకటవ తరగతిలో కనీసం 25శాతం సీట్లు ఉచిత విద్య కోసం సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు తప్పనిసరిగా కేటాయించాలి. విద్యాహక్కు చట్టం అమలుచేయని రాష్ట్రాలు, ముఖ్యంగా తెలంగాణ, ఈ తీర్పును గంభీర హెచ్చరికగా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. యూపీఏ ప్రభుత్వ హయాంలో వచ్చిన ముఖ్యమైన చట్టాల్లో విద్యా హక్కు చట్టం ఒకటి. ఇది అమలులోకి వచ్చి పదిహేనేళ్లు గడిచినా, తెలంగాణలో ఆ చట్టం అమలుకు గత ప్రభుత్వాలు ఏమీ చేయలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ చట్టం ఊసే ఎత్తకపోవడం విచారకరం. ఏడాదికేడాది ప్రభుత్వాలు తమ చట్టబద్ధ బాధ్యత నుంచి తప్పుకుంటున్నాయని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. యూడీఐఎస్‌ఈ 2024--25 గణాంకాల ప్రకారం, తెలంగాణలో 1 నుంచి 10 తరగతుల వరకు చదువుతున్న పిల్లల సంఖ్య సుమారు 62 లక్షలు. దాదాపు 59.5 శాతం మంది పిల్లలు ప్రైవేటులో చదువుతున్నారు. తెలంగాణ ఏర్పడ్డాక ప్రైవేటు బడుల్లో 30 లక్షల మంది విద్యార్థులు ఉంటే, ఇప్పుడది దాదాపు 37 లక్షలకు చేరింది. మరి రాష్ట్ర ప్రభుత్వం పదే పదే ప్రకటించే విప్లవాత్మక మార్పులు ఎప్పుడు వస్తాయో అర్థం కావడం లేదు. ఇదే విద్యా సంవత్సరంలో 1 నుంచి 5 తరగతులలో మొత్తం 30.48 లక్షల విద్యార్థులు నమోదు అయితే, అందులో 20.66 లక్షల విద్యార్థులు ప్రైవేటు బడుల్లో చేరారు. ఒకటవ తరగతిలో 6.62 లక్షల మంది చేరితే, 4.79 లక్షల విద్యార్థులు (72.4 శాతం) ప్రైవేటు బడుల్లో చేరారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసం ఎంతగా క్షీణించిందో ఈ గణాంకాలే సాక్ష్యం. దేశం మొత్తంలో 7,993 పాఠశాలల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉంటే మన రాష్ట్రంలోనే 2,245 (28శాతం) జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలు ఉన్నాయి. గ్రామాల్లో బడుల నిర్వహణ, వసతులు లేని కారణంగా విద్యార్థులు ప్రైవేటు వైపు మొగ్గు చూపుతున్నారు. రాష్ట్రంలో 5,001 సింగిల్ టీచర్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 68 వేల మంది విద్యార్థులు నమోదయ్యారు. అంటే నాణ్యమైన విద్యను ఆశించే తల్లిదండ్రులు ఈ పాఠశాలల మీద నమ్మకం కోల్పోతున్నారు. ఒకసారి పాఠశాల మూసుకుపోతే, ఆ గ్రామంలో ప్రభుత్వ విద్యను పునరుద్ధరించటం చాలా కష్టం. పరిపాలనా స్థాయిలో కూడా పరిస్థితి బలహీనంగానే ఉంది. 630 మండల విద్యాశాఖాధికారుల్లో కేవలం 14 మంది మాత్రమే పూర్తిస్థాయిలో పనిచేస్తున్నారు. కేవలం ముగ్గురు జిల్లా విద్యాధికారులే పూర్తి బాధ్యతలతో ఉన్నారు. దీని ప్రభావం పర్యవేక్షణ, నాణ్యత, బాధ్యత అన్నింటిపైనా పడుతోంది. విద్యకు కేటాయించే బడ్జెట్ విషయంలో తెలంగాణ దేశంలోనే అట్టడుగు స్థానంలో ఉంది. 2014--15లో 10.89శాతంగా ఉన్న విద్యా బడ్జెట్, 2024--25 నాటికి 7.5శాతానికి పడిపోయింది. ఇది కొఠారి కమిషన్ సూచించిన 20శాతం, జాతీయ సగటు 15శాతంతో పోలిస్తే చాలా తక్కువ. బడ్జెట్ తగ్గిన కొద్దీ, మౌలిక వసతులు, ఉపాధ్యాయ నియామకాలు, విద్యా నాణ్యత అన్నీ ప్రభావితమవుతున్నాయి.

ఎన్ఎస్ఎస్ 80వ సర్వే ప్రకారం, ఒక విద్యార్థిపై సగటు వార్షిక ఖర్చు రూ.50,000కు చేరుతోంది. తెలంగాణలో దాదాపు 37 లక్షల మంది పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారని భావిస్తే, తల్లిదండ్రులు ఏటా సుమారు రూ.18,500 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇది పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రమైన ఆర్థిక భారంగా మారింది. ఇక ఇంటర్ విద్యను కలిపితే ఈ ఖర్చు ఇంకా ఎక్కువగానే ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రతిపాదన చేసింది. ఇవి కేవలం 2,68,800 విద్యార్థులకు మాత్రమే ఉపయోగపడతాయి. తెలంగాణలో ప్రజా విద్యను పునరుజ్జీవింప చేయాలంటే 2026--27 సంవత్సరానికి విద్యకు కనీసం 20శాతం బడ్జెట్ కేటాయించాలి. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు నమోదు అయిన పాఠశాలలను గుర్తించి సిబ్బంది కొరత లేకుండా వాటికి అన్ని వసతులు కల్పించాలి. విద్యా హక్కు చట్టాన్ని జిల్లాల వారీగా కఠినంగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సెక్షన్ 12(1)(సి)ను వెంటనే అమలుచేయాలి. ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించాలి. బాలలందరికీ సమాన విద్య అందించాలంటే ఎక్కువ ప్రభుత్వ వనరులు, మెరుగైన ఉపాధ్యాయులపై అధిక శ్రద్ధ పెట్టాలి. సంక్షేమ పథకాలతో అసమానతలను అంతం చేయడం కష్టం. ప్రభుత్వ నిధులతో కూడిన సమాన, సార్వత్రిక విద్య మాత్రమే సమాజంలో కృత్రిమంగా సృష్టించబడిన సామాజిక అసమానతలను కూల్చివేస్తుంది. ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసినప్పుడు లేదా ప్రైవేటీకరించినప్పుడు, అసమానతలు కొత్త రూపాల్లో ఏర్పడతాయి. సుప్రీంకోర్టు కూడా ఇదే విషయాన్ని తమ తీర్పులో పేర్కొన్నది. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

## ఫిట్‌గా ఉండేందుకు ఎలాంటి డైట్ ఫాలో కావాలంటే.?



ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఫిట్‌గా కనిపించాలని కోరుకుంటున్నారు. కానీ డైట్ విషయంలో సరైన శ్రద్ధ చూపరు. ఫిట్‌గా ఉండటం అంటే తక్కువ తినడం మాత్రమే కాదు, సరైన పోషకాలు ఉన్న ఆహారాన్ని సరైన పరిమాణంలో తీసుకోవాలి. మంచి నిద్ర, రోజూ వ్యాయామం తప్పనిసరి అంటున్నారు వైద్య నిపుణులు. ఫిట్‌గా ఉండాలంటే.. పాలు, అరటిపండు, ఖర్జూరాలు, పండ్లు, ఓట్స్ వంటి ఆహారాలు తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

**1. కూరగాయలు, పండ్లు:**
రోజూ కనీసం రెండు రకాల పండ్లు, ఆకుకూరలు మీ ఆహారంలో ఉండేలా చూసుకోండి. వీటిలో ఉండే ఫైబర్(పీచు) జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

**2. నీరు:**
శరీరం ఫిట్‌గా ఉండాలంటే ప్రతిరోజూ కనీసం 3 నుంచి 4 లీటర్ల నీరు తాగాలి. నీరు శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచి, కండరాల పనితీరును పెంచి, అలసటను తగ్గించి, విష పదార్థాలను బయటకు పంపుతుంది.

**3. జంక్ ఫుడ్‌కు దూరం:**
ప్రస్తుతం బిజీ లైఫ్‌లో చాలా మంది ఇన్‌స్టంట్ ఫుడ్‌పై ఆధారపడుతున్నారు. జంక్ ఫుడ్ అంటే పిజ్జా, బర్గర్లు, సమోసాలు, ఫ్రైడ్ రైస్, మంచూరియా, నూడుల్స్ వంటి నూనెలో వేయించిన పదార్థాలు వంటి వాటికి దూరంగా ఉండాలి. ఇంకా.. స్వీట్లు, కూల్ డ్రింక్స్, ప్యాక్ చేసిన ఐటమ్స్(చిప్స్), ఇతర పానీయాలు తాగడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ఫిట్‌గా ఉండలేరు.

**4. తినే పద్ధతి:**
ఉదయం వ్యాయామం చేసిన తర్వాత అల్పాహారం తీసుకోవాలి. ఈ విషయంలో నిర్లక్ష్యం చేయొద్దు. ఇది రోజంతా మీకు శక్తినిస్తుంది. రాత్రి పడుకోవడానికి 2-3 గంటల ముందే భోజనం చేయాలి. రాత్రి పూట తేలికపాటి ఆహారం తీసుకుంటే చాలా మంచిది. రోజుకు ఒకేసారి ఎక్కువగా తినకుండా.. కనీసం 5-6 సార్లు తక్కువ మోతాదులో తినడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది.

**5. కొబ్బరి నీళ్లు, మజ్జిగ:**
కూల్ డ్రింక్స్, షుగర్ ఉన్న జ్యూస్‌లకు బదులుగా కొబ్బరి నీళ్లు తాగితే మంచిది. ఇందులో ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉంటాయి. జీర్ణక్రియకు, చలువ చేయడానికి మజ్జిగ ఎంతో మంచిది. మెటబాలిజంను పెంచి కొవ్వు కరగడానికి గ్రీన్ టీ ఎంతగానో సాయపడుతుంది.

# పులిని బతకనివ్వండి!



రక్తం మరిగిన పులి.. క్రూరంగా ప్రవర్తిస్తున్న పులి.. మనుషుల వెంట పడుతున్న పులి.. పశువులను చంపుతున్న పులి.. ప్రమాదకారిగా మారిన పులి... ఇలా రకరకాల పదాలు మనకీమధ్య సోషల్ మీడియాలో బాగా వినిపిస్తున్నాయి. ఈ పదాల వెనక ఎంత వాస్తవం ఉంది? ఒక కుక్కను చంపాలను కున్నప్పుడు దాన్ని పిచ్చిదని ముద్ర వేస్తే చంపడం సులభమవుతుంది. పెద్దపులి పరిస్థితి కూడా ఇలాగే తయారైంద నిపిస్తున్నది. వాటి ఆవాసాలు ధ్వంసమైపోయి అడివంటూ మిగలకపోయేసరికి దిక్కుతోచక వందల కిలోమీటర్లు నడిచి, తలదాచుకునే చోటు కోసం వెతుక్కుంటూ వస్తున్నాయి. తినడానికి తిండి లేక కాలే కడుపుతో అడవిని వెతుక్కుంటూ గ్రామాల వైపు నడిచి వస్తున్నాయి. వాటి ప్రయాణం మధ్యలో తగిలే జనావాసాలు, పంట పొలాలు, మానవ సంచారం... వాటిని మరింత ఆందోళనకు, భయానికి గురిచేస్తున్నాయి. మనిషి శాకాహారం తినగలిగి కూడా రోజూ కోట్ల కొద్దీ కోళ్లు, మేకలను తన ఆహారం కోసం హతమారుస్తున్నాడు. మాంసాహార జీవి అయిన పెద్దపులి మాత్రం ఏం చేస్తుంది?! ఆకలి తీర్చుకోవడానికి, తనకు ఎదురైన జంతువులను వేటాడుతున్నది. తిరిగి తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నది. మనిషి తనకు హఠాత్తుగా ఎదురుపడితేనో లేదా తనకు హాని చేయజూస్తేనో ఆత్మరక్షణార్థం ఎదురు దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నది. రోజురోజుకూ అటవీ విస్తీర్ణం తగ్గిపోతుంటే, అడవులన్నీ పోడుగా మారిపోతుంటే, వేటగాళ్లు అడవిలో ఉచ్చులు పెట్టి విచ్చలవిడిగా అటవీ ప్రాణుల్ని చంపి తింటుంటే పులులకు తినడానికి తిండి లేక సంచారం మొదలుపెట్టాయి. ఆహార పిరమిడ్‌లో పై భాగంలో పులి ఉంటుంది, అది బతికితేనే అడవి చల్లగా ఉంటుంది, అడవిలో సమతుల్యత ఉంటుంది... పర్యావరణం నిలబడుతుంది. అలాంటి అడవుల్ని రోజురోజుకూ ధ్వంసం చేస్తూ కొంత మంది ఆ భూముల్ని ఆక్రమిస్తుంటే ఒక మంత్రేమో, ఆ భూములకు పట్టాలిస్తాను అంటాడు! అటవీ శాఖ మంత్రేమో-- అడవులు నరక వద్దంటాడు. ఒకే ప్రభుత్వంలో ద్వంద్వ వైఖరి ఇది. మనం తరచూ చూస్తున్న చోద్యమే! మహారాష్ట్రలోని తడోబా, ముఖ్యంగా తిప్పేశ్వర్ అటవీ ప్రాంతాల వరకు మనం వెళ్లి చూడగలిగితే అక్కడ పెరుగుతున్న రిసార్టులతో పాటు గ్రామాలకు గ్రామాలే అడవిని ఆక్రమిస్తున్న వైనం మనకు కనిపిస్తుంది. తిప్పేశ్వర్ కేవలం 150 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న చిన్న అడవి. అక్కడ ఈ పెద్దపులులు తలదాచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. నానాటికీ కుంచించుకుపోతున్న అడవితో వాటికి నిలువనీడ లేక ప్రాదేశిక తగాదాలతో వాటిలో అవి పోరాటాలు చేసి, ఓడిన పులులు తాము తల దాచుకునే స్థలం కోసం వలసబాట పడుతున్నాయి. వందల కిలోమీటర్లు ప్రయాణించినా అవి బతకడానికి అడవంటూ మిగిలితే కదా! ఒక పులి 600 కిలోమీటర్లు ప్రయాణించి రాజమండ్రి పరిసరాలకు చేరుకున్న వైనం మీరు వినే ఉంటారు! సురక్షితంగా మత్తు ఇంజక్షన్ ఇచ్చి ఆ పులిని విశాఖ జూకు తరలించిన విషయం విని సంతోషించాను. ఎందుకంటే దాన్ని రక్తం మరిగిన పులి అనో.. ప్రమాదకారి అనో ముద్ర వేసి చంపలేదు. ఇప్పుడు పడుతున్న ఆందోళన అంతా జనగామ, సిద్దిపేట ప్రాంతాల్లో తిరుగుతున్న పులి గురించి. దానినే ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియాలో ప్రమాదకారి అని, రక్తం మరిగిన పులి అని రకరకాలుగా ఆకతాయితనంతో దుష్ప్రచారం చేస్తున్నారు. ఒకసారి ఆ పులిని ప్రమాదకారిగానో లేదా మనుషుల్ని తినేదిగానో ముద్ర వేస్తే దాని కథ ముగిసిపోయినట్టే! మత్తు తూటాతో నిద్రపుచ్చి పెద్దపులిని సంరక్షించాల్సిన చేతులే, దాన్ని పట్టుకోవడం మా వల్ల కాదు అని చేతులెత్తేస్తే... రేపు జరగబోయేది ఇదే! ఈ మధ్య మహారాష్ట్ర అసెంబ్లీలోనైతే ఒక మంత్రి- చిరుత పులి వేషంలో వచ్చి, 'అవి జన జీవనానికి ఆటంకం కలిగిస్తున్నాయి, వాటిని చంపేయండి' అని బహిరంగంగా అనడం ఆందోళనకరం. నిజంగా వాటిపై ఏదో ఒక ముద్ర వేసి చంపే హక్కు మనిషికి ఉందా? ఈ భూమిపై ప్రతి ప్రాణికి మనిషితో సమానంగా బతికే హక్కు ఉంది. కానీ మనిషి ఏదో ఒక ముద్ర వేసి వాటిని చంపజూడడం ఎంతవరకు న్యాయం? వాటి నోటికాడి కూడు లాగేసుకుంటూ వాటి ఆవాసాలను ధ్వంసం చేశాక ఆ అసహాయ జీవులు మాత్రం ఏం చేస్తాయి? వీధి కుక్కలు, కోతుల గురించి మాట్లాడే జంతు ప్రేమికుల గొంతు, పులి పట్ల ఎందుకు మూగబోయింది? కుక్కలు, కోతులు మాత్రమే జంతువులా? మనిషి వల్ల రోజూ అనేక రకాల జీవజాతులు శాశ్వతంగా కాలగర్భంలో కలిసిపోతున్నాయి. పులి ఠీవికి, రాజసానికి, అందమైన మేని ఛాయకు పెట్టింది పేరు. అన్నిటికంటే ముఖ్యంగా స్వేచ్ఛకు ప్రతీక. దానిని జూలలో సంరక్షణ పేరిట బంధించకండి. స్వేచ్ఛగా అడవులలో తిరగనివ్వండి. పులి అడుగుల సవ్వడి వినిపించని అడవులు శ్మశానంతో సమానం. ఆ అందమైన జంతువును బతకనివ్వండి. అడవిని సంరక్షించాలని, జంతువుల్ని రక్షించాలని కలలు కని ఫారెస్ట్ ఆఫీసర్లుగా మారిన నిజాయితీ గల అటవీశాఖ ఉద్యోగులకు ఆయుధాలు ఇవ్వండి, అడవుల విస్తీర్ణాన్ని కాపాడండి. కవ్వాల్, నల్లమల అడవుల్లో పులిగర్జన వినిపించనీయండి!!

# అసోంలో హిమంత హాలాహలం

సోషల్ మీడియా వివేక రాహిత్య ప్రమాణాల ప్రకారం చూసినా భారతీయ జనతా పార్టీ అసోం శాఖ ఎక్స్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసిన ఓ వీడియో నాగరిక విలువల మరింత భ్రష్టత్వానికి అద్దం పట్టింది. ఇరవై నాలుగు గంటల వ్యవధిలోనే తొలగించివేసిన ఆ వీడియోలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఇద్దరు వ్యక్తుల (ఒకరు చిన్న టోపీ ధరించిన వ్యక్తి కాగా మరొకరు నిండు గడ్డంతో ఉన్న వ్యక్తి)పై ఎయిర్ రైఫిల్‌ను పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో గురిపెట్టి ఉన్న దృశ్యం కనిపిస్తుంది. బంగ్లాదేశీ ముస్లిం వలసకారులకు వ్యతిరేకంగాను, అసోం ప్రజల అస్తిత్వాన్ని కాపాడడమే లక్ష్యంగా ఆ వీడియోను రూపొందించినట్టు చెబుతున్నారు. అయితే అందులోని హింసాత్మక మతతత్వ దృశ్యాలను గమనిస్తే అంతకంటే కక్షపూరిత ప్రవర్తన మరొకటి ఉండదని స్పష్టమవుతుంది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన నాయకుడు ముస్లింలపై తుపాకీ గురిపెట్టడమనేది రాజ్యాంగ బాధ్యతల ఉల్లంఘనకు ఒక భయంకర ఉదాహరణ. జిత్తులమారి నాయకుడు అయిన హిమంత అటువంటి వీడియో ఉన్న విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. ఆయన వాదాన్ని అంగీకరించేవారు బహుశా ఎవరూ ఉండరు. బీజేపీ అసోం విభాగం స్వయంగా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసిన వీడియో అది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆ వీడియోను తొలగించే సమయానికి దాన్ని పదిలక్షల మందికి పైగా వీక్షించారు. హిమంత రాజకీయ వైఖరులు తెలిసినవారు ఆ వీడియో గురించి ఆశ్చర్యపోరు. ఇప్పటికి చాలా నెలలుగా 'మియా' (అసోంలో బెంగాలీ మాట్లాడే ముస్లింల గురించి మొరటుగా ప్రస్తావించే పదమది)లకు వ్యతిరేకంగా జరుగుతున్న ఒక విషపూరిత ప్రచారానికి హిమంత నాయకత్వం వహిస్తున్నారు. ఆర్థిక కార్యకలాపాల నుంచి 'మియా'లను బహిష్కరించాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. దుకాణదారులు, కూరగాయల విక్రేతలు, ఆటో రిక్షా డ్రైవర్లు మొదలైన వారందరినీ ఆర్థిక జీవనం నుంచి బహిష్కరించాలని ఆయన నిక్కచ్చిగా చెబుతున్నారు. ఇటువంటి వైఖరిని అనుసరిస్తున్నందుకు ఆయనేమీ విచారం వ్యక్తం చేయలేదు. ఎటువంటి సంజాయిషీలు ఇవ్వలేదు. అసోం సాంస్కృతిక--నాగరికతా విలువలను సంరక్షించుకునేందుకు 'మియా'ల బహిష్కరణ తప్పనిసరి అని ఆయన గట్టిగా వాదిస్తున్నారు. ముస్లింలను నిందిస్తూ తాను నిరంతరమూ చేస్తోన్న వ్యాఖ్యలు, ప్రకటనలు మొదలైనవి ఎన్నికలలో లబ్ధి చేకూరుస్తాయని హిమంత విశ్వసిస్తున్నట్టుగా కనిపిస్తోంది. అధికార దుర్వినియోగంతో ముఖ్యమంత్రి, ఆయన కుటుంబమూ అపరిమితమైన ఆస్తులు సమకూర్చుకున్నారని కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. హిమంత రెచ్చగొడుతున్న మతతత్వ భావోద్రేకాలు ఆ ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడమే కాకుండా, వారి మధ్య మతపరమైన విభేదాలనూ సృష్టిస్తున్నాయి. 'బయటి వ్యక్తి'పై ఆగ్రహం, అసహ్యం అసోం సామాజిక జీవన రంగాలలో దశాబ్దాల నుంచీ భాగంగా ఉంటూ వస్తోంది. తమ గడ్డపై తమ సంఖ్య తగ్గిపోతుండడం, బెంగాలీ భాష మాట్లాడేవారి సంఖ్య పెరిగిపోతూ, తమపై వారు ఆధిపత్యం చలాయించడాన్ని అస్సామీ భాష మాట్లాడే ప్రజలు సహజంగానే సహించలేకపోతున్నారు. వారి నిరసనలకు తననుతాను ఒక లౌడ్ స్పీకర్‌గా నిలుపుకోవడంలో హిమంత సఫలమయ్యారు. అసోం జనాభాలో ముస్లింలు 38 శాతం మంది ఉన్నారు. ఈ కారణంగా జనాభాపరమైన మార్పులు, అస్సామీ సంస్కృతి మనుగడకు ఎదురవుతున్న సవాళ్ల విషయమై నిజమైన, ఊహాత్మక భయాందోళనలను రెచ్చగొట్టడం చాలా సులువు. ఈ కారణంగానే సామాజిక మాధ్యమాలలో ప్రత్యక్షమైన ఆ విద్వేషపూరిత వీడియో సందేశం తీవ్ర స్థాయిలో సమస్యాత్మకమైంది. అసోం వెలుపల విద్వేష ప్రసంగంగా పరిగణన అవుతున్నది అసోంలో మాత్రం ఆ గడ్డ ప్రజల చారిత్రక, భాషాపరమైన, సాంస్కృతిక, ఆర్థిక హక్కులను కాపాడేందుకు ఉద్దేశించినది అవుతున్నది. ప్రస్తావిత వీడియో మైనారిటీలకు వ్యతిరేకంగా ఆగ్రహాన్ని రెచ్చగొట్టేదిగా కాకుండా నిత్య జీవితంలో రోజువారీ అనుభవాల ఆధారంగా ఏర్పడే రాజకీయ అవగాహనను ప్రతిబింబించేదిగా సమర్థనీయమవుతున్నది. 2002లో గుజరాత్ అల్లర్లను గుజరాతీ అస్మిత (ఆత్మగౌరవం)ను రక్షించేందుకు చెలరేగినవిగా అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ సమర్థించారు. ఇప్పుడు అసోం పరిణామాలలోనూ అటువంటి వైఖరే వ్యక్తమవుతోంది. అస్సామీ భాషా సంస్కృతులను సంరక్షించేందుకు రాజకీయ స్థాయిలో జరుగుతున్న ప్రయత్నాలలో భాగమే ఆ పరిణామాలు. మరి ఆ వివాదాస్పద వీడియో వ్యవహారంపై బీజేపీ జాతీయ నాయకత్వం మౌనం వహించడంలో ఆశ్చర్యమేమీ లేదు. అంతర్జాతీయంగా మద్దతు పొందేందుకు 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్' అనే నినాదం ఉపయోగపడవచ్చుగానీ ఎన్నికలు జరగనున్న అసోంలో రాజకీయ లబ్ధిని సమకూర్చుకునేందుకే మతతత్వ భావోద్రేకాలను రెచ్చగొట్టడం అనివార్యమవుతోంది. కనుకనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అసోంను సందర్శించిన ప్రతిసారీ 'అక్రమ చొరబాటుదారుల' గురించి ఆ రాష్ట్ర ప్రజలను హెచ్చరిస్తూ ఉంటారు. అంతర్జాతీయ సరిహద్దుల వద్ద కాపలా ఉండేది కేంద్ర బలగాలే అన్న వాస్తవాన్ని బీజేపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తారు. లౌకికవాద రాజకీయ నాయకులు సైతం మెజారిటీవాద రాజకీయాల ప్రాబల్యానికి తలొగ్గక తప్పలేదు.

# సింథటిక్ పామాయిల్‌తో ఆధ్యాత్మిక దాడి!



దేశవ్యాప్తంగా కోట్లాది హిందువుల విశ్వాసానికి చిహ్నమైన తిరుమల లడ్డూ పవిత్రతను దెబ్బతీస్తూ భక్తుల నమ్మకాలపై, వైసీపీ పాలనలో వ్యవస్థీకృతంగా దాడి చేశారు. ఆ దోపిడీ విలువ రూ.250 కోట్లు అని సీబీఐ తేల్చింది. ఇది కేవలం ఆర్థిక అవినీతి మాత్రమే కాదు, లడ్డూపై ఆధ్యాత్మిక దాడి. భక్తులు శ్రీవారి ఆశీర్వాదంగా భావించే లడ్డూలో స్వచ్ఛమైన ఆవు నెయ్యి స్థానంలో పామాయిల్, పారిశ్రామిక రసాయన మిశ్రమాలతో భక్తులను వంచించారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై ఈ దాడులు ఏమరుపాటున జరిగినవి కావు. నాలుగు సంవత్సరాల పాటు అప్పటి దేవస్థానం ఈవో, చైర్మన్లకు పూర్తిగా తెలిసే జరిగాయి. జూన్ 2024లో టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం లడ్డూ నాణ్యతపై గత నాలుగేళ్లుగా పేరు కుపోయిన ఫిర్యాదులను పరిష్క రించడానికి గుజరాత్‌లోని ఆనంద్ లో ఉన్న నేషనల్ డెయిరీ డెవలప్ మెంట్ బోర్డ్ (ఎన్డీడీబీ) ద్వారా పరీక్షలను నిర్వహించాలని ఆదేశిం చింది. సేకరించిన నమూ నాల ఆధారంగా ఎన్డీడీబీ- సీఏఎల్ఎఫ్ లేబొరేటరీ ఇచ్చిన నివేదిక దేశవ్యా ప్తంగా దిగ్భ్రాంతిని కలిగించింది. స్వచ్ఛతకు కీలక ప్రమాణమైన 'ఎస్-వాల్యూస్'లో భారీ వ్యత్యాసాలు వచ్చాయి. స్వచ్ఛమైన పాల కొవ్వులో ఈ 'ఎస్' విలువ 98.05 నుంచి 104.32 పరిధిలో ఉండాలి, అయితే ఎన్డీడీబీకి టీటీడీ పంపిన నమూనాలలో ఇది 19.72గా మాత్రమే ఉంది. ఎన్డీడీబీ విశ్లేషణలో, పాలలో ఉండే కొవ్వు కాకుండా, ఇతర కొవ్వు పదార్థాలు కలిశాయని, నెయ్యిలో జంతువుల కొవ్వు అంటే బీఫ్ టాలో (ఎద్దు కొవ్వు), లార్డ్ (పంది కొవ్వు), చేప నూనెతో పాటు సోయాబీన్, సన్‌ఫ్లవర్, పత్తి గింజల నూనె వంటి కూరగాయల నూనెలు ఉండవచ్చని ప్రాథమికంగా సూచించింది. దేశవ్యాప్తంగా వచ్చిన నిరసనలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సెప్టెంబర్ 2024లో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేశారు. దీనిపై వైసీపీ హయాంలో టీటీడీ చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లారు. కోర్టు కూడా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని బలపరుస్తూ, ఆంధ్రప్రదేశ్ పోలీసులతో పాటుగా, సీబీఐ అధికారులతో కూడిన స్వతంత్ర విచారణకు ఆదేశించింది. ఈ సిట్ విచారణ ప్రారంభంలోనే అసలు నాలుగేళ్ల పాటు లడ్డూ తయారీలో వాడింది నెయ్యే కాదు, 'నెయ్యి' అనే పామాయిల్ కాక్టెయిల్ కెమికల్ మిశ్రమం అనే దిగ్భ్రాంతి కరమైన వాస్తవం బయటపడింది. సిట్ తన విచారణలో భాగంగా తిరిగి మరోసారి గుజరాత్ ఎన్డీడీబీతో పాటు హర్యానాకు చెందిన ఐసీఏఆర్-ఎన్డీఆర్ఐకి కూడా నెయ్యి శాంపిల్స్ పంపించి పరిశోధన చేయించింది. దీంతో ఆధ్యాత్మిక అరాచకాలన్నీ బయట పడ్డాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన బోర్డు కనుసన్నలలోనే ఉత్తర భారతానికి చెందిన కంపెనీలకు కాంట్రాక్ట్ ఇచ్చి దేవస్థానం కొనుగోలు చేసిన నెయ్యి, అసలు నెయ్యే కాదని, అది రసాయనికంగా రూపొందించిన ఒక సింథటిక్ ఉత్పత్తి అని సిట్ నిర్ధారించింది. ఆవు నెయ్యి లక్షణాలను అనుకరించడానికి సరఫరాదారులు నెయ్యికి సహజంగా ఉండే మెరిసే రంగును అద్దడానికి బీటా-కెరోటిన్ అనే కెమికల్‌ను, నెయ్యి స్వచ్ఛత పరీక్షలలో పట్టుబడకుండా తప్పించుకో వడానికి ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్స్ అనే రసాయనాన్ని, కొవ్వు లాగా చూపించడానికి కొరియా దేశం నుంచి దిగుమతి చేసుకున్న మోనోగ్లిజరైడ్లను వాడారు. ఇంకా లాక్టిక్ యాసిడ్, శానిటేషన్ కెమికల్స్‌లో వాడే లంగర్ అనే యాసిడ్ తదితరాలను వాడి, అది నెయ్యి అని భ్రమింపజేశారు. సిట్ తన దర్యాప్తులో భాగంగా రెండు సంస్థల ప్రయోగశాలల నుంచి పొందిన నివేదికల ప్రకారం- అప్పటికే ఒకసారి పరీక్ష చేసి జంతు కొవ్వు ఉన్నదని చెప్పిన ఎన్డీడీబీ-కాఫ్ ల్యాబ్ తన రెండో నివేదికలో- ఆ నెయ్యి, పామాయిల్, పామ్ స్టియరిన్, పామ్ కెర్నల్ నూనెల మిశ్రమమని, అందులో పాల కొవ్వు దాదాపు లేదని సూచించింది. అయితే కొలెస్ట్రాల్ లేకపోవడం వల్ల జంతువుల కొవ్వు ఉండే అవకాశం 'చాలా తక్కువ' అని, మోనోగ్లిజరైడ్లలో పది శాతం కంటే తక్కువ ఉన్న జంతువుల కొవ్వును లెక్కించడం సాధ్యం కాదని పేర్కొంది. ఐసీఏఆర్-ఎన్డీఆర్ఐ మాత్రం జంతువుల కొవ్వును పరీక్షించడానికి పీసీఆర్- ఆధారిత పద్ధతిని ఉపయోగించామని, పరీక్షించిన నాలుగు నమూనాలలో లార్డ్ (పంది కొవ్వు) కనిపించలేదని నివేదించింది. అయితే, ఇటువంటి విశ్లేషణ చేయడం తమకు ఇదే మొదటిసారి అని ఎన్డీఆర్ఐ తన నివేదికలో ఒప్పుకుంది. అంతే కాకుండా, రెండు సంస్థలు కూడా కనుగొన్న మోనోగ్లిజరైడ్లు మొక్కల కొవ్వు నుంచి వచ్చాయా లేదా జంతువుల నుంచి వచ్చాయా అనే విషయాన్ని సిట్ పేర్కొనలేదు. పామాయిల్ కెమికల్ మిశ్రమాలను నెయ్యి బదులు వాడడం, ఏదో ప్రమాదవశాత్తు జరిగింది కాదని, సరఫరాదారులను మార్చి, ఉద్దేశపూర్వకంగా లడ్డూ నాణ్యతను నీరుగార్చారని సిట్ వెల్లడించింది. లడ్డూల నాణ్యత మీద భక్తుల ఫిర్యాదులు ఎక్కువైపోగా 2022 మే నెలలో, సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, మైసూర్‌కు నెయ్యి నమూనాలను పంపింది. ఆ సంస్థ పరీక్షించి ఆ నెయ్యిలో పాలకు సంబంధించి కాకుండా ఇంకేవో కొవ్వు పదార్థాలు కనుగొన్నామని, కూరగాయల నూనె కల్తీకి కొండ గుర్తు అయిన 'బీటా-సిటోస్టెరోల్' ఉండటాన్ని గుర్తించామని, హానికరమైన పదార్థాలు మిశ్రమంగా ఉన్నాయని తొలి నివేదిక ఇచ్చింది. అయినా ఉన్నతాధికారులు, బోర్డు సభ్యులు పట్టించుకోకుండా ఆ కంపెనీలకే అదనపు సరఫరా ఆర్డర్లు కొనసాగించారు. తిరుమల పవిత్రతను పునరుద్ధరించే పోరాటం ఇప్పుడు కేవలం పరిపాలనాపరమైన విషయం మాత్రమే కాదు, అది ఒక ఆధ్యాత్మిక పునరుద్ధరణ మిషన్.

# కవి పండిత బాలకుడు

తెలుగులో రాసేవాళ్ళతో, చదివే వాళ్ళతో సంభాషణ కోసం ఉవ్విళ్ళూరేవారు వేలూరి వెంకటేశ్వరరావు గారు. అలా కవులు కూచుని హస్కు కొట్టుకోడాన్ని ఆయన అనేవారు. 1992లో ఒక వేసంగి. అట్లాంటాలోన.. తెలుగులో రాసేవాళ్ళతో, చదివేవాళ్ళతో సంభాషణ కోసం ఉవ్విళ్ళూరేవారు వేలూరి వెంకటేశ్వరరావు గారు. అలా కవులు కూచుని హస్కు కొట్టుకోడాన్ని ఆయన ’వ-వ అనేవారు. 1992లో ఒక వేసంగి. అట్లాంటాలోన పెమ్మరాజు వేణుగోపాలరావుగారు ఇంట్లో ఒక్కళ్ళే ఉన్నారు. నన్ను “ఏంవండీ రండి... వేలూర్ని కేకేస్తాను! రండి!!” అని పిలిచేరు. వాళ్ళిద్దరూ అలా కేకేస్తే నేను లొట్టలేసుకుంటూ చాల దూరం డ్రైవ్ చేసుకుని వెళ్ళేను. కెరొలీనా, జార్జియా పీచ్ పళ్ళ దుకాణాలు, +ఘుంశీశ్రీఱఅవ 1వి అనే హోర్డింగ్‌లు దాటుకుంటూ. వేణుగోపాలరావు గారింట్లో పెరడు, నడవాలు బొమ్మరిళ్ళలా కళాత్మకంగా తీర్చిదిద్దుకున్నారు. ఆయన అప్పట్లో కవులందరివీ ఒక్కో కవిత తీసుకుని సంకలనంగా వేసేరు-- మచ్చు తునకలు అని కాబోలు. ఆ పుస్తకం బల్ల మీద పెట్టుకుని వేలూరి గారు భోజనాల బల్ల మీద సిద్ధంగా కూర్చున్నారు. ఆయన సైన్సదీ చాల చదువుకున్నారు, కాని ఆయనకి నిజంగా ఇష్టమైన శాస్త్రం సామాన్య శాస్త్రం కాదు, సాహిత్య శాస్త్రం. అరవైలనాటి ఆంధ్ర యూనివర్శిటీ, అబ్బూరి, తిలక్, శ్రీశ్రీ ఇవన్నీ ఆపకుండా మాట్లాడుతూనే ఉన్నారు. ఆ రోజు భోంచేస్తూ “అన్నం తినేటప్పుడు ఏ సమయంలో ‘ఇంక చాలు!’ అనుకుని లేవాలో అది... అది చాల కష్టం!” అని చెప్పేరు. ఆయనకి నిజంగా ఇష్టమైన భోజనం, ‘ఇంక చాలు!’ అని ఎలా ఎప్పుడనుకోవాలో తెలీకుండా భోంచేసే విందు సాహిత్యం. అంటే కాయితాల మీద పేజీల్లో, ఒకర్నొకరు కేకేసుకునీ, ’వ-వలలోనూ ఆబగా జుర్రుకునేది. అప్పటికింకా ఇంటర్నెట్, వెబ్ అని ఏంవీ లేవు. ఇంట్లో వేణుగోపాలరావుగారు ఒక్కరే ఉన్నారు. చెస్ లాంటి ఆటలు ఆడేవాళ్ళు, పేకాడేవాళ్ళు, చిన్నపిల్లలూ ఇంటికెవరొచ్చినా “రా! ఒకెత్తు వేద్దాం?!” అని సతాయిస్తారు కదా. వేలూరి వ్యవహారం అంతా అలాగే ఉండేది “రండి! కవిత్వం గురించీ, రైటర్స్ గురించీ మాట్లాడుకుందాం!” అని కవ్విస్తున్నట్టు, కాలు దువ్వుతున్నట్టూ. కవి తిలక్ గురించి చాలా చెప్పేరు. తిలక్ అంటే పారవశ్యంలా ఉండేది నాకు. అవన్నీ అడిగడిగి, నోరెళ్ళబెట్టుకుని విన్నాను. ఆయన ఎవర్నీ ఊరకే ఉండనిచ్చేవారు కాదు. సంభాషణ ఏ మాత్రం ఆగినా “ఊఁ ఇంకేంటండీ చెప్పండి..?” అని చర్చని ఎగసనదోసేవారు. అది వివాదం అయితే ఆయనకి మరింత ప్రీతి. పేరుమోసినవాళ్ళు, రకరకాల బులుపులు, ప్రలోభాలున్న మనుషుల్ని గురించి నిక్కచ్చిగా ఎత్తిపొడుస్తూ నవ్వించేవారు. అలాగే ఆయన గౌరవించే మనుషులు, వాళ్ళ వ్యాసంగాల గురించి విశేషంగా పొగుడుతూ చెప్పేవారు. సంభాషణ అంటే వాదం, ప్రతివాదమున్నూ. అటునుంచి ఆయన ఒక బాణం వేస్తే, ఇట్నుంచి మనం ఒక ప్రతిబాణం వెయ్యాలి. చర్చ ఇలా “రగడ రగడ రగడం! కానీరా జగడ జగడ జగడం!!” లాగ రంజుగా రాజుకోవాలి. కాఫీలవీ రప్పిస్తూ, పదిమందిమీ నవ్వు మొహాలు పెట్టుకుని వింటూ, అంటూ తింటూ వినోదిస్తూ, సాహితీ ప్రపంచపు మనుషులు, పుస్తకాల నిజాల నిగ్గుతేల్చటం ఇది ఆయనకి ప్రియమైన విందు భోజనం. సైంటిఫ్ట్, మార్క్సిస్ట్, ఎన్నారై సాహితీ దిగ్గజం ఇలాంటి గుర్తింపులు ఎన్నున్నా ఆయన మౌలికంగా ఇలా అమర్త్య సేన్ గారు చెప్పినలాంటి ఫక్తు రసవాది, ఇంకా ప్రతివాది భయంకరుడు – **Argumentative Indian.** ఆ తరవాత 1998లోనేమో, టెక్సస్ లోనో ఎక్కడో తెలుగు సభల్లో ఆయనతో, నారాయణరావు గారితో కలిసి నడుస్తూ భోజనాల కోసం వెతుక్కున్నామని గుర్తొస్తోంది. ఆయనలో సాహిత్య కాంక్ష ఇంత ప్రబలంగా ఎందుకు వేళ్ళూనుకుందో అర్థం చేసుకోవాలంటే ఆయనకు చిన్నతాతగారైన వేలూరి శివరామ శాస్త్రి గారి చరిత్రని, ఆయన కుటుంబ నేపథ్యాన్నీ చదువుకుంటే బోధపడుతుందేమో. శివరామ శాస్త్రి గారు గొప్ప కవి, మహా పండితుడు. కవులకీ కవులకీ వాగ్యుద్ధాలు జరిగే సత్తెకాలపు రోజుల్లో ఆయన తమ గురువులు తిరుపతి వేంకట కవుల తరపున ఎగస్పార్టీ (కొప్పరపు) కవుల మీద ‘బస్తీ మే సవాల్!’ లాంటి కవిత్వ బాణాలు ప్రయోగించి రంగ ప్రవేశం చేసేరనీ, విస్తృతంగా శతావధానాలు చేసేరనీ చరిత్ర. వస్తుతః సాధువు, పరమ కారుణ్య మూర్తి అయిన శివరామశాస్త్రి గారినే రెచ్చగొట్టగలిగిన ఇలాంటి రసకందాయమైన సాహిత్య వాతావరణం, కుటుంబ నేపథ్యాల ప్రభావం ఒకవైపు, ఈ పాత వాగ్వైభవాల వాసనల్ని, పద్ధతుల్నీ చాదస్తమని గ్రహించుకుని, తమ సాంస్కృతిక వారసత్వం సమస్తాన్నీ ‘బ్రాహ్మినిజం’ అని తిరస్కరించి, అవమానిస్తూ వచ్చిన కొత్త కాలపు శాస్త్రీయ దృక్పథం, సామ్యవాదం, ఆధునిక విద్యల ప్రభావం ఇంకొకవైపు వేంకటేశ్వర రావు గారిని చెరొకవైపూ లాగుతూ ప్రభావితం చేసి ఉంటాయి. ఈ పెనుగులాటలో మార్క్సే గెలిచాడు. వ్యక్తిత్వం అంటే మనం పెరిగి పెద్దయ్యేక కావల్సినవి నాలుగూ ఎంచుకొని బాహ్యంగా ప్రకటించుకోగలిగినది మాత్రమే కాదు. బాల్యం నుండి మనకంటూ ఏ వ్యక్తిత్వమూ ఇంకా ఏర్పడని రోజుల్లో మన అనుభవాలు, విన్నవి చూసినవీ అనుభవించినవీ ఇవన్నీ మన వ్యక్తిత్వాల్ని, ప్రవర్తననూ విశేషంగా, తప్పనిసరిగా ప్రభావితం చేస్తాయి. కృష్ణ కర్ణామృతం లోని శ్లోకం ఒకటి. యశోద చిన్ని కృష్ణణ్ణి జోకొడుతూ రామకథ చెప్తుంది: “రామో నామ బభూవ, హుం, తదబలా సీతేతి, హుం” అని మొదలౌతుంది. ఆ కథ వింటూ ఊ కొడుతూ నిద్రపోతున్న వాడల్లా కృష్ణుడు-- సీతాపహరణం, రావణుడి ప్రసక్తి వచ్చే సరికి ఉలిక్కిపడి దిగ్గున లేచి ‘లక్ష్మణా! నా విల్లెక్కడ? ఏదీ, ఏదీ తే?!’ అని లేస్తాడు. లీలాశుకుడు నాలుగే పాదాల్లో ఇంత కథనూ చిత్రించిన పద్ధతి చాల మనోహరంగా ఉంటుంది. ఈ శ్లోకమంటే వేలూరి చెవి కోసుకునేవారు, ఇష్టంగా వర్ణించేవారు. 2010లో అనుకుంటాను. అట్లాంటాలో వాళ్ళింటికెళ్ళేను. ఏమీ మాట్లాడలేననీ పాట పాడతానని అనంటే సరే పాడండి అన్నారు. ప్రయాగ రంగదాసు కృతి రామ రామయనరాదా అనుంది, అది పాడేను. నవ్వుకుని ఉంటారు, ‘ఇలా దేవుడి పాటలా పాడుకుంటున్నాడు!’ అని. నాతో ఏమీ అనలేదు. తను పెంచుకుంటున్న మిరప మొక్కల్ని చూపించేరు. ఆయన, శాంతి గారు నేను వెళ్తుంటే మళ్ళీ రావాలి నాల్రోజులుండాలి అని పదే పదే చెప్పేరు.

# అసలు ఊహించామా ఇంతమంది పాఠకులను !

2022 వరకూ తెలుగు సాహిత్య స్థితిగతులు బయట ప్రపంచం దృష్టిలో పెద్ద చడీచప్పుడు లేకుండా ఉండేవి. ఉన్న కొద్దిమంది రచయితలో వారిలో వారు సాహిత్యాన్ని గురించి, రచనలను గురించి చర్చించుకుంటూ ఉండేవారు. ఒకరు రాసింది ఇంకొకరు చదవరనీ, సాహిత్యం పట్ల యువతలో ఆసక్తి సన్నగిల్లిపోతోందనీ రకరకాలుగా మాట్లాడుకుంటూ ఉండేవారు. ఈ పరిస్థితిని మార్చడానికి తోచిన పద్ధతిలో కొంతమంది సాహిత్యవేత్తలు, ప్రభుత్వేతర సంస్థలు ప్రయత్నాలు చేస్తూండేవి. నవలల పోటీలు నిర్వహించడం, ఉత్తమ కథలను ఎంపిక చేసి సంచికలు తీసుకురావడం వగైరా ప్రయత్నాలు అందులో భాగంగా ఉండేవి. కానీ, ఇవేమీ ఆ కాస్త సాహిత్యలోకాన్నీ దాటుకుని పుస్తకాలు ముట్టుకోని జనాలపై ప్రభావం చూపించేవి కాదు. ఎవరైనా పుస్తకాలు చదవడానికి ఆసక్తి చూపించినా ఇళ్ళలో పెద్దవాళ్ళ నుంచి కాలేజీ లెక్చరర్ల వరకూ ప్రతీవారూ ఇంగ్లీష్ పుస్తకాలు చదవమని ప్రోత్సహించేవారు. ఇంగ్లీష్ పుస్తకాలు చదివితే కనీసం ఇంగ్లీష్ అయినా నేర్చుకోవచ్చు అని ఉచిత సలహాలు వచ్చేవి. ఇక క్రమేపీ డిజిటల్ కంటెంట్, అందులోనూ రీల్స్, షార్ట్స్ వంటివి ప్రాచుర్యం చెందుతూ ఉండడంతో అసలంటూ పుస్తకాలకే చోటు తగ్గిపోతున్న ప్రపంచంలో తెలుగు పుస్తకాలకు కాలం చెల్లిపోయినట్టే అందరూ భావించారు. మొత్తంగా, ఒక పుస్తకం 2000 నుంచి 4000 వేల కాపీలు విడుదలైన కొద్ది సంవత్సరాల్లో అమ్మగలిగితే అప్పట్లో గొప్ప విజయం సాధించినట్టే. బహుశా, కొద్ది మినహాయింపులు తప్ప పలు భారతీయ భాషల సాహిత్యవేత్తలు, పాఠకులు ఈ పరిస్థితిని రిలేట్ చేసుకోగలరు అనుకుంటాను. అయితే, 2024-25 సంవత్సరాల్లో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. 2023 వరకూ తెలుగులో అత్యధికంగా అమ్ముడుపోయిన పుస్తకాల కేటగిరీలో కొన్ని వేల కాపీలు అమ్ముడైన పుస్తకాలూ, ఆంగ్ల బెస్ట్ సెల్లర్ల తాలూకు అనువాదాలూ, కొన్ని దశాబ్దాల క్రితం నాటి క్లాసిక్స్ వంటివి ఉండడం పరిపాటి కాగా ఈ స్థితి 2024 నాటికి మారిపోయింది. ఐర్లాండ్‌లో స్థిరపడ్డ ఎన్నారై రవి మంత్రి రాసిన ఒక కొత్త ప్రేమకథాత్మక నవల-‘అమ్మడైరీలో కొన్ని పేజీలు’ 2024 సంవత్సరంలోనే కొన్ని నెలల వ్యవధిలో వేగం పుంజుకుని లక్ష కాపీలు అమ్ముడై సంచలనం సృష్టించింది. ఈ నవల ఇదే వేగాన్ని 2025లోనూ కొనసాగిస్తూ లక్షా డెబ్భై అయిదువేల కాపీలు అమ్ముడైంది. పైగా పుస్తకాలు పట్టుకోరన్న అభిప్రాయం ఉన్న యువతలోకి ఈ నవల చొచ్చుకుపోవడం చాలామంది సాహిత్యపరులకు ఆశ్చర్యకరంగా తోచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ నవల చదువుతున్నట్టు వీడియోలు చేయటం, చదివి రివ్యూలు పోస్ట్ చేయడం ఒక ట్రెండ్‌గా మారింది. ఇన్ని పుస్తకాలు నిజంగా అమ్ముడు కావట్లేదని, ఇదంతా కేవలం మార్కెటింగ్ గిమ్మిక్ కావచ్చని ఈ పరిణామాన్ని చూసి సందేహపరులు అనుమానించారు. అయితే, జాతీయ స్థాయిలో అమెజాన్ ట్రెండ్స్‌లో యువల్ నోవా హరారీ, సుధామూర్తి, అరుంధతీ రాయ్ వంటివారి రచనలను, ‘సైకాలజీ ఆఫ్ మనీ’, ‘అటామిక్ హాబిట్స్’ లాంటి పుస్తకాలను దాటుకుని నెంబర్ 1 సెల్లర్‌గా నెలల పాటు నిలబడుతూ ఉండడమూ, చివరకు 2014లో అమెజాన్ ఇండియా ప్రకటించిన టాప్ 10 పుస్తకాల్లో రెండోస్థానంలో నిలవడమూ ఈ సందేహాలను పటాపంచలు చేశాయి. హైదరాబాద్ బుక్ ఫెయిర్, విజయవాడ బుక్ ఫెయిర్ వంటిచోట్ల కూడా ఈ పుస్తకాన్ని జనం కొనడమూ, రచయిత భారతదేశానికి తిరిగివచ్చినప్పుడు హైదరాబాద్‌లో జరిగిన వివిధ ‘మీట్ ద ఆథర్’ కార్యక్రమాలకు భారీ స్పందన రావడమూ వంటివి కూడా ఈ కొత్త పరిణామాన్ని కళ్ళకు కట్టాయి. రవి మంత్రి 2024లోనే ఆన్‌లైన్‌లో కాంటెంట్ క్రియేటర్‌గా, ఇన్‌ఫ్లుయెన్సర్‌గా విజయవంతం అవుతూ ఉండడంతో ఇదంతా కేవలం ప్రచారార్భాటం వల్ల జరిగిన ఒక వన్ ఆఫ్ పరిణామం అని తెలుగు సాహిత్యాన్ని దశాబ్దాలుగా గమనిస్తున్న చాలామంది కొట్టిపారేశారు. అయితే, యువ సాహిత్యకారులు కడలి సత్యనారాయణ రాసిన ‘చిక్ లిట్’, మహమ్మద్ గౌస్ రాసిన ‘826 కిమీ’, ప్రసాద్ రామతోట రాసిన ‘90స్ లవ్‌స్టోరీ’, శ్రీనివాస్ కాశెట్టి రాసిన ‘అయోధ్య చేరిన కృష్ణ’... ఇవన్నీ కొన్ని నెలల వ్యవధిలోనే పదుల వేల కాపీలు దాటాయి. ‘అమ్మడైరీలో కొన్ని పేజీలు’ పుస్తకం లక్షన్నర కాపీలు అమ్ముడై సంచలనం సృష్టించడానికి ముందే వి. మల్లికార్జున్ ‘ఇరానీ కేఫ్’, సీతారామరాజు ‘రామగ్రామ నుంచి రావణలంకకు’ వంటి పుస్తకాలు కొద్ది నెలల్లోనే పలు రీప్రింట్లతో కొత్త పాఠకులను సంపాదించాయి. దీన్ని బట్టి కూడా ఇదేమీ హఠాత్తుగా రాత్రికి రాత్రి వచ్చిన పరిణామం కాదని అర్థమవుతుంది. మరోవైపు, వివిధ పబ్లికేషన్లు, ఆడియో బుక్స్ యాప్‌లు వంటివి కూడా అభివృద్ధి చెందుతున్నాయి (అజు పబ్లికేషన్స్, అన్వీక్షికి పబ్లిషర్స్, ఛాయ బుక్స్, ఎలమి పబ్లికేషన్స్ వంటి పబ్లిషింగ్ సంస్థలు, దాసుభాషితం వంటి ఆడియో బుక్స్ యాప్‌లు ఇందుకు ఉదాహరణ.). ఇన్‌స్టాగ్రామ్‌లో పుస్తకాల గురించి చర్చించి, వాటిని ప్రమోట్ చేసే బుక్‌ఫ్లుయెన్సర్లు ఈ పరిణామంలో ఒక కీలకమైన తోడ్పాటును అందిస్తున్నారు (తెలుగు కలెక్టివ్, ఆరుద్ర ఈశ్వర్, విముక్త సుధ వంటివారు ఇందుకు ఉదాహరణ). మొత్తంగా, ప్రభుత్వ ప్రోత్సాహం, పెద్ద సంస్థల మద్దతు, సినిమా ప్రముఖుల ప్రోత్సాహం... ఇవేమీ లేకుండా ఒక ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతున్నట్టి కనిపిస్తోంది. ఎందుకని ఈ పుస్తకాలు అమ్ముడవుతున్నాయి? ఎవరు కొంటున్నారు? ఎందుకు కొంటున్నారు? ఎలాంటి పుస్తకాలు అమ్ముడవుతున్నాయి? వంటి విషయాలపై అనక్‌డోటల్ రిఫరెన్సులు మినహాయిస్తే పరిశోధనలు కానీ, స్టడీలు కానీ పెద్దగా జరిగినట్టు కనిపించడం లేదు. ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో చేసిన ప్రచారం వల్ల పుస్తకాలు అమ్ముకోగలుగుతున్నారని విమర్శనాత్మకంగా రాస్తున్నవారు కూడా పాఠకులు ఎందుకు కొంటున్నారో, ఈ పుస్తకాల్లో ఏం ఆకర్షిస్తోందో లోతుగా పరిశీలించిన దాఖలాలు లేవు. తెలుగు కలెక్టివ్ అన్న ఇన్‌స్టాగ్రామ్ పేజీని స్థాపించి దాన్ని ఒక సాహిత్య, సాంస్కృతిక సముదాయంగా అభివృద్ధి చేస్తున్నవారిలో ఒకడైన ఆదిత్య అన్నావఝుల ఈ విషయంపై మాట్లాడుతూ, “యంగ్‌స్టర్స్ వాళ్ళని వాళ్ళు చూసుకునేలాంటి రిలేటబుల్ కంటెంట్ ఉండడం, సులువుగా అర్థమయ్యే భాషలో రాయడం బాగా లాభిస్తోంది. సాహిత్యంలో సామాన్యంగా ఉండే వివిధ వాదాలకు ఈ రచనలు సామాన్యంగా దూరంగా ఉంటున్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రెండ్ కావడం, అమెజాన్ ప్లాట్‌ఫాంలో సజెషన్లు వంటివీ, పుస్తక ప్రచురణ విషయంలో ఇంతకుముందున్న బేరియర్స్ తగ్గిపోవడం ఈ మార్పు విషయంలో దోహదం చేసింది” అన్నాడు. 1990ల్లో ప్రారంభమైన ఇండస్ట్రియలైజ్డ్ ఎంట్రన్స్ ఎగ్జామ్ కోచింగ్ మోడల్ వల్ల భాషకు, సాహిత్యానికి దూరమైపోయిన తరాలు తిరిగి వాటివైపు ఆకర్షితులవుతున్నాయా? షార్ట్ ఫామ్ కంటెంట్‌కి అడిక్ట్ అయ్యారనీ, భారతీయ భాషల పట్ల ఆసక్తి చూపట్లేదనీ అంతా భావించే యువత తిరిగి లాంగ్‌ఫామ్ కంటెంట్ వైపు వస్తున్నార నేందుకు, అందులోనూ భారతీయ భాషల పుస్తకాలపై ఆసక్తి చూపుతున్నారనేందుకు ఈ ట్రెండ్ తొలి సంకేతమా? ఈ కోణాల్లో మరింత లోతుగా పరిశీలించి తెలుసుకోవాల్సి ఉంది. అయితే, అంతవరకూ ఈ పరిణామాన్ని ఆసక్తితో చూసి సంతోషించవచ్చు.

# కార్మికులకు ఉరితాళ్లు...


నరేంద్ర మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలు లేని సమయాన కనీసం కార్మిక సంఘాలతో ఏ మాత్రం చర్చ లేకుండానే 2020లో అప్రజాస్వామికంగా ఆమోదించింది. ప్రతిపక్షాలతోపాటు దేశంలోని అన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ఇప్పటికే ఐదుసార్లు జరిగిన సార్వత్రిక సమ్మెల్లో పాల్గొని 50 కోట్ల మంది కార్మికులు నిరసన వ్యక్తం చేసినా ఎంతమాత్రం పట్టించుకోకుండా మోదీ సర్కార్ లేబర్ కోడ్‌లను ఆమోదించుకున్నది. 2026 ఏప్రిల్ ఒకటి నుంచి ఈ కోడ్‌లను అమల్లోకి తీసుకవస్తామని కేంద్రం 2025 నవంబర్ 26న ప్రకటించింది. దీనిని అత్యంత దుర్మార్గమైనదని కార్మిక సంఘాలు అభివర్ణిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి ఆధీనంలో ఉన్న కార్మిక శాఖలో నాలుగు లేబర్ కోడ్‌లపై రాష్ట్ర అసెంబ్లీల అభిప్రాయాలను తీసుకోకుండానే ఏకపక్షంగా అమలు చేస్తామంటూ కేంద్రం ప్రకటించడం కార్మిక వర్గం మెడకు ఉరితాళ్లు బిగించడమే అవుతున్నది. నిజానికి 29 కార్మిక చట్టాల్లో కార్మిక నష్టపరిహార చట్టం 1923, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ చట్టం 1926, స్టాండింగ్ ఆర్డర్ల చట్టం 1946, వేతనాల చెల్లింపు చట్టం 1936 మాత్రమే బ్రిటిష్ ప్రభుత్వం కాలంలోనివి. ఈ నాలుగు చట్టాలు తప్ప మిగిలిన 25 కార్మిక చట్టాలు 1947 తర్వాత రూపొందించినవే. అయితే, బ్రిటిష్ కాలపు నాటి వలస చట్టాలను మారుస్తున్నట్టు మోదీ ప్రభుత్వం చెప్పే మాటలు కార్మికులను మోసం చేసేందుకు చెప్పే అబద్ధాలు మాత్రమే. ప్రజాస్వామ్యబద్ధమైన స్ఫూర్తికి భిన్నంగా మోదీడీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లను తీసుకరావడం, వాటి అమలుకు పూనుకోవడం కార్పొరేట్ ప్రయోజనాల కోసం 50 కోట్ల మంది కార్మికులకు ద్రోహం తలపెట్టే వైఖరి తప్ప మరొకటి కాదు. అయితే, నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి ఎంతో ప్రయోజనకరమని కేంద్ర ప్రభుత్వం సమర్థించుకుంటున్నది. కార్మికుల సంఘంలో ఉంటే వారిని యాజమాన్యాలు అదిలించి, బెదిరించి కార్మిక సంఘాలనే తమ నియంత్రణలోకి తీసుకురావడానికి తోడ్పడే విధంగా మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. పర్మినెంట్ కార్మికులు లేకుండా పని గ్యారెంటీ లేకుండా చేసేందుకు కోడ్ చాప్టర్ 1 సెక్షన్ 2(0) ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్ చట్టబద్ధం చేస్తుంది. అంటే ముందస్తు నోటీసు, నోటీస్ పే ఏమీ లేకుండానే తొలగించటం, పనిలో, గనిలో కార్ఖానాల్లో, పర్మినెంట్ కార్మికులను, సంఘాలను లేకుండా చేయటమే దీని ఉద్దేశం. ప్రస్తుత కార్మిక చట్టాల ప్రకారం 10 అధ్యాయం ప్రకారం 99 మంది కార్మికులు పనిచేసే సంస్థను మూసివేయాలంటే యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. కానీ 300 మంది కార్మికులు ఉన్న సంస్థలను మూసివేయడానికి ఎలాంటి అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని లేబర్ కోడ్‌లలో పేర్కొం టున్నది. అంటే యాజమా న్యాలు తమ ఇష్టారాజ్యంగా సంస్థలను లే ఆఫ్ చేయడం, రీట్రెంచ్ చేయడం, మూసివేయటం చేయవచ్చని ప్రభుత్వం హామీ ఇస్తున్నది. ఇందు వల్ల 74 శాతం మంది కార్మికులకు ప్రమాదం జరుగనున్నది. పారిశ్రామిక వివాదాల చట్టం సెక్షన్ 22 ప్రకారం పబ్లిక్ యుటిలిటీ సర్వీస్‌లో 14 రోజుల ముందు సమ్మె నోటీస్ ఇవ్వవచ్చు. సెక్షన్ 23 ప్రకారం ఇతర సంస్థల్లో 14 రోజుల ముందు సమ్మె నోటీసు ఇవ్వవచ్చు. కొన్ని సంస్థల్లో సమ్మె నోటీసు ముందస్తుగా ఇచ్చి సమ్మెలకు వెళ్తారు. యాజమాన్యం సమస్యలు పరిష్కరించకుండా మొండికేసిన సందర్భంలోనే అనివార్యంగా కార్మికులు పోరాటానికి వెళ్లటం సహజ హక్కుగా ఉన్నది. లేబర్ కోడ్‌లో సెక్షన్ 62(1) (ఖ)ప్రకారం సమ్మెకు, నోటీసుకు 60 రోజుల వరకు సమ్మె చేయకూడదని, కన్సిలేషన్ ముగిసిన ఏడు రోజుల్లోపు సమ్మె చేయకూడదని పేర్కొంటున్నది. సమ్మెకు ప్రోత్సహించినా, ఆర్థికంగా సహకరించినా కార్మికులను, కార్మిక నాయకులను బీఎన్ఎస్ చట్టం సెక్షన్ 11 ప్రకారం ఆర్గనైజ్డ్ క్రైమ్‌గా పరిగణించి నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి జైలుకు పంపించి శిక్షలు వేయించటం, భారీ జరిమానాలు విధించడం చేసుకోవచ్చని లేబర్ కోడ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం చెప్తున్నది. కచ్చితంగా ఇది దేశంలో ఉన్న సంఘటిత రంగ కార్మికులకు ఉరితాడు బిగించడం మాత్రమే. మోదీ ప్రభుత్వం దేశాన్ని వెనుకకు నడిపించే విధంగా, మనుధర్మ కాలం నాటికి మళ్లించే విధంగా నేడు 8 గంటల పని దినాన్ని రద్దు చేసి 12 నుంచి 15 గంటలు పనిచేయించాలని లేబర్ కోడ్‌లు పేర్కొంటున్నాయి. కంపెనీల 8.83% నుంచి 20% వరకు బోనస్ చెల్లించే అవకాశం ప్రస్తుత చట్టంలో ఉన్నది. కోడ్‌లో బోనస్ చెల్లించాల్సిన అవసరం లేదు. కంపెనీల బ్యాలెన్స్ షీట్‌ను కార్మిక సంఘాలకు కార్మికులకు చూపించాల్సిన అవసరం లేదని పేర్కొంటున్నది. వేతనాల చెల్లింపు మోసాలకు పాల్పడిన యజమానులపై 10 రెట్లు పెనాల్టీ విధించి కార్మికులకు మేలు చేసే అవకాశం చట్టపరంగా ఉన్నది. కోడ్‌లో దానిని తొలగించారు. అంతే కాకుండా కాంట్రాక్టు కార్మికులకు వేతనాల చెల్లింపును కాంట్రాక్టర్ విస్మరిస్తే దానికి ప్రిన్సిపల్ ఎంప్లాయర్‌గా యాజమాన్యాలదే బాధ్యత అని చట్టంలో ఉన్నది. లేబర్ కోడ్‌లు దానిని రద్దు చేసి కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యానికి వదిలివేయటం దుర్మార్గం. కార్మికులకు ఏ ఒక్క ప్రయోజనం కల్పించే అవకాశం నాలుగు లేబర్ కోడ్‌లలో లేదు. కార్మికులను కార్పొరేట్ సంస్థలు, యాజమాన్యాలకు కట్టుబానిసలుగా మార్చే ఉద్దేశంతోనే ఈ లేబర్ కోడ్‌లను మోదీడీ ప్రభుత్వం తీసుకువచ్చింది.



# బాలీవుడ్ బాట పట్టిన మీనాక్షి

హిట్ 2, లక్కీభాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం, అనగనగా ఒక రాజు చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన మీనాక్షి చౌదరి బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధమైంది. అక్షయ్‌కుమార్ కథానాయకుడిగా రాజ్ శాండిల్య దర్శకత్వంలో రూపొందుతోన్న 'భాగమ్ భాగ్ 2'లో ఈ ముద్దుగుమ్మ కథానాయికగా ఎంపికైంది. గతంలో వచ్చిన సూపర్‌హిట్ కామెడీ మూవీ 'భాగమ్ భాగ్'కు ఈ సినిమా సీక్వెల్ కావటం విశేషం. తొలి భాగం తరహాలోనే పక్కా కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందనున్నదని, మీనాక్షి కెరీర్‌లో ఓ మైలురాయిగా ఈ సినిమా నిలువనున్నదని బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ నెలలోనే షూటింగ్ ప్రారంభించి, ఈ ఏడాది చివరిలో సినిమాను విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. మనోజ్ బాజ్‌పాయ్, అయేషాఖాన్ ఇందులో కీలక పాత్రధారులు.

# 'కల్కి 2'కు సర్వం సిద్ధం?



'కల్కి 2898ఏడీ' చిత్రం పానిండియా స్థాయిలో సృష్టించిన సంచలనం ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు పన్నెండొందల కోట్లు వసూలు చేసి ప్రభాస్ స్టామినా ఏంటో మరోసారి రుజువు చేసిందీ సినిమా. ఇప్పటివరకూ వచ్చిన ఫ్రాంచైజీల్లో తొలి పార్ట్‌కు ఇంత వసూళ్లు రావడం 'కల్కి 2898ఏడీ' విషయంలోనే జరిగింది. ప్రస్తుతం ఈ సినిమా సెకండ్ పార్ట్ కోసం ఆడియన్స్ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ సెకండ్ పార్ట్‌కు సంబంధించిన కొంత పుటేజ్ ఇప్పటికే సిద్ధంగా ఉందని, మిగతా షూటింగ్‌కు ఎక్కువ సమయం పట్టదని గతంలో మేకర్స్ ప్రకటించారు. మరి ప్రభాసేమో ఫౌజీ, స్పిరిట్ షూటింగుల్లో బిజీగా ఉన్నారు. అందుకేనేమో.. అమితాబ్‌తో షూటింగ్ మొదలుపెట్టబోతున్నారు 'కల్కి 2' యూనిట్. ఇది నిజంగా డార్లింగ్ అభిమానులకు శుభవార్తే. ప్రస్తుతం 'కల్కి 2' పనిమీద బిగ్‌బీ హైదరాబాద్‌లోనే ఉన్నారు. త్వరలోనే ఆయన మళ్లీ అశ్వత్థామగా మారబోతున్నారు. ఇంకొన్ని రోజుల్లోనే షూటింగ్ మొదలుకానుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ లేని సీక్వెన్స్‌ని షూట్ చేస్తారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది.

# ఓ హింసాత్మక ప్రపంచం



ఈ ఏడాది ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' ఒకటి. 'కేజీఎఫ్'ఫేం యష్ కథానాయకుడిగా నటిస్తూ వెంకట్ కె.నారాయణతో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి గీతూ మోహన్‌దాస్ దర్శకురాలు. కియారా అద్వానీ, నయనతార, రుక్మిణీవసంత్ కథానాయికలు. హ్యూమా ఖురేషి, తారా సుతారియా కీలక పాత్రధారులు. ఇటీవల విడుదలైన గ్లింప్స్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అలాగే సినిమాపై అంచనాలను కూడా పెంచింది. తాజాగా శుక్రవారం ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. ఓ కొత్త హింసాత్మక ప్రపంచాన్ని ఈ టీజర్ ఆవిష్కరించింది. సర్కస్ వాతావరణం, తూర్పు ఆసియా శైలిని గుర్తు చేసే ప్రపంచం ఇలా వివిధ కాలాల్లో కథ ప్రయాణిస్తున్నట్టు టీజర్ చెబుతున్నది. ఇందులో యాక్షన్ సన్నివేశాల్లో హింస ఎక్కువగా కనిపిస్తున్నా.. అంతర్గతంగా ఏదో లోతైన భావాన్ని ఆ హింస ఆవిష్కరిస్తున్నది. టేకింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ, నటీనటుల శక్తివంతమైన నటన ఈ టీజర్‌కు హైలైట్స్. ఇందులో హీరో యష్ ఓ విపత్తులా కనిపిస్తున్నాడు. రూపం, లోతైన హావభావాలు పాత్రలోని తీవ్రతను, ఉద్వేగాన్ని తెలియజేస్తున్నాయి. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో ఈ సినిమా విడుదల కానున్నది.

# ఇండో అమెరికన్ మూవీలో..

వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ నటిగా దూసుకుపోతున్నది బెంగళూరు భామ ప్రియమణి. 'ఫ్యామిలీమ్యాన్' సిరీస్ బాలీవుడ్‌లోనూ ప్రియమణికి మంచిపేరు తెచ్చిపెట్టింది. ఆమె కీలక పాత్ర పోషించిన విజయ్ 'జననాయగన్' చిత్రం త్వరలో విడుదల కానున్నది. ఇదిలావుంటే.. అత్యంత భారీ స్థాయిలో నిర్మించనున్న ఓ ఇండో అమెరికన్ ప్రాజెక్ట్ కోసం ఓ ప్రముఖ హాలీవుడ్ నిర్మాణ సంస్థ ఇటీవలే ప్రియమణిని సంప్రదించారు. అందులోని కీలక పాత్రకోసం ప్రియమణిని ఎంపిక చేసుకున్నారు. హర్ష్ మహాదేశ్వర్ దర్శకత్వం వహించనున్న ఈ చిత్రం.. ఇండో అమెరికన్ సంస్కృతుల నేపథ్యంలో ఒక వలస కుటుంబం కొనసాగించే సున్నితమైన భావోద్వేగ ప్రయాణమని తెలుస్తున్నది. ప్రముఖ బాలీవుడ్ నటుడు మోహిత్ రైనా ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఇతర వివరాలు తెలియాల్సివుంది.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103